ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 326, పేజీలు : 10+4 వెల : 6.50

కల్యాణ రాజ్య ప్రగతిపక్ష
గాలి జనార్దన్‌రెడ్డి కొత్త పార్టీ 2లో

నేపాల్ కొత్త ప్రధానిగా
నేడు 'ప్రచండ' ప్రమాణం 3లో

# ఇక కాంగ్రెస్ 'దిద్దుబాటు'!



## పార్టీ ముఖ్యనేతలను ఢిల్లీకి పిలిచే అవకాశం

### దిగ్విజయ్ చర్చల అనంతరం అంతర్మథనంలో నాయకులు

### కెవిపి భేటీపై నేతల తర్జనభర్జనలు

### ఉన్నత స్థాయి కమిటీకి దిగ్విజయ్ నివేదిక!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 25:** ట్రబుల్ షూటర్ దిగ్విజయ్‌సింగ్ తెలంగాణకు వచ్చి వెళ్లాక పార్టీలో ఏం జరుగుతుందనే ఆసక్తి రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో నెలకొంది. టీపీసీసీలో నెలకొన్న విభేదాలు తారా స్థాయికి చేరిన నేపథ్యంలో వాటి పరిష్కారం కోసం అధిష్ఠానం దూతగా వచ్చిన ఆయన నేతల మధ్య ఎంతో కొంత ప్రయత్నం చేశారని సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం త్వర లోనే రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ నుంచి పిలుపు రానుంది. దిగ్విజయ్ పర్యటన అనంతరం హైలెవల్ కమిటీ ఆయనతో సమావేశమవుతుందని, ఆ సమావేశంలో వచ్చిన ప్రతిపాదనలపై చర్చించిన రాష్ట్ర నేతలను ఒప్పించాకే దిద్దుబాటు చర్యలు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. అయితే అందరినీ మూకుమ్మడిగా రమ్మంటారా? లేక విడివిడిగా పిలిచి మాట్లాడతారా? అన్న దానిపై స్పష్టత రాలేదు. మొత్తం మీద త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్‌లో దిద్దుబాటు చర్యలు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ స్థానంలో కొత్తగా సీనియర్ నాయకుడిని పంపిస్తారనే చర్చ జరుగుతోంది. పార్టీ విషయాలను బహిరంగంగా మాట్లాడితే ఎంత పెద్ద నాయకుడినైనా ఉపేక్షించేది లేదని దిగ్విజయ్ హెచ్చరించడంపై పలు చర్చలు జరుగుతున్నాయి. సీనియర్లను కంట్రోల్ చేయడంలో భాగంగానే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ కూడా జరుగుతోంది. ఇక పీపీసీ అధ్యక్ష పదవిని సమర్థంగా నిర్వహించడం గురించి కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవిని నిర్వర్తిండచంలో వయసుతో పనిలేదని, అనుభవం లేకపోయినా అందరినీ కలుపుకొని వెళ్తే విజయవంతం కావచ్చని ఆయన ఇచ్చిన సలహా రేవంత్‌రెడ్డి వ్యవహారశైలిని ఉద్దేశించి ≫2



# 2022 అద్భుతం

## అమృత్‌కాల్ మొదలైంది..

### ప్రపంచంలో ఐదవ ఆర్థిక వ్యవస్థగా భారత్

### కరోనా జాగ్రత్తలు పాటించండి..

### 'మన్‌కి బాత్'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** చైనా, జపాన్, దక్షిణకొరియా, థాయ్‌లాండ్, అమెరికాసహా పలుదేశాల్లో కరోనావైరస్ కేసులు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్రమోడీ సూచించారు. క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకలను జరుపుకునేందుకు వెళ్తున్నవారు కరోనా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాని సూచించారు. మాస్కులు, ధరించడం, చేతులుకడుక్కోవడం, భౌతిక దూరంలాంటి ప్రొటోకాల్స్ పాటించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఈ ఏడాది చివరి మన్‌కీబాత్‌లో ప్రధాని దేశ ప్రజలనుద్దేశిస్తూ ప్రసంగించారు. దేశ ప్రజలకు 220 కోట్లకుపైగా వ్యాక్సినేషన్ డోసులు పంపిణీ చేయడం ద్వారా ప్రపం చంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సాధించామని ≫2



ప్రముఖ నటుడు చలపతిరావు

# కన్నుమూత

### టాలీవుడ్‌లో మరో విషాదం

### నివాళులర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు

### బుధవారం అంత్యక్రియలు

**హైదరబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** సినిమా ఇండస్ట్రీలో మరో విషాదం నెలకొంది. సీనియర్ నటుడు తమ్మారెడ్డి చలపతి రావు (78) కన్ను మూశారు. ఆదివారం వెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండెపోటుతో తుది శ్వాసవిడిచారు. రెండు రోజుల ≫2

## అమెరికాను కుదిపేస్తున్న మంచు తుఫాను

### 60% ప్రజలు అతలాకుతలం

**వాషింగ్టన్, డిసెంబరు 25:** అమెరికాను కుదిపేస్తున్న మంచుతుపాను సుమారు 60శాతం జనాభాకు తీరనికష్టాలు తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకూ సుమారు 18 ≫2

# ఇడిని హైకోర్టులో సవాల్ చేస్తా



### నందకుమార్‌తో ఎలాంటి వ్యాపారాలు లేవు

### ఫాంహౌస్ కేసులో అరెస్టయిన వారిని విచారించాలని డిమాండ్

### మీడియాతో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్25:** తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి తలపెట్టిన కుట్రలను భగ్న చేసి బయటపెట్టినందుకే తనకు ఈడీ నోటీసులు జారీ చేసిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెం ట్ డైరక్టరేట్ (ఈడీ)పై సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి జాతీయ నాయకులకు నోటీసులు వెళ్లడంతో తనను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో ≫2



# నేడు రాష్ట్రపతి ముర్ము రాక

### ఘనస్వాగతం పలకనున్న సిఎం కెసిఆర్

### శ్రీశైలం, రామప్ప, భద్రాద్రిలో పర్యటనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్25:** శీతాకాల విడిది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణకు రానున్నారు. సోమవారం ఉదయం ఆమె ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు రానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాకీంపేట ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి ముర్ముకు ఘనస్వాగతం పలకనున్నారు. సిఎం కెసిఆర్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికేందుకు ఎయిర్‌పోర్టుకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణకు వచ్చిన అనంతరం రాష్ట్రపతి ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీశైలం పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రపతి ముర్ము రాకతో సోమవారం శ్రీశైలం పరిసరాల్లో పోలీసులు ఆంక్షలు విధించారు. దోమలపెంట, శిఖరం చెక్ పోస్టు దగ్గర వాహనాలు నిలిపివేయనున్నారు. శ్రీశైలంలో దైవదర్శనం పూర్తి చేసుకున్న అనంతరం అదేరోజు సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకుంటారు. సికింద్రాబాద్‌లోని బొల్లారంలో రాష్ట్రపతి నిలయంలో ముర్ము 30వ తేదీ వరకు బస చేస్తారు. రాష్ట్రపతి హోదాలో ముర్ము తొలిసారి తెలంగాణకు వస్తున్నారు. శీతకాల విడిది నేపథ్యంలో బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో, సమీప ప్రాంతాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి నిలయంలో 6భవనాలు, వెలుపల ఉన్న14 భవనాలను, చుట్టు ఉన్న ≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878-2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. ^Gold coin offer is valid on selected variants of Alto 800, S-Presso, WagonR, Celerio and Alto K10 value of coin may vary depending on variant. Gold coin offer is valid on booking and Invoicing done before 31st December 2022. #Up to 100% funding is provided by select financiers only. *^#Terms & Conditions apply. Creative visualization. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Price applicable on the date of invoice shall be applicable. Above offers are valid till 31st December 2022.



ఆదివారం హైదరాబాద్‌లో చలపతిరావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి తలసాని

# చలపతిరావు కన్నుమూత

≫క్రితమే సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ మృతి చెందగా.. ఇప్పుడు చలపతి రావు ఆకస్మిక మరణంతో టాలీవుడ్ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. కొంత కాలంగా చలపతిరావు అనారోగ్యంతో బాధపడుతూ నటనకు దూరంగా ఉంటున్నారు. కాగా చలపతి రావు మృతి చెందిన విషయం తెలియగానే పలువురు సినీరాజకీయ ప్రముఖులు ఆయన ఇంటికి చేరకుని భౌతిక కాయానికి నివాళ్లు అర్పించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఎంపి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, జీవితా రాజశేఖర్,నరేష్, నిర్మాత సురేష్‌బాబు, అశోక్, నటి అన్నపూర్ణతో పాటు పలువురునివాళ్లు అర్పించారు.కాగా చలపతిరావుకు ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. కుమారుడు రవిబాబు దర్శకుడు, నటుడు, నిర్మాతగా ఉన్నారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన కుమారుడు రవిబాబు ఇంట్లో చలపతి రావు ఉంటున్నారు. తనతండ్రిచలపతిరావు గుండెపోటుతో మరణించినట్లు ఆయన కుమారుడు రవిబాబు తెలిపారు.1944మే 8న కృష్ణాజిల్లా పామర్రు మండలం బల్లిపర్రులో జన్మించిన చలపతిరావు.. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. నటుడు నిర్మాతగా గుర్తింపు పొందారు. 1500చిత్రాల్లో ఆయన నటించారు. సీనియర్ ఎన్టీఆర్‌తో చలపతిరావుకు ప్రత్యేక అనుబంధం ఉంది. యమగోల, యుగపురుషుడు, డ్రైవర్ రాముడు, అక్బర్‌సలీమ్ అనార్కలి, భలే కృష్ణుడు, సరదారాముడు, జస్టిస్ చౌదరి, బొబ్బిలి పులి, చట్టంతో పోరాటం, దొంగరాముడు, అల్లరి అల్లుడు, అల్లరి, నిన్నే పెళ్లాడుతా, నువ్వేకావాలి, సింహాద్రి, బన్నీ, బొమ్మ రిల్లు, అరుంధతీ, సింహా, దమ్ము లెజెండ్.. ఇలా ఎన్నో వందల చిత్రాల్లో చలపతిరావు కీకలపాత్రలు పోషించారు. గతేడాది విడుదలైన బంగార్రాజు తర్వాత చలపతిరావు వెండితెరపై కనిపించలేదు.

**బుధవారం మహాప్రస్థానంలో అంత్యక్రియలు..**

చలపతిరావు కుమార్తె అమెరికా నుంచి వచ్చిన తర్వాత బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అభిమానుల సందర్శనార్థం ఆదివారం మధ్యాహ్నం వరకు రవిబాబు ఇంట్లేనే ఉంచారు. మధ్యాహ్నం 3గంటల తర్వాత మహాప్రస్థానానికి తీసుకెళ్లి అక్కడి ఫ్రిజర్‌లో ఉంచారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## అమ్మమ్మ జ్ఞాపకార్థం కోనాపూర్ సందర్శించిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్25:** తన అమ్మమ్మ జ్ఞాపకార్థం పాఠశాల నిర్మించడానికి కామారెడ్డి జిల్లాలోని పోసానిపల్లి గ్రామం(ప్రస్తుతం కోనాపూర్)ను ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం సందర్శించారు. ఆ గ్రామంలో తమ అమ్మమ్మ పూర్వీకుల ఇంట్లో ఎగువ మానేర్ ప్రాజెక్టులో 1940లలో గ్రామ భూములు మిగిలిపోయాయని తెలిపారు. అయితే,ఇంటి అవశేషాలు మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ గ్రామంలో పాఠశాల నిర్మించేందుకు సంకల్పించామని వెల్లడించారు. ఆ గ్రామాన్ని సందర్శించి,అక్కడున్న పరిస్థితిని వివరించే విధంగా ట్వీట్ చేశారు. అంతేకాదు,త్వరలో అక్కడ పాఠశాల నిర్మించనున్నట్లు ట్విట్టర్ ద్వారా మంత్రి కెటిఆర్ వెల్లడించారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:25/12/22

| DAY - SINGAM SERIES Dr No:166 | DAY - KUIL SERIES Dr No:166 |
|---|---|
| 1st Prize Rs.100000/- 723241 | 1st Prize Rs.100000/- 292765 |
| 2nd Prize Rs.7000/- 85736 | 2nd Prize Rs.7000/- 85936 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 37774 37814 38203 44648 53562 | 09580 15592 17195 31851 45654 |
| 61997 69780 84561 88125 93646 | 63311 68286 69655 70579 78405 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0555 3467 3924 4128 4210 5110 5633 | 0687 0963 1728 4786 6121 6473 7199 |
| 5674 9144 9746 | 8841 8859 9822 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1400 1647 1976 3606 3866 5062 7153 | 0400 0502 1058 3876 5184 6116 7251 |
| 7185 7761 8224 | 7306 8690 9988 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0050 1579 3665 5262 6449 7703 9138 | 0011 0937 2521 4176 6393 7799 9190 |
| 0062 1616 4053 5268 6629 7715 9272 | 0043 1044 2630 4285 6432 7825 9301 |
| 0628 1632 4159 5288 6635 8090 9298 | 0169 1142 2866 4397 6567 8248 9309 |
| 0651 1645 4239 5321 6666 8192 9326 | 0262 1179 2972 4527 6645 8407 9589 |
| 0665 1830 4298 5374 6684 8223 9470 | 0267 1248 3011 4657 6676 8419 9622 |
| 0705 2071 4448 5410 6959 8256 9520 | 0353 1260 3027 4666 6798 8433 9649 |
| 0732 2146 4485 5471 7251 8272 9665 | 0433 1311 3038 4890 6916 8447 9746 |
| 0888 2449 4520 5551 7255 8341 9690 | 0524 1549 3064 5074 6982 8512 9767 |
| 1077 2499 4576 5675 7271 8407 9893 | 0541 1676 3404 5173 7123 8561 9811 |
| 1148 2655 4830 5917 7313 8524 9950 | 0674 1707 3423 5634 7161 8632 9920 |
| 1235 2659 4895 5925 7397 8604 | 0719 1777 3499 5867 7228 8919 |
| 1435 3131 4924 6200 7421 8665 | 0742 2082 3597 5930 7275 8921 |
| 1457 3465 5074 6271 7613 8765 | 0782 2092 3981 6114 7288 9072 |
| 1458 3587 5079 6365 7668 8843 | 0852 2158 4066 6175 7292 9153 |
| 1489 3604 5217 6440 7678 9030 | 0933 2298 4093 6352 7361 9187 |

**ROSA DEER SILVER SUNDAY**
DrawDate on:25/12/22

| DAY - ROSA SERIES Dr No:166 | DAY - DEER SERIES Dr No:166 |
|---|---|
| 1st Prize Rs.100000/- 837872 | 1st Prize Rs.100000/- 489753 |
| 2nd Prize Rs.7000/- 15292 | 2nd Prize Rs.7000/- 37786 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01407 20426 28101 36786 43654 | 01805 07786 10516 13681 15750 |
| 53161 57884 66365 76855 85077 | 36887 45187 49874 60863 76088 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0721 1802 4605 4760 6527 6553 7711 | 0526 0942 1058 1784 2243 2768 3107 |
| 8284 8537 8743 | 4982 6680 9812 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0057 1084 1689 1827 2097 2696 2834 | 0209 0819 1568 2824 3331 4132 4726 |
| 4564 5245 6470 | 8768 9224 9311 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1316 2844 4921 6467 7695 9006 | 0024 1478 2649 4456 6067 7697 9378 |
| 0135 1357 2960 4937 6567 7813 9030 | 0244 1572 2776 4459 6081 7764 9389 |
| 0345 1422 3182 4991 6700 7975 9356 | 0286 1811 2933 4516 6152 7838 9450 |
| 0389 1518 3233 5047 6871 8024 9419 | 0345 1853 2980 4582 6319 7937 9595 |
| 0481 1580 3270 5098 7091 8059 9451 | 0390 1944 3162 4672 6384 7963 9675 |
| 0766 1885 3315 5504 7114 8119 9655 | 0488 2041 3285 4783 6476 8186 9833 |
| 0782 2000 3523 5615 7282 8278 9762 | 0562 2260 3418 5044 6715 8382 9904 |
| 0804 2015 3811 5696 7292 8316 9846 | 0590 2425 3534 5142 6749 8578 9921 |
| 0826 2020 3972 5805 7330 8398 9905 | 0767 2436 3598 5245 6824 8722 9928 |
| 0907 2029 4117 5809 7443 8578 9969 | 0930 2442 3837 5326 6828 8806 9933 |
| 0949 2192 4320 5857 7503 8581 | 0974 2458 4008 5578 6893 8816 |
| 0967 2321 4407 5897 7531 8700 | 1014 2511 4181 5629 7152 8995 |
| 1010 2649 4582 6112 7545 8714 | 1095 2595 4187 5697 7154 9046 |
| 1155 2665 4818 6352 7560 8870 | 1193 2604 4404 5860 7332 9145 |
| 1176 2765 4861 6385 7687 8919 | 1471 2630 4419 6049 7649 9266 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:25/12/22

| DAY - THANGAM SERIES Dr No:166 | DAY - VAIRAM SERIES Dr No:25 |
|---|---|
| 1st Prize Rs.100000/- 717246 | 1st Prize Rs.50000/- 457398 |
| 2nd Prize Rs.7000/- 45306 | 2nd Prize Rs.7000/- 98464 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02913 10923 21049 23997 32534 | 03179 04159 09984 41624 46360 |
| 43711 50869 62738 77696 79284 | 64222 78191 81142 92749 99794 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0443 0776 2399 3306 4445 5423 7313 | 0495 2966 3067 3288 4624 6443 6475 |
| 7995 8861 9580 | 6540 7192 8003 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1334 2470 3387 3600 4977 6412 7366 | 0179 1401 1652 3871 4082 4450 5088 |
| 7999 9425 9918 | 5672 6629 7614 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0114 2143 4294 4990 6476 8030 9387 | 0030 0940 2382 3709 6026 7618 9272 |
| 0233 2249 4307 5001 6488 8035 9587 | 0089 0969 2428 3866 6181 7883 9296 |
| 0323 2467 4336 5067 6594 8237 9680 | 0112 1017 2630 3881 6219 8044 9336 |
| 0544 2511 4345 5409 6687 8343 9696 | 0175 1058 2674 3897 6289 8109 9513 |
| 0550 2567 4362 5422 6870 8377 9786 | 0386 1268 2725 4341 6352 8197 9619 |
| 0554 2629 4439 5623 6889 8575 9838 | 0400 1286 2751 4368 6569 8205 9626 |
| 0572 2646 4476 5789 6896 8722 9844 | 0470 1341 3115 4477 6590 8229 9656 |
| 1422 2916 4503 5881 7154 8736 9910 | 0481 1426 3168 4523 6808 8257 9693 |
| 1509 2928 4561 5928 7179 8779 9944 | 0486 1493 3273 4750 6832 8278 9931 |
| 1554 3128 4640 5969 7409 8864 9978 | 0534 1554 3338 4998 7006 8412 9951 |
| 1622 3223 4644 5980 7531 9017 | 0550 1560 3340 5282 7013 8948 |
| 1876 3678 4678 6064 7677 9038 | 0632 1658 3459 5481 7067 9145 |
| 1895 3729 4697 6068 7710 9057 | 0782 1898 3524 5522 7092 9177 |
| 1899 4116 4805 6235 7721 9253 | 0886 2165 3626 5632 7113 9195 |
| 2091 4132 4966 6338 7752 9297 | 0913 2342 3647 5976 7258 9222 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:25/12/22

| DAY - NALLANERAM SERIES Dr No:166 | DAY - MANI SERIES Dr No:25 |
|---|---|
| 1st Prize Rs.50000/- 719605 | 1st Prize Rs.50000/- 925212 |
| 2nd Prize Rs.7000/- 38367 | 2nd Prize Rs.7000/- 27478 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02398 12153 22068 45673 54615 | 13398 18231 25223 25535 33347 |
| 64890 74359 83461 86938 98607 | 53344 56728 76126 77538 84560 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3523 3535 4216 4330 5965 6218 6560 | 0734 2069 2764 3136 4456 4735 7240 |
| 7098 7296 8006 | 7555 8397 9163 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0662 1426 1822 2250 6348 6755 7377 | 0910 0937 1481 2600 3974 4468 5198 |
| 8295 9262 9461 | 5329 5656 7517 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1504 3082 4080 5405 7316 8983 | 0088 1731 2985 4590 6021 8092 9220 |
| 0133 1513 3161 4181 5511 7441 9093 | 0245 1754 3170 4700 6034 8161 9307 |
| 0262 1641 3288 4225 5832 7474 9130 | 0260 1767 3206 4719 6042 8251 9338 |
| 0283 1648 3347 4299 6093 7576 9167 | 0408 1839 3305 4762 6086 8257 9514 |
| 0319 1909 3359 4373 6196 7611 9356 | 0415 2161 3307 5191 6099 8411 9569 |
| 0399 2050 3361 4432 6197 7634 9483 | 0488 2252 3316 5420 6495 8510 9708 |
| 0432 2287 3382 4511 6456 7678 9619 | 0493 2481 3483 5477 6574 8630 9798 |
| 0440 2372 3473 4598 6665 8154 9729 | 0962 2541 3489 5523 6718 8671 9810 |
| 0520 2414 3634 4855 6668 8306 9936 | 0971 2544 3499 5537 6828 8745 9848 |
| 0993 2637 3709 4902 6968 8337 9984 | 0983 2686 3555 5555 7495 8775 9883 |
| 1034 2727 3788 5046 6997 8571 | 1140 2712 3648 5702 7505 8785 |
| 1036 2837 3866 5234 7001 8573 | 1376 2837 3909 5824 7550 8826 |
| 1063 2872 3905 5240 7051 8578 | 1591 2927 4048 5935 7906 8856 |
| 1400 2928 3994 5252 7141 8768 | 1609 2949 4212 5947 7969 9024 |
| 1475 2967 4043 5278 7290 8897 | 1621 2968 4213 5956 8066 9130 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:25/12/22

| DAY - KUMARAN SERIES Dr No:166 | DAY - VISHNU SERIES Dr No:166 |
|---|---|
| 1st Prize Rs.50000/- 826317 | 1st Prize Rs.50000/- 137141 |
| 2nd Prize Rs.7000/- 55223 | 2nd Prize Rs.7000/- 47349 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19751 24161 26671 52007 52865 | 05266 06737 20214 30440 31156 |
| 59544 62008 76054 80334 91408 | 34383 45206 64700 72644 74539 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0505 1037 1097 3144 4803 6112 6821 | 0897 2076 2147 2729 5017 5897 6506 |
| 7794 8480 9269 | 6525 6706 7066 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0733 1267 1527 2661 3086 3562 3846 | 0840 2523 3335 5008 5262 6975 8258 |
| 6013 7677 9357 | 8474 9077 9622 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1610 3299 4995 6021 7370 8886 | 0166 1769 3593 4596 6108 6978 8990 |
| 0222 1809 3359 5157 6067 7478 8940 | 0231 1887 3640 4641 6109 7056 9050 |
| 0366 1924 3379 5189 6073 7657 8969 | 0270 1975 3655 4689 6117 7058 9134 |
| 0419 1947 3399 5258 6164 7747 9359 | 0470 2046 3834 4704 6165 7100 9270 |
| 0605 1982 3626 5259 6202 8106 9484 | 0559 2257 3899 4923 6259 7228 9288 |
| 0840 2153 3652 5278 6365 8119 9542 | 0650 2388 3987 5048 6340 7385 9334 |
| 0872 2186 3735 5295 6435 8120 9706 | 0795 2512 4030 5186 6542 7403 9349 |
| 0910 2501 4421 5431 6436 8478 9911 | 1037 2623 4042 5535 6584 7474 9402 |
| 0950 2844 4422 5432 6675 8531 9936 | 1141 2641 4173 5657 6629 8111 9733 |
| 0964 2903 4437 5467 6772 8679 9952 | 1250 2932 4202 5700 6691 8467 9938 |
| 1164 2932 4443 5503 6858 8711 | 1454 2985 4275 5701 6701 8513 |
| 1323 3050 4704 5577 6880 8732 | 1512 3203 4348 5809 6719 8574 |
| 1382 3095 4789 5629 7033 8771 | 1581 3325 4362 5911 6784 8906 |
| 1383 3214 4930 5680 7117 8793 | 1588 3351 4414 5927 6806 8930 |
| 1411 3278 4937 5713 7197 8812 | 1599 3582 4440 6059 6896 8965 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:25/12/22

| SWARNALAXMI SERIES Dr No:166 | DAY - LION SERIES Dr No:25 |
|---|---|
| 1st Prize Rs.50000/- 237950 | 1st Prize Rs.50000/- 469766 |
| 2nd Prize Rs.7000/- 59800 | 2nd Prize Rs.7000/- 93807 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15720 26553 37598 48421 59117 | 14628 25775 36316 47511 47817 |
| 61341 72277 72741 83800 94133 | 58285 69590 71243 82898 93359 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0007 1374 2080 3174 4452 5056 6773 | 1237 2087 2554 3221 3401 3565 5104 |
| 6946 7621 7751 | 5696 6255 9110 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1470 1677 1759 2425 3251 5793 7927 | 0818 1672 2575 3958 6156 6717 7226 |
| 9152 9411 9599 | 7279 8953 9407 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 1303 2602 4771 6718 7756 8876 | 0195 1683 3449 5067 6393 7447 9113 |
| 0053 1354 2683 4797 6729 7782 8908 | 0205 1847 3503 5092 6454 7452 9226 |
| 0227 1398 2780 4831 6730 7834 9051 | 0486 1870 3534 5273 6465 7521 9270 |
| 0398 1402 3358 4907 6738 7971 9154 | 0615 1901 3573 5303 6480 7635 9304 |
| 0440 1417 3444 5188 6886 7973 9211 | 0622 2277 3605 5377 6602 7727 9354 |
| 0661 1563 3471 5325 6917 8058 9341 | 0758 2373 3705 5701 6627 7974 9523 |
| 0686 1729 3730 5335 7107 8121 9472 | 0887 2411 3772 5820 6733 7975 9598 |
| 0783 1747 3733 5397 7162 8139 9595 | 1013 2507 3786 5966 6768 7980 9603 |
| 0955 2008 3792 5481 7219 8216 9695 | 1058 2580 3990 5970 6820 8030 9673 |
| 1069 2319 4014 6093 7271 8263 9713 | 1088 2630 4278 5989 7082 8239 9726 |
| 1132 2322 4033 6281 7362 8398 | 1181 2670 4442 6071 7260 8245 |
| 1140 2417 4093 6317 7478 8655 | 1360 2700 4507 6079 7267 8539 |
| 1168 2497 4215 6512 7557 8670 | 1504 2853 4646 6192 7361 8656 |
| 1178 2520 4623 6525 7571 8725 | 1588 3052 4672 6252 7381 8863 |
| 1212 2570 4642 6533 7599 8748 | 1625 3228 5062 6285 7444 8936 |

# ముర్ము రాక

≫ప్రాంతాలను,ఉద్యానవనాలను అందంగా తీర్చిదిద్దారు. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం రాష్ట్రపతి నిలయం పరిసరాలను ఇప్పటికే తమ ఆధీనంలోకి తీసుకుంది. రాష్ట్రపతి హోదాలో ఉన్న పెద్దలు వేసవి కాలంలో సిమ్లాకు, శీతాకాలంలో హైదరాబాద్ పర్యటనకు రావడం ఆనవాయతీగా వస్తోంది. కనీసం వారం రోజుల పాటు హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో విడిది చేయడంతో పాటు ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహించడం ఆనవాయితీ, తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్‌తో పాటు దాదాపు అందరూ రాష్ట్రపతులూ ఇక్కడ బస చేశారు. కోవిడ్ ఇతర కారణాల రీత్యా రెండు,మూడేళ్లుగా రాష్ట్రపతి హైదరాబాద్‌లో శీతాకాల విడిదికి రాలేదు. చివరిసారిగా 2019 డిసెంబర్ నాటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. రెండేళ్ల విరామానంతరం ప్రస్తుత ద్రౌపది ముర్ము రానున్నారు.

**1860లో రెసిడెన్సీ హౌస్ పేరిట నిర్మాణం**


1860లో నాటి నిజాం నాజిర్ ఉద్దౌలా హయాంలో రెసిడెన్సీ హౌస్ పేరిట బొల్లారంలో భవనాన్ని నిర్మించారు. బ్రిటీష్ రెసిడెంట్ కంట్రీ హౌస్‌గా దీన్ని వినియోగించుకున్నారు. 1948లో ఆపరేషన్ పోలో అనంతరం హైదరాబాద్ భారత్‌లో విలీనమైంది. అనంతరం రెసిడెన్సీ హౌస్ రాష్ట్రపతి దక్షిణాది విడిదిగా కొనసాగుతోంది. 90 ఎకరాల విస్తీర్ణంలో 16 గదులతో కూడిన భవనంతో పాటు పక్కనే సందర్శకులు,సిబ్బంది క్వార్టర్లు ఉన్నాయి. 150 మంది విడిది చేసేందుకు అనువైన ఈ భవనంలో దర్బార్,డైనింగ్,సినిమా హాళ్లు, ప్రధాన భవనానికి సొరంగ మార్గం ద్వారా అనుసంధానం చేసిన కిచెన్ హాల్ ఉన్నాయి. రాష్ట్రపతి నిలయంలో వివిధ రకాల పూలమొక్కలతో పాటు మామిడి,దానిమ్మ,సపోటా,ఉసిరి,కొబ్బరి తోటలు,సుగంధ ద్రవ్యాల తోటలు, మంచినీటి బావులతో పల్లె వాతావరణం ఉట్టిపడేలా ఉంటుంది. 116 రకాల ఔషధ,సుగంధ ద్రవ్యాల మొక్కలతో కూడిన గార్డెన్ ప్రత్యేక ఆకర్షణ, రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చొరవతో ఏర్పాటు చేసిన నక్షత్రశాలను 2015లో ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా ప్రారంభించారు. 27 నక్షత్రాలను ప్రతిబింబించేలా 27 రకాల విభిన్నమైన మొక్కలతో దీన్ని రూపొందించారు. రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ గతవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ముర్ము హాజరయ్యే కార్యక్రమాల్లో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులను కోరారు. కాగా, సోమవారం హైదరాబాద్‌లో దిగిన వెంటనే,ముర్ము రాష్ట్రపతి నిలయం చేరుకుంటారు. అక్కడ కొద్దిసేపు బస చేసిన తర్వాత,శ్రీశైలానికి చేరుకుంటారు. అక్కడ మల్లిఖార్జున స్వామి,భ్రమ రాంబిక ఆలయాలను దర్శిస్తారు. ఈనెల 28న రాష్ట్రపతి ములుగు జిల్లాలోని ప్రసిద్ధ రామప్ప ఆలయాన్ని సందర్శిస్తారు. దీన్ని గత సంవత్సరం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. అదే రోజు ఆమె భద్రాచలం ఆలయాన్ని సందర్శించి స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈనెల 27న నారాయణగూడలోని కేశవ మెమోరియల్ విద్యా సంస్థల విద్యార్థులతో ముఖాముఃః సమావేశం కానుంది. హైదరాబాద్‌లో కన్హా శాంతి వనంలో శ్రీరామచంద్ర మిషన్ ద్వారా ఫతేపూర్‌కు చెందిన శ్రీరామచంద్రాజీ మహారాజ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని హార్ దిల్ ధ్యాన్ ఫలకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంలో కూడా ముర్ము పాల్గొంటారు.

## మంచు తుఫాను

≫ మంది చనిపోయారు. విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. వేలాదిమంది ఇళ్లకు, వ్యాపారసంస్థలు కూడా విద్యుత్‌లేక తీవ్రసమస్యలు ఎదుర్కొంటున్నారు. కెనడాకు సమీపంలోని గ్రేట్‌లేక్స్ నుంచి రియోగ్రాండీ వరకూ మెక్సికో సరిహద్దు వెంబడి మరింత ఉధృతంగా ఉంది. అమెరికాలోని సుమారు 60శాతం జనాభా ఈ మంచుతుఫాను హెచ్చరికలతో సతమతం అవుతున్నారు. ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్టస్థాయికి పడిపోయాయి. సుమారు 2360 దేశీయ అంతర్జాతీయ విమాన సర్వీసులు ఒక్కరోజే రద్దు చేసారు. మంచుతుపానుకు అక్కడి వాతావరణ శాస్త్రవేత్తలు బాంబ్‌సైక్లోన్‌గా పేరుపెట్టారు. వెనువెంటనే తీవ్రస్థాయి తుపానుగా మారుతుందని, పెద్దపెద్ద సరస్సులువెంబడి ఏర్పడుతుందని, రానురాను విపరీతమైన మంచుతో కూడిన గాలులు వీస్తాయని హెచ్చరించింది. పలు నగరాల్లోని వీదులన్నీ కూడా మంచు దుప్పటితో నిండిపోయాయి. ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావడమే మానుకున్నారు. 29 గంటలపాటు అమెరికాలోఈ ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. దీనితో కార్లను స్టార్ట్‌చేసి ఫోన్లను ఛార్జింగ్‌చేసుకుంటున్నట్లు నివాసితులు పేర్కొంటున్నారు. పది నిమిషాలు కూడా బైట ఉండలేకపోతున్నామని నివాసితులు ఘోసిస్తున్నారు.

# ఇడిని హైకోర్టులో సవాల్ చేస్తా

≫ ఆదివారంనాడు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారడాన్ని భరించలేక తమపై దర్యాప్తు సంస్థలను బిజెపి ప్రయోగిస్తుందని ఆయన విమర్శించారు. మనీలాండరింగ్ చట్టం కింద తనకు నోటీసులు ఇచ్చిన ఈడీ అధికారులు రెండు రోజుల పాటు విచారించినా తనను అడిగిన ప్రశ్నలు మాత్రం ఫాం హౌస్ కేసుకు సంబంధించినవే వుండడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. తనకు అకారణంగా తాఖీదులు ఇవ్వడంతో పాటు ఒక అంశంపై విచారణకు పిలిపించి సంబంధంలేని అంశాలపై ప్రశ్నలు అడుగుతున్న ఈడీ అధికారుల వ్యవహారంపై తాను సోమవారం నాడు హైకోర్టులో సవాల్ చేయనున్నట్లు రోహిత్ రెడ్డి తెలిపారు. కేసు వివరాలు చెప్పకుండా ఈడీ తనను బయోడేటా అడిగిందని, మొదటి రోజు 6 గంటలు కూర్చోబెట్టి కేసు వివరాలు చెప్పలేదని, రెండు రోజు కేసు వివరాలు చెప్పాలని డిమాండ్ చేస్తే ఎమ్మెల్యేల కొనుగోళ్ల కేసులోనని చెప్పారన్నారు. కేసుతో సంబంధం లేకున్నా అభిషేక్‌ను విచారణకు పలిచారని, ఎమ్మెల్యేల కొనుగోళ్ల అంశంలో మనీ లాండరింగ్ జరగలేదన్నారు. పిర్యాదు దారుణిగా ఉన్న నాపై ఈడీ విచారణ జరపడం విడ్డూరంగా ఉందన్నారు. ఫాం హౌస్ కేసులో నిందితుడుగా వున్న నందకుమార్‌ను ఈడీ అధికారులు విచారించేందుకు సిద్ధమవుతున్న విషయంలో కూడా స్పష్టత లేదని అన్నారు. నందకుమార్‌తో తనకు, తన సోదరుడికి వ్యాపార లావాదేవీలు వున్నాయని ఈడీ అధికారులు చెబుతుండడం పూర్తిగా అవాస్తవమని ఆయన తెలిపారు. నందకుమార్‌తో తనకు కానీ తన సోదరుడికి కానీ ఎలాంటి వ్యాపారాలు లేవని ఆయన వెల్లడించారు. నందకుమార్ చేసిన నేరాలలో తనను ముడిపెట్టేందుకు ఈడీ అధికారులు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తానూ చూస్తూ ఊరుకునేది లేదని, కోర్టులో తేల్చు కుంటానని రోహిత్ రెడ్డి చెప్పారు. తనను ఈడీ అధికారులు విచారించిన తీరు కూడా ఎంతమాత్రం సవ్యంగా లేదని, రెండు రోజుల పాటు గంటల తరబడి సంబంధా లు లేని ప్రశ్నలు వేసి, తనను మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని ఆయన తెలిపారు. ఇప్పుడు ఫాం హౌస్ కేసుతో పాటు చీటింగ్ కేసులో నిందితుడుగా వున్న నం దకుమార్‌ను విచారించేందుకు ఈడీ రెడీ అవుతుందని ఆయన అన్నారు. ఈడీ అధికారులకు నిజంగా దమ్ము వుంటే ఫాం హౌస్ కుట్ర కేసులో అరెస్టయిన కీలక నిందితు లు రామచంద్ర భారతి, సింహయాజులును విచారించాలని, దీని తరువాత నందకుమార్‌ను విచారిస్తే మంచిదని ఆయన తెలిపారు. రామచంద్ర భారతి, సింహయాజు లును విచారించే ధైర్యం ఈడీకి వుందా...? అని రోహిత్ రెడ్డి ప్రశ్నించారు. వీరితో పాటు ఈ కేసులో అనుమానితులుగా వున్న బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సం తోష్, కేరళకు చెందిన వైద్యుడు జగ్గస్వామి, మరో వ్యక్తి తుషార్‌లను కూడా ఈడీ విచారించాలని ఆయన కోరారు. ఫాం హౌస్ కేసులో అసలు నిందితులు, అసలైన అ నుమానితులను వదిలి కేవలం ఫిర్యాదు చేసినందుకు తనను అకారణంగా విచారణ పేరిట టార్చర్ చేయడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు.



వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆదివారం పార్లమెంటు సెంట్రల్ హాలులో ఆయన చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ, స్పీకర్ ఓం బిర్లా తదితరులు

# 2022 అద్భుతం

≫ప్రధాని అన్నారు. ప్రపం చ ఆర్థిక వ్యవస్థల్లో ఐదోస్థానానికి చేరామని ప్రధాని తెలిపారు. ఎగుమతుల విషయంలోనూ 400 బిలియన్ డాలర్ల మేజిక్ ఫిగర్‌ను సాధించామన్నారు. 2022 ఎంతో అద్భుతమైన సంవత్సరమని, 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సావాలతో అమృత్‌కాల్ మొదలైందని, దేశం శీఘ్రగతిన పురోగమిస్తున్నదని, ప్రపంచలోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి రోజున ప్రజలతో మాట్లాడటం తనకు ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. వచ్చే ఏడాది జి 20 సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడంతోపాటు,యోగా, ఆయుర్వేదం, తదితర అంశాలను ప్రధాని ప్రస్తావించారు. వచ్చే ఏడాది జి20 సమావేశాలకు భారత్ ఆతిథ్యంఇవ్వడాన్ని ఎంతోగొప్పగా భావిస్తున్నామన్నారు. సత్యానికి సాక్ష్యం అక్కరలేదన్న నానుడిని ప్రస్తావిస్తూ..ప్రత్యక్షంగా చూసినదానికి ఎలాంటి ఆధారం అవసరంలేదన్నారు. కానీ, ఆధునిక వైద్యశాస్త్రంలో మాత్రం ఆధారాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముంబయిలోని టాటా మెమోరియల్ కేంద్రాన్ని ప్రధాని ప్రశంసించారు. ఆ పరిశోధనా కేంద్రం చేసిన అధ్యయనంలో రొమ్ము క్యాన్సర్ నివారణలో యోగా మంచి ఫలితం ఇచ్చిందని.. అయితే, దానికి శాస్త్రీయ ఆధారం లేదని ప్రధాని అన్నారు. ఇటీవల గోవాలో నిర్వహించిన ఆయుర్వేద కాంగ్రెస్‌లో తాను ఎవిడెన్స్ బేస్డ్ రీసెర్చ్ గురించి ప్రస్తావించానని ప్రధాని గుర్తు చేశారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో యోగా, ఆయుర్వేదం ఫలితాలను ప్రత్యక్షంగా చూశామని..అయితే, వాటిని సాక్ష్యాధారాలతో నిరూపించేదిశగా పరిశోధనలు సాగాలని ప్రధాని సూచించారు. మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయిని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశానికి అసాధారణ నాయకత్వాన్ని అందించిన నేతగా వాజ్‌పేయిని కొనియాడారు.ఈ ఏడాదికి ఇదే చివరి మన్‌కీ బాత్ అని చెప్పిన ప్రధాని, రానున్న ఏడాదిలో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రసంగాన్ని ముగించారు.

# కల్యాణ రాజ్య ప్రగతిపక్ష

## గాలి జనార్దన్‌రెడ్డి కొత్త పార్టీ



**బళ్లారి, డిసెంబరు 25:** కర్ణాటక రాజకీయాల్లో కీలకపరిణామాలు శరవేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రముఖ మైనింగ్ వ్యాపారి, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. ఎకల్యాణరాజ్య ప్రగతిపక్షపార్టీ’ పేరుతో కొత్తపార్టీని పెడుతున్నట్లు ఆదివారం బెంగళూరులోని తన నివాసంలో వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలనుంచే తమ పార్టీ పోటీకి దిగుతుందన్నారు. కొత్తపార్టీద్వారా తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెడుతున్నట్లు ప్రకటించారు. ఆయన గంగావతి నియోజకవర్గంనుంచి కూడా పోటీచేస్తానని స్పష్టత ఇచ్చారు. గంగావతిలో తాను ఇల్లుకూడా కట్టుకున్నట్లు చెప్పారు. అక్కడే తనకు ఓటుహక్కు ఉందని, కర్ణాటక రాష్ట్ర సంక్షేమమే తన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లేలా పార్టీని నిర్మిస్తానని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముందుకుఉవెళ్లాలనినిర్ణయించుకున్నట్లు చెప్పారు. పోటీచేసే నియోజకవర్గాలు, పార్టీ మేనిఫెస్టోను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. తమ పార్టీ కర్ణాటక ప్రజల హృదయాలను గెలుస్తుందని ధీమాగా చెప్పారు. గాలి జనార్ధన్‌రెడ్డి బిజెపికి రాజీనామాచేసి కొత్తపార్టీపెట్టడంపై రకరకాల వాదనలున్నాయి. గతకొంతకాలంగా పార్టీలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బిజెపి నాయకత్వానికి జనార్ధన్‌కు పొసగడంలేదని అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీని వీడుతున్నారన్న వార్తలపై నాకత్వం అప్రమత్తం అయి జనార్ధన్‌ను వెళ్లకుండా ఆపేందుకు ప్రయత్నించింది. తన మిత్రుడు శ్రీరాములుతోపాటు సిఎం బసవరాజ్‌బొమ్మయి కూడా రంగంలోకి దిగిచర్చలుజరిపినా ఫలితం లేదు. బిజెపితో తనకు ఎలాంటి సంబంధం లేదని, నా అనుకున్నవాళ్లే తనను మోసంచేసారని అన్నారు.

## వారం - వర్జ్యం

**26-12-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తె మూల
తదియ ఉ.09-19; శ్రవణం రా.09-53
వర్జ్యం రా.01-37 ల 03-06
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు వాయిదా పడతాయి. వాహన యోగం.

**వృషభం:** ధార్మిక చింతన బలపడుతుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**కర్కాటకం:** ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**కన్య:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభదాయకం.

**తుల:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**వృశ్చికం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా వేస్తారు.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కుంభం:** సంయమనంతో వ్యవహరిస్తారు. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ‘దిద్దుబాట’!

≫ చేసేందేనని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. తన రెండు రోజుల హైదరాబాద్ పర్యటనలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పరిస్థితులను అవగాహన చేసుకున్న దిగ్విజయ్‌సింగ్.... పార్టీ అధిష్టానానికి నివేదిక ఇవ్వనున్నారు. పలు రాష్ట్రాల్లోని అంతర్గత అంశాలను పరిష్కరించేందుకు ఏఐసీసీ ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి ఆయన నివేదిక ఇస్తారని తెలుస్తోంది. ఆయన హైదరాబాద్ రావడానికి ముందే రాష్ట్రవ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్,టిపిసిసి ముఖ్యనేతలు రేవంత్‌రెడ్డి,ఉత్తమ్‌తో పాటు ఏఐసిసి ఇన్‌చార్జి కార్యదర్శులతో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ వచ్చాక 54 మందికి పైగా నేతలను కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ అభిప్రాయాలన్నింటినీ క్రోడీకరించి దిగ్విజయ్ ఇచ్చిన నివేదికలో ఆయన పలు సిఫార్సులను కూడా చేస్తారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.ఈ సిఫార్సుల అమలుపై చర్చించడం కోసమే రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యులను త్వరలో ఢిల్లీకి పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.

హైదరాబాద్‌లో రెండు రోజుల ఉండి గాంధీభవన్‌లో నేతల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్న సమయంలో దిగ్విజయ్‌సింగ్‌ను మాజీ ఎంపీ,దివంగత నేత వైఎస్సార్ మిత్రుడు కెవిపి రామచంద్రరావు ఆకస్మికంగా వచ్చి కలవడంపై సీనియర్లు షాక్ గురయ్యారు. సీనియర్ల రేవంత్‌రెడ్డి వ్యతిరేక కార్యకలాపాలపై చర్చించేందుకు డిగ్గీరాజాను కలవాలని ఆహ్వానించిన వారిలో ఆయన పేరు లేదు. కానీ ఆయన అనుకోకుండా రావడమే గాక రెండు గంటలకు పైగా దిగ్విజయ్ సింగ్‌తో ఏకాంతంగా సమావేశమయ్యారు. దీంతో సీనియర్ నేతలంతా అవాక్కయ్యారు. వారిద్దరి సమావేశంలో ఏం జరిగిందో తెలియరాలేదు. రేవంత్‌రెడ్డికి మద్దతుగా కెవిపి వచ్చారని సీనియర్లు భావిస్తున్నారు. కేవిపిని కలిసిన వెంటనే డిగ్గీరాజా తన బాణి మార్చారు. సీనియర్లపై సానుభూతిని చూపుతూనే రేవంత్‌రెడ్డి నియామకాన్ని గట్టిగా సమర్థించారు. యువ నాయకుడిని పీసీసీ నేతగా చేయడంలో తప్పేమీ లేదని తెలిపారు. కేవీపీ భేటీ వల్ల దిగ్విజయ్ మూడ్ మారిపోయి ఉంటుందని పలువురు సీనియర్లు భావిస్తున్నారు. ఈనేపథ్యంలో రేవంత్‌రెడ్డి పరిస్థితి మరింత పటిష్టంగా మారడం ఖాయమని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేవీపి తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకుని రేవంత్‌కు మద్దతుగా నిలుస్తున్నారని ప్రచారం జరుగుతోంది.

# ఘనంగా క్రిస్మస్ సంబురాలు

## మెదక్ చర్చిలో ప్రత్యేక ఏర్పాట్లు



**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు జరిగాయి. చర్చిలన్నీ మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. తెల్లవారు జాము నుండే క్రైస్తవులు పిల్లా పాపలతో చర్చిలకు తరలివచ్చారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. నూతన వస్త్రాలతో చిన్నారులు ఆడిపాడి అలరించారు. పలు చర్చిల్లో అర్థరాత్రి నుండే పెద్దఎత్తున క్రిస్టియన్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులతో సహా క్రైస్తవులు ఏసు క్రీస్తును కీర్తిస్తూ పాటలు పాడారు. క్రైస్తవ మత పెద్దలు, బిషప్‌లు, పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని అందచేశారు. క్రీస్తు జననానికి సంబంధించిన వృత్తాంతాన్ని, పశువుల పాక, క్రిస్మస్ ట్రీలు, చర్చిలోలన విశేషలాంకరణలతో శోభాయమానంగా అలరించాయి. చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన మెదక్ సీఎస్ఐ చర్చిలో ఏసు ప్రభు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పూర్తిగా రాతితో నిర్మించ బడిన ఎత్తైన చర్చ్ మెయిన్ టవర్, కమాన్‌లు, ప్రాంగణానిన కలర్‌ఫుల్‌గా అలంకరించారు. చర్చిలో బిషప్, గురువులు కూర్చుండే ప్రధాన వేదిక, మెయిన్ హాలునురంగుల సీరియల్ బల్బులు, మెరుపు కాగితాలు, బెలూన్‌లు, స్టార్‌లతో అందంగా తీర్చిదిద్దారు. భారీ సైజు క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేశారు. అలాగే క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని భక్తులకు కళ్లకు కట్టేలా పశువుల పాకను ఏర్పాటు చేశారు. ఉదయం నాలుగున్నర గంటలకే ప్రాతకాల ప్రార్థనతో శిలువ ఊరేగింపుగా నిర్వహించి చర్చిలోని ప్రధాన వేదిక మీద ప్రతిష్టించాక క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు సెకండ్ సర్వీస్ అయ్యాక భక్తులందరినీ చర్చి దర్శనానికి అనుమతించారు. రాత్రి 9 గంటల వరకూ వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దీవెనలు అందించేందుకు 15 మంది గురువులను అందుబాటులో ఉంచారు. ఈ క్రిస్మమస్ వేడుకలకు చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మెదక్ డయాసిస్ పరిధి లోని 13 జిల్లాలతో పాటు, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి క్రైస్తవులు పెద్ద ఎత్తున ఈ వేడుకలకు హాజరయ్యారు. లక్షలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 500 మంది పోలీసులతో పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. క్రిస్మసన పర్వదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీస్, వెస్టీ తదితర చర్చిల్లో ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఏసు జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తు భక్తులు చర్చలకు తరలివచ్చారు.

# పవర్‌గ్రిడ్‌కు సైబర్ ముప్పు!

- ట్రాన్స్‌మిషన్ సిస్టంపై డేగ కన్ను
- ఇప్పటికే పలుమార్లు హ్యాకర్ల యత్నం
- అప్రమత్తమైన విద్యుత్ శాఖ
- అనుక్షణం తనిఖీ, పర్యవేక్షణ
- లోడ్ డిస్పాచ్ సెంటర్లకు మరిన్ని అధికారాలు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** సైబర్ ఎటాక్‌ల నుండి కీలకమైన జాతీయ విద్యుత్ గ్రిడ్ ముప్పు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రధానంగా సరిహద్దు ప్రాంతానికి సమీపంలోని ఏడు రాష్ట్ర కేంద్రాలతో పాటు, దేశంలోని కీలకమైన వివిధ ప్రాంతాల్లో విద్యుత్ పంపిణీ, గ్రిడ్ నియంత్రణను పర్యవేక్షించే బాధ్యతలను నిర్వర్తిస్తున్న పవర్ సంస్థలను హ్యాకర్లు లక్ష్యంగా చేసుకోవడంతో కేంద్రం అప్రమత్తమైంది. దేశం మొత్తం మీద ఒకే గ్రిడ్ విధానాన్ని అమలు చేస్తుండడంతో ఏ మూలలో ఏదైనా సమస్య ఉంటే మొత్తం గ్రిడ్ వ్యవస్థ కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపధ్యంలో ట్రాన్స్‌మిషన్ సిస్టంపై జరుగుతున్న ఈ సైబర్ దాడులను ఎదుర్కోవడం పెద్ద సమస్యగా తయారైంది. దీన్ని అధిగమించేందుకు అప్రమత్తంగా ఉంటూ క్రమం తప్పకుండా తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్రం బలంగా విశ్వసిస్తోంది.

ఈ నేపధ్యంలో ఈ సైబర్ దాడులను పరిష్కరించేందుకుగాను పవర్ ట్రాన్స్‌మిషన్ సిస్టంను పరిరక్షించే దిశగా సైబర్ ఎటాక్‌కు చెక్ పెట్టాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నెట్‌వర్క్‌లో సైబర్ భద్రతను నిర్వహించడానికి జాతీయ గ్రిడ్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసేందుకుగాను విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజాగా నిబంధనలు రూపొందించింది. ఇందులో భాగంగా జాతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్‌కు కొన్ని అధికారాలను కల్పించాలని నిర్ణయించినట్లు మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. తద్వారా జాతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్ జాతీయ గ్రిడ్‌ను తనిఖీలు చేయడమే కాకుండా ఆదేశాలు కూడా ఇచ్చే అధికారాన్ని కట్టబెడుతోంది. జాతీయ గ్రిడ్ యొక్క రక్షణ, భద్రతను నిర్ధారించడానికి, దేశంలో విద్యుత్ వ్యవస్థకు సంబంధించి ఆర్థిక, సమర్థవంతమైన నిర్వహణ కోసం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్‌ను మరింత పటిష్టం చేస్తోంది. కాగా చైనా ప్రభుత్వ హ్యాకర్లు దేశంలోని పవర్ గ్రిడ్‌లను లక్ష్యంగా చేసుకుని గూఢచర్యానికి పాల్పడుతున్నారు. ఇప్పటికే గత డిసెంబరు, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, ఏప్రిల్ నెలలో నేషనల్ పవర్ గ్రిడ్‌పై సైబర్ దాడులు జరిగినట్లు కేంద్రం గుర్తించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన చైనా ప్రభుత్వ ప్రాయోజిత కమాండ్ అండ్ కంట్రోల్ సర్వర్‌ల నుండి భారతీయ లోడ్ డెస్పాచ్ సెంటర్లలోకి వచ్చి వెళ్లే డేటాను గుర్తించింది. పవర్ గ్రిడ్‌లతో పాటుగా, జాతీయ అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ, అంతర్జాతీయ లాజిస్టిక్స్ కంపెనీకి చెందిన దేశ అనుబంధ సంస్థల్లోన కూడా హాక్యర్ల సైబర్ దాడులకు గురైనట్లు కనుగొంది. భారత్ పవర్ గ్రిడ్‌లోకి చొరబడిన హ్యాకర్లు కీలక సమాచారన్ని అపహరించినట్లు అనుమానాలు సైతం వ్యక్తమయ్యాయి. ఈ సైబర్ దాడుల విజయవంతం కాకపోయినా ప్రస్తుత పరిస్థితిల్లో ఎదుర్కోవాల్సిన అత్యవసరాన్ని గుర్తించిన కేంద్రం ఆ దిశగా అప్రమత్తం అయింది.

# గవర్నర్‌గా కాకుండా భక్తురాలిగా వచ్చా

- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
- ఇస్కాన్ ఆయలంలో ఘనంగా మహాసుదర్శన హోమం



హోమం పూజలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**మేడ్చల్, డిసెంబరు 25. ప్రభాతవార్త:** గవర్నర్‌గా కాకుండా ఓ భక్తురాలిగా హోమానికి వచ్చానని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామ శివారులోని ఇస్కాన్ దేవాలయంలో ఆదివారం మహాసుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వేదమంత్రాలతో యాగాన్ని జరిపి పూర్ణాహుతితో ముగించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నర్ తమిళిసై ముందుగా ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించి, హోమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మహాహోమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ప్రజలతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. భక్తులందరికి శుభాకాంక్షలు తెలియచేస్తూ తాను కూడ భక్తురాలిగా కార్యక్రమానికి వచ్చానని తెలిపారు.

ప్రజల కోసం హోమం చేయడం అభినందనీయం, నర్సింహ స్వామి ప్రజల ఇలవేల్పు అని అన్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, కరోనా సమయంలో ఆహార పంపిణీ, ఆరోగ్య సేవలు అందించారని గుర్తుచేశారు. అందరూ ఆరో గ్యంగా ఉండాలని కోరుతున్నానని తెలిపారు. కాగా గవర్నర్ ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంతో భక్తులంతా శ్రద్ధగా ఆలకించారు. అనంతరం వచ్చిన మంత్రి మల్లారెడ్డి హోమం పూజ నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మహా హోమం చేయడం సంతోషదాయకమని అన్నారు. ఇస్కాన్ వారు పెద్ద యాగం చేసినందుకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంయాదవ్, ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, సర్పంచ్ గీత భాగ్యరెడ్డి, సర్పంచ్‌లు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, జిల్లా రైతు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, ఆయా పార్టీ నేతలు హరివర్ధన్‌రెడ్డి, విక్రంరెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, జగన్‌గౌడ్, లక్ష్మారెడ్డి, దయానంద్ యాదవ్, భాగ్యరెడ్డి, అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం

## చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ

**బీజింగ్, డిసెంబరు 25:** భారత్‌తో కలిసి పని చేసేందుకు చైనా సిద్ధంగా ఉందని ఆ దేశ విదేశాంగమంత్రి వాంగ్ యీ అన్నారు. 2020 నుంచి సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయని, వాటిని స్థిరంగా పరిష్కరించుకునేందుకు తమ దేశం కట్టుబడి ఉన్నదని వాంగ్ యీ అన్నారు. దౌత్య, సైనిక మార్గాల ద్వారా చైనా, భారత్‌లు నిరంతరాయంగా చర్చలు కొనసాగిస్తున్నాయని ఆయన తెలిపారు. భారత్‌తో మరింత స్థిరమైన సంబంధాల దిశగా కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో ఇటీవల భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న సందర్భంగా చైనా ప్రకటనకు ప్రాధాన్యత ఉంది. సరిహద్దుల వద్ద యథాతథ పరిస్థితిని చైనా ఏకపక్షంగా మార్చాలని చూసిందని, ఆ చర్యలను భారత బలగాలు అడ్డుకున్నాయని తవాంగ్ ఘర్షణపై భారత్ ఇప్పటికే వివరణ ఇచ్చింది. ఆ పరిణామం తర్వాత ఈ నెల 20న చుశుల్..మోల్టో సరిహద్దు ప్రాంతంలోని చైనా భూభాగంలో 17వ విడత ఇరు దేశాల కోర్ కమాండర్లస్థాయి సమావేశం జరిగింది. అయితే, ఆ సమావేశంలో ఎలాంటి నిర్దిష్ట నిర్ణయాలు జరగలేదు. మధ్యంతర పరిష్కారంగా పశ్చిమ సెక్టార్‌లో ప్రస్తుత పరిస్థితిని కొనసాగించాలనపి ఇరు దేశాల సైనికాధికారులు నిర్ణయించారు.

# నేపాల్ నూతన ప్రధానిగా నేడు 'ప్రచండ' ప్రమాణస్వీకారం



**కాఠ్మండ్, డిసెంబరు 25:** నేపాల్ నూతన ప్రధానమంత్రిగా సిపిఎన్..మావోయిస్ట్ సెంటర్ చైర్మన్ పుష్పకమల్ దహల్(ప్రచండ) సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ రాజ్యాంగంలోని అధికరణం 76, క్లాజ్ 2 ప్రకారం ప్రచండను ప్రధానిగా నియమిస్తున్నట్లు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రమాణం చేస్తారని అందులో పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలలోగా ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రావాలని అధ్యక్షురాలు అంతకుముందు ఆదేశించారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఏర్పాటుకు తనకు తగినంత మద్దతు ఉన్నదని తెలుపుతూ ప్రధాని కార్యాలయానికి ప్రచండ ఓ లేఖను అందించారు. ప్రచండకు మద్దతుగా అధ్యక్షురాలి కార్యాలయానికి సిపిఎన్..యుఎంఎల్ చైర్మన్ కెపి శర్మ ఓలీ, రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ప్రెసిడెంట్ రవి లమిచానే,రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ చీఫ్ రాజేంద్ర లింగ్డెన్ వెళ్లారు. ప్రచండను ప్రధానిగా నియమించాలని వారు వినతి పత్రం అందించారు.


మొత్తం 275మంది సభ్యులున్న నేపాల్ ప్రతినిధుల సభలో ప్రచండకు 165 మంది మద్దతు తెలిపారు. వీరిలో సిపిఎన్..యుఎంఎల్‌కు చెందిన 78మంది, సిపిఎన్..ఎంసికి చెందిన 32మంది, ఆర్‌ఎస్‌పికి చెందిన 20మంది, ఆర్‌పిపికి చెందిన 14మంది, జెఎస్‌పికి చెందిన 12మంది, జనమత్‌కు చెందిన ఆరుగురు, నాగరిక్ ఉన్ముక్తి పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులున్నారు. మాజీ ప్రధాని ఓలీ నివాసంలో జరిగిన సమావేశంలో ఈ పార్టీల నేతలంతా పాల్గొన్నారు. ప్రచండ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

# నేడు నందకుమార్ విచారణ

## ఉదయం పది గంటలకు చంచల్‌గూడ జైలుకు వెళ్లనున్న ఇడి అధికారులు

**హైదరాబాద్, డిసెంబటు 25, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసుతో పాటు మరో మూడు చీటింగ్ కేసుల్లో నిందితుడుగా వున్న హైదరాబాద్‌కు చెందిన దక్కన్ హోటల్ యజమాని నందకుమార్ అలియాస్ నందును కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు సోమవారం విచారించనున్నారు. ఫాం హౌస్ కుట్ర కే సులో ఫిర్యాదిదారుడుగా వున్న తాండూరు ఎంఎల్ఏ పైలట్ రోహిత్ రెడ్డిని మనీలాండరింగ్ కేసులో విచారణకు పిలిచి ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించిన అంశాల పై ఈడీ అధికారులు సమాచారం సేకరించడం తెలిసిందే. దీని తరువాత ఇదే అంశంపై మానిక్‌చంద్ గుట్కా అధినేత అభిషేక్‌ను కూడా ఈడీ విచారించడం విదితమే. ఇ దే విషయంలో మరింత స్పష్టత కోసం చంచల్‌గూడ జైల్లో వున్న నందకుమార్‌ను నాంపల్లి కోర్టు అనుమతితో ఈడీ అధికారులు విచారించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందుకోసం ఇప్పటికే జైల్లో ఏర్పాట్లు పూర్తవగా ఈ విచారణను ఈడీ అధికారులు వీడియో తీసి కోర్టుకు సమర్పించనున్నారు. నందకుమార్, అభి షేక్‌లు కలిసి ఎంఎల్ఏ రోహిత్ రెడ్డి సోదరుడితో వ్యాపారాలు చేశారని, ఇందులో అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అభియోగం. ఇందులోని నిజానిజాలను వెలికి తీసేందుకు మొదట రోహిత్ రెడ్డిని, ఆ తరువాత అభిషేక్‌ను విచారించిన ఈడీ చివరగా నందకుమార్‌ను విచారించేందుకు రెడీ అయ్యింది. సోమవారం ఉదయం పది గంటల నుంచి సాయంత్ర ం ఐదు లేదా ఆరు గంటల వరకు ఈ విచారణ సాగే వీలుందని సమాచారం. కాగా ఈడీ విచారణకు సంబంధించిన సమాచారాన్ని చంచల్‌గూడ జైలు అధికారులు నందకుమార్‌కు తెలిపినట్లుగా తెలిసింది. దీనికి నందకుమార్ కూడా మానసికంగా సిద్దమయ్యినట్లుగా సమాచారం. నందకుమార్‌ను విచారించిన తరువాత ఈడీ అధికారులు మంగళవారం నాడు రోహిత్ రెడ్డిని విచారించే వీలుంది. దీనిపై ఈడీ అధికారులు ఇప్పటికే రోహిత్ రెడ్డికి సమాచారం ఇచ్చినట్లుగా తెలిసింది. మొత్తం మీద రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ విచారణ చేస్తుండగా మరోవైపు ఈడీ కూడా విచారిస్తుండడంతో ఈ కేసు ఏ మలుపు తిరుగుతుందో సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# నటి తునీషాశర్మ ఆత్మహత్య వెనుక లవ్ జిహాద్



- బిజెపి ఎమ్మెల్యే రామ్‌కదమ్

**ముంబయి, డిసెంబరు 25:** మహారాష్ట్ర టీవీ సీరియల్ నటి తునీషా శర్మ ఆత్మహత్య వెనుక లవ్ జిహాద్ కోణంపైనా దర్యాప్తు జరుగుతుందని బిజెపి ఎమ్మెల్యే రామ్‌కదమ్ తెలిపారు. ఆమె కుటుంబానికి నూటికి నూరుపాళ్ల న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మహారాష్ట్రలో బిజెపి, శివసేన షిండే వర్గం సంకీర్ణ కూటమి అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఆమె సహ నటుడు షీజన్ మహమ్మద్‌ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమెను ఆత్మహత్యకు పాల్పడేలా ఖాన్ ఒత్తిడి చేశాడని కేసు నమోదైంది. అలీబాబా: దాస్తాన్ ఇ కాబూల్ టీవీ షో సెట్స్‌లో తునీషాశర్మ శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా వాసాయిలో ఈ ఘటన జరిగింది. ఆమెను ఆత్మహత్యకు పాల్పడేలా ఖాన్ ప్రేరేపించినట్లు ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తునీషా, ఖాన్ మధ్య కొంతకాలంగా రిలేషన్ ఉన్నదని, 15 రోజుల క్రితం వారు విడిపోయారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ముంబయిలోని వాసాయి కోర్టు షీజన్ మహమ్మద్‌కు నాలుగు రోజుల పోలీస్ కస్టడీ విధించింది.

# శ్రీకాళహస్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు తలమునకలయ్యారు.



పునీతశౌరీ చర్చిల్లో పాల్గొన్న శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి

ప్రార్థనామందిరాల్లోను, చర్చిల్లోను విశేషంగా ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని లూథరన్‌చర్చి, కేథలిక్‌చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడి కాసాగార్డెన్ సమీపంలోని లూథరన్‌చర్చి క్రైస్తవసోదరులతో కిటకిటలాడింది. శనివారం రాత్రి ఇక్కడి చర్చిలో పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలు అంశాలతో కూడిన నాటకాలను ప్రదర్శిం చారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఇక్కడ వేడుకలను నిర్వహించడం జరగు తోంది. చర్చికి అలంకరణను చిన్నారులు కళ్లమిరుమిట్లుగొలిపేలా చూపరులను ఆకట్టుకునేలా ఆకర్షించారు. ఇక్కడి ఫాస్టర్ ఆద్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాన్ని సోదరులకు వినిపించారు. పలుప్రాంతాలనుంచే కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లోని క్రైస్తవసోదరులు ఇక్కడి చర్చికి విశేషసంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న చర్చిలో మేరిమాత విగ్రహం ముందు క్యాండిల్స్ వెలుగులతోనిండిపోయింది. ఇక్కడి చర్చిలో ఆదివారం ఉదయం ఇక్కడి చర్చలో ప్రార్థనల్లో శాసనససభ్యుడడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు. దీంతో మేరిమాతను స్మరిస్తు క్రైస్తవులు ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జననంకు సంబంధించి ఘట్టాలను ఏర్పాటుచేశారు. ఇక పట్టణంలోని పాగనల్‌లో వెలసిన చర్చిలో ఉదయం నుంచే క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార్థనల్ని ఫాస్టర్,కమిటి సారథ్యంలో నిర్వహించారు.

పట్టణంలోని పలుప్రార్థనామందిరాల్లో క్రిస్‌మస్ స్టార్‌ను ఏర్పాటుచేశారు. అంతే కాకుండా చర్చిల్లో క్రిస్‌మస్ చెట్టును ప్రత్యేకంగా ఏర్పాటుచేయడంతో చిన్నారుల సందడి నెలకొంది. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని ప్రార్థనాలయాలతో పాటు లూథరన్ చర్చి కమిటి చైర్మెన్,కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకప్రార్థనలు, లూథరన్‌చర్చిలో చర్చి అధ్యక్షుడు ఎ.మార్టిన్ ఆధ్వర్యంలో విచ్చేసిన క్రైస్తవసోదరులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అంతేకాకుండా కాసాగార్డెన్ నుంచి చర్చివరకు విద్యుత్‌దీపాలతో అలంకరించారు.

శ్రీకాళహస్తి సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి పక్కనే గల చర్చిల్లోనూ, చెంచులక్ష్మీకాలనీలోని చర్చిలో, విశాలాక్షినగర్‌లో వెలసిన చర్చి, బహదూర్‌పేట చర్చి, ఎంఎంవాడల్లో ఉన్న చర్చిల్లో పలువురు ప్రార్థనలు జరిపారు. ఎంఎల్ఏ లూథరన్, పునీతశౌరి వారి చర్చిలతోపాటు పలు చర్చిల్లో క్రిస్మస్‌వేడుకల్లో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి ఆయన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, ఆయన కుమార్తె బియ్యపుపవిత్రారెడ్డిలు వివిధ మండలాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడడు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధనలు అందరిని సన్మార్గంలో నడిపిస్తాయని వాటిని అందరు ఆచరించాల న్నారు. కులమత బేధాలకు అతీతంగా శ్రీకాళహస్తి పట్టణం ఉందన్నారు. కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో పాటు వైఎస్సార్సీ నాయకులు ధర్మకర్తల మండలి అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల.రాజు, రామచంద్రయ్య, గణేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కొర్రీలు

- తరుగు పేరుతో దోపిడీ
- సమస్యల వలయంలో కేంద్రాలు
- అమ్ముకునేందుకు అన్నదాతల అవస్థలు



**హైదరాబాద్, డిసెంబటు 25, ప్రభాతవార్త:** వరి ధాన్యంతో అన్నదాతల పరిస్థితి దైన్యంగా తయారైంది. ఇంటిల్లిపాతి కష్టించి పనిచేసి పండించిన పంటను విక్రయించేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో కోతలు, తరుగు, కొర్రీలు, అరకొర సౌకర్యాలు వెరసి ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ధాన్యాన్ని అమ్ముకునేందుకు రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందనే విమర్శలు ఉన్నాయి. దీనికి తగినట్లుగా అధికారులు విధిస్తున్న నిబంధనలతో రైతులు విసిగి పోతున్నారు. ఇక కౌలు రైతుల పరిస్థితి అయితే మరింత దయనీయంగా తయారైంది. ధాన్యం అమ్మాలంటే వివిధ జిల్లాల్లో టోకెన్లు, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్, సర్వే నెంబర్‌లో ఏ పంట సాగు చేస్తున్నారో దాన్ని మాత్రమే విక్రయించాలనే షరతులు విధిస్తుండడంతో రైతులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. అలాగే కాంటాలై రోజుల తరబడి అవుతున్నా లారీలు రావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసేంత వరకూ ఎదురు చూస్తూ, తీరా కాంటా వేశాక లారీల్లో ఎక్కించేంత వరకూ ఆ బస్తాలకు కాపలా ఉంటూ రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ విధంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన నాటి నుండి రైతు ఖాతాల్లో సొమ్ము జమ అయ్యేందుకు దాదాపు రోజుల తరబడి సమయం పడుతోంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తి స్థాయిలో జరగకపోవడంతో రైతులు మిల్లర్లను నమ్ము కుంటున్నా, అక్కడ కూడా అదే పరిస్థితి ఎదురవుతోంది. తరుగు, తాలు, తప్ప, తేమ పేర్లతో మద్దతు ధరలు ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారు. లారీలు రాకపోతే సొంత ఖర్చులతో మిల్లుల వద్దకు ధాన్యం తీసుకువస్తున్నా అక్కడ మిల్లర్లు పట్టించుకోవడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని, గోదాముల వద్ద పడిగాపులు కాస్తున్నట్లు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. మరోపక్క తేమ, తాలు పేరిట ధాన్యాన్ని ఎక్కువగా తూకం వేసిన రైతులను నష్టాలకు గురి చేస్తున్నారు. పలు కొనుగోలు కేంద్రాల్లో తాలు, తరుగు పేరిట క్వింటాల్‌కు మూడు కిలోల నుండి 5 కిలోల వరకూ అదనంగా తూకం వేస్తున్నారు. దీంతో రైతులు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు రైస్ మిల్లర్లు అయితే 7 బస్తాల వరకూ కోత పెడుతున్నట్లు చెబుతున్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలకు చెల్లించాల్సిన కూలీ డబ్బులు సకాలంలో రాకపోవడంతో రైతుల నుండి ముందుగానే వాటిని కూడా వసూలు చేస్తున్నారు. క్వింటాల్ ధాన్యం తూకం వేసి లోడ్ చేసే వరకూ రైతులు వద్ద 40 రూపాయల నుండి 60 రూపాయల వరకూ వసూలు చేస్తున్నారు. దీంతో రైతులకు తూకం భారం కూడా తప్పడం లేదు. దీనికి తగినట్లుగా హమాలీల కొరత తీవ్రంగా ఉండడంతో వారి చార్జీలు సైతం రైతులే చెల్లించాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వార్త

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు. కానీ నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.

-జాన్‌గే

# మహమ్మారి వైరస్‌తో వణుకుతున్న చైనా

ప్రపంచాన్ని అతలాకుతలం చేసి ఇప్పటికీ తన ప్రతాపాన్ని చూపిస్తున్న మహమ్మారి వైరస్ ఇపుడు పుట్టిన చైనాను ఆసాంతం వణికిస్తోంది. నియంతపాలనను తలపించే చైనాలో వైరస్ అణిచివేత అనేది పాలకులకు ఇప్పటికీ అసాధ్యంగానే ఉంది. దీనికితోడు విదేశీ వ్యాక్సిన్లకు ససేమిరా అంటున్న దేశంలో తయారవుతున్న వ్యాక్సిన్లు నాసికరంతో ఉన్నాయన్న వాదనలకు ఇపుడు ఆదేశంలో పెరుగుతున్న కేసులు మరింత బలాన్నిస్తున్నాయి. కేసుల వెల్లడి కూడా అత్యంత గోప్యంగానే ఉంచుతోంది. నిర్బంధంగా కొవిడ్ లాక్‌డౌన్లు అమలు చేసింది. వెల్లువెత్తిన నిరసనలతో ఒకింత సడలింపులు ఇచ్చిన చైనాలో ఇపుడు బిఎఫ్7 పేరిట వచ్చిన ఒమిక్రాన్ ఉపవేరియంట్ దేశాన్ని గడగడలాడిస్తోంది. వూహాన్‌నగరం నుంచి విస్తరించిన వైరస్ ప్రపంచంలోని అన్నిదేశాలను తాకిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఇపుడు 66.13 కోట్లకుపైగా ప్రజలు వైరస్‌తో సతమతం అవుతున్నారు. మరోపక్క 67 లక్షలమంది చనిపోయినట్లు సమాచారం. చివరకు చిన్నచిన్న ద్వీపకల్ప దేశాలను సైతం వదలని ఈ మహమ్మారి ఇపుడు చైనాలోని గ్రామీణ ప్రాంతాలను సైతం చుట్టేసింది. ఈ వ్యాప్తి ఇక్కడితో ఆగకుండా ఇతర దేశాలకు సైతం విస్తరించింది. భారత్‌తోసహా బ్రెజిల్, అమెరికా, జపాన్ వంటి అగ్రరాజ్యాలుసైతం ఇపుడు ఈ కరోనా కొత్త వేరియంట్లతో సతమతం అవుతున్నాయి. 2019నుంచి పరికిస్తే తొలిరెండువేవ్‌లను సమర్థవంతంగా కట్టడిచేసిన ఈ దేశం ఇపుడు కొత్తగా వెల్లువెత్తిన ఉపవేరియంట్‌ను కట్టడిచేయలేకపోతున్నదని నిర్ద్వందంగా చెప్పాల్సిందే. లాక్‌డౌన్ నిబంధనలతోను, హోం క్వారంటైన్‌లతో దేశం మొత్తం కఠినంగా అమలుచేసి, సైన్యాన్ని కూడా రంగంలోకి దించి కరోనా నిబంధనలు అమలు చేసిన చైనా ఇపుడు కొత్తగా వచ్చిన ఒమిక్రాన్ ఉపవేరియంట్‌తో సతమతం అవుతోంది. మందుల ఉత్పత్తిలోను, పరిశోధన అభివృద్ధిరంగాల్లోను, ప్రాచీన వైద్య విధానాల్లోను అగ్రగామిగా ఉన్న ఈ దేశంలో ఇపుడు కరోనాలోని ఒమిక్రాన్ ఉపవేరియంట్ మొత్తం దేశాన్ని గడగడలాడిస్తోంది. ఈ ఏడాది చివరినెల మొదటి 20 రోజుల్లోనే చైనాలో ఈ వైరస్ 248 మిలియన్ల జనాభాకు సోకింది. ఒక్కరోజులోనే అత్యంత గరిష్టంగా 3.7 కోట్ల కేసులు నమోదయ్యాయంటే చైనాలో వ్యాధి తీవ్రత ఏస్థాయిలో ఉందో అవగతం అవుతోంది. జీరో కొవిడ్ పాలసీ ఇపుడు పాలకులకు చిక్కులు తెచ్చింది. నిర్బంధ లాక్‌డౌన్ విధానంతో ప్రజల్లో రోగనిరోధకశక్తి తగ్గి కొత్త వ్యాధులు చేరాయి. వీటితోపాటు కరోనా ఉపవేరియంట్లు కూడా సంక్రమించడంతో ఇపుడు చైనాకు కొవిడ్ కట్టడి అనేది అత్యంత కఠినమైన సవాల్‌గా నిలిచింది. పరీక్ష లను కూడా నిలిపివేసి కేవలం ర్యాపిడ్ యాంటిజెన్ లతోనే రోగులను గుర్తించి ఇళ్లనుంచి బైటకు రాకుండా నిర్బంధ కార్యాచరణ అమలు చేస్తుండటంతో ప్రజల నుంచి కూడా నిరసన వెల్లువలా ఎగిసిపడుతోంది. ముచ్చటగా మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్‌కు ఇపుడు ఈ జీరో కొవిడ్‌పాలసీ చేటుతెచ్చిందనే చెప్పాలి. అవసరమైన మందుల ఉత్పత్తి దేశంలో సమృద్ధిగా ఉన్నప్పటికీ ఆ వ్యాక్సిన్లకు వైరస్ కట్టడి కావడంలేదన్న భావన రోగుల్లో అత్యధికంగా వ్యక్తం అవుతోంది. దీనితోపాటు వైరస్‌లు సోకిన రోగులు ఆసుపత్రులకు చేరాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆసుపత్రుల్లో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఎక్కువశాతం కేసులన్నింటినీ హోమ్ క్వారంటైన్‌లోనే కొనసాగిస్తున్నా కొత్తకేసులు చైనా పాలకులను ఇబ్బందులు పెడుతున్నాయి. కొత్తగా షెంజాన్, షాంఘై, చాంగ్‌క్వింగ్ నగరాలు ఏకంగా కరోనా క్లస్టర్లుగానే మారిపోయాయి. గతంలో కేవలం పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా వ్యాపించిన వైరస్ ఇపుడు గ్రామీణ ప్రాంతాలనుసైతం చుట్టేస్తోంది. అన్నిరంగాల్లోను ప్రపంచదేశాలపై పట్టుసాధించే దిశగా ఉన్న చైనా ఇపుడు తమదేశంలోనే వెలుగులోకి వచ్చిన మాయదారి వైరస్‌ను మాత్రం నియంత్రించుకోలేని స్థితిలో ఉంది. ఈ వైరస్ కారణంగానే ప్రపంచ ఆరోగ్యసంస్థతో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తెగతెంపులు చేసుకున్నారు. అంతేకాకుండా ఇచ్చే వార్షిక నిధులను కూడా నిలిపివేసారు. ఆ పరిస్థితుల నుంచి ఇపుడిపుడే కుదురుకుంటున్న ప్రపంచ ఆరోగ్యసంస్థసైతం ఇపుడు చైనాను కట్టడి కార్యాచరణలో తీవ్రస్థాయి హెచ్చరికలు చేయక తప్పడంలేదు. రానురాను ఈ వైరస్ ఉధృతి వచ్చే ఏడాది తొలినాళ్లలో ప్రధాన నగరాలన్నింటికీ విస్తరిస్తుందన్న ఆందోళనలు ఇపుడు చైనా ప్రజానీకంలో వ్యక్తం అవుతున్నాయి. తానుతీసుకున్న గోతిలో తానే పడిన చందంగా ఇపుడు చైనా పరిస్థితి తయారయింది. ఓవైపు ప్రపంచదేశాల నుంచి ప్రత్యేకించి అమెరికా నుంచి ఎదురవుతున్న సవాళ్లు, మరోపక్క కరోనా ఉధృతితో ఆరోగ్యపరంగా ఎదురవుతున్న సవాళ్లు పాలకులను ఊపిరాడకుండా చేస్తున్నాయని చెప్పక తప్పదు. జనాభాలో నంబర్‌వన్‌గా నిలిచిన దేశంలో ఆరోగ్యరంగపరంగా ఇపుడు మహమ్మారి వైరస్‌తో ఎక్కడలేని చిక్కులు ఎదురవుతున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అగ్రరాజ్యాలకు పోటీగా నిలిచిన డ్రాగన్ ఇపుడు వైరస్‌ను కట్టడిచేయడంలో వైఫల్యాలను చవిచూస్తోంది. వ్యాక్సిన్లపరంగా కూడా ఉన్న కొరత ఇపుడు కొత్తకేసుల కట్టడిని సవాల్‌చేస్తోంది. పెరుగుతున్న కేసులను గోప్యంగా ఉంచినంతమాత్రాన వాస్తవాలు మరుగునపడిపోవన్నది చైనా పాలకులు గుర్తించి మొత్తం వ్యవస్థను ప్రక్షాళనచేసి తమవైరస్‌ను తామే కట్టడిచేసుకోని పక్షంలో ప్రపంచ దేశాలకు సైతం ఈ ముప్పు మరింత పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రున్ని పొందినప్పుడు కలుగుతుంది.



ఎస్. రాధాకృష్ణన్

అతిగా జాగ్రత్త పడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.



సిసిల్

# ప్రజావాక్కు



## ప్రజలపై మోపిన భారం మాటేమిటి?

తొంభైఎనిమిది శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్యమంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలు చేయలేదు సరికదా. ప్రజలపైపలురకాల పన్నులు విధించిమోయలేని భారం మోపారు. ఇసుక, మద్యం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్‌ఛార్జీలు, ఇంటి పన్నులతోసహా అన్నీపెంచేశారు. ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాలకంటే చాలాఅధికంగా ఉంది. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. రోడ్ల పరిస్థితి దయనీయం. మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోయాయి. రుణాల ఊబిలో చిక్కుకొని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పాలన అంతా వివాదాస్పద, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో కోర్టుల చుట్టూ తిరగడంతో పుణ్యకాలం అయిపోయింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## గన్నీ బ్యాగ్‌ల కొరత

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభం అయింది. కానీ గన్నీబ్యాగుల కొరతవల్ల ధాన్యంకాంట కోసం వ్యవసాయదారులు రోజుల తరబడి వేచి చూస్తూఉన్నారు. ఇప్పుడే వీని కొరత వుంటేరాబోయే రోజుల్లోసమస్య ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రంలో అక్టోబర్ నెల చివరి వారం నుండి వరి కోతలు మొదలు అయినాయి. పౌర సరఫరా అధికారులు కొనుగోళ్లకి తగ్గట్టుగా గన్నీబ్యాంకులు సిద్ధం చేయడంలో విఫలమైనారు. గత ఖరీఫ్ సీజన్‌లో వీని కొరతకారణంగా ధాన్యం కొనుగోలు ఆలస్యమైంది. ఈసారి సుమారు 70 లక్షలకుపైగా ఎకరాలలో వరి సాగు అయింది. కోటి మెట్రిక్ టన్నులకు అధికంగా ధాన్యం దిగుబడి వస్తుంది అని భావిస్తు ఉన్నారు. ఈ గన్నీ బ్యాగుల సమస్యను అధిగమించడానికి చర్యలుతీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## విద్యార్థులూ తరలిపోతారు?

రాష్ట్రంలో ప్రభుత్వ సభలకు, ముఖ్యమంత్రి పర్యటనలకు, గర్జనలకు బలవంతంగా పాఠశాలలను మూయిస్తున్నారు. మరో వైపు ఉపాధ్యాయులు పాలకుల వ్యాఖ్యలకు నిరంకుశ విధానాలకు మనోవేదనకు లోనవుతున్నారు. మధ్యాహ్నభోజనం నాసిరకం వంటలతో అనారోగ్యం పాలవుతున్నారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు. రానున్న కాలంలో అమ్మఒడి కూడా ఇచ్చే పరిస్థితి లేదు. పరిశ్రమలతోపాటు విద్యార్థులు కూడా ఇతరరాష్ట్రాలకు పోవాల్సిన దుస్థితి తీసుకువచ్చారు మన ఘనాపాటి పాలకులు.

-సి.రామారావు, వరంగల్

## ప్రజాధనం వృధా!

హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటేకోర్టు తీర్పుఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేదన్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృధా అవటంతో ప్రజల సమస్యలకు పరిష్కారంలేకుండాపోతున్నది. ప్రజలుఅసలు కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుంది. కోర్టు తీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది? ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏ మేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావించాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-పి. శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

## ప్రమోషన్లు కల్పించాలి

కొన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రమోషన్ కొరకు ఏళ్లతరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడినది. అన్ని అర్హతలుఉండి ప్రమోషన్ అనేది చాలామందికి అందని ద్రాక్షగా మారింది. చాలా మందిఒకే పోస్టులోనే ఎక్కువ సంవత్సరాలు ఉండిపోతున్నారు. కొద్దిమంది అదే పోస్టులో రిటైర్డ్ కూడా అయిపోతున్నారు. ఇలాంటి ఉద్యోగులను ఎరవేయడానికి, ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి రాగానే మీకు ప్రమోషన్‌లు ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాలు నీటిమూటలు అయిపోతున్నాయి. ప్రమోషన్స్ కోసం ఎదురుచూస్తున్న వారికిప్రమోషన్స్ కల్పిస్తేవారు ఉద్యోగ బాధ్యత నిర్వహించడంలో మరింత ఉత్సాహం చూపుతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్ల రద్దులో భాగంగా రద్దు అయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యి నోటుని మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమేరెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వుబ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపార లావాదేవీల్లో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఈ రెండువేల నోటు కనిపించడం లేదు.

-ఎన్.కొండస్వామి, కర్నూలు

# రైతు స్వావలంబన దిశగా బిఆర్‌ఎస్ ఆవిష్కరణ!

**కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వాలు కూలదోయడం మీద ఉన్నంత ప్రేమ రైతు మీద ఉంటే రైతు రాజ్యాంగా నిర్మితంఅయ్యేది. కార్పొరేట్లను బతికిం చేందుకు కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలు రైతుల ఉసురుతీస్తున్నాయి.ప్రత్యామ్నాయ రాజకీయ సంఘ టనకోసం ఇప్పుడు ఎవరు ఫలవంతంమైన ప్రయత్నాలు చేయగల రో వారికి చరిత్రలో గొప్పస్థానం లభిస్తుంది. ఏ కారణంకోసమైనా, అవసరం కోసమైనా సరే తనంతట తానుగా ఆ ప్రయత్నాలలోకి వస్తున్నా కెసిఆర్, మరొక చారిత్రక పాత్రను నిర్వహించగలుగుతా రా? సంధానకర్త కాగలుగుతారా? అవసరమైతే బిజెపియేతర పార్టీ ల తో తాను స్నేహం చేయడానికి, ఇతరులను ఒప్పించడానికి సిద్ధపడతారా? అంటే అవుననే అనిపిస్తుంది. కెసిఆర్ లక్ష్యం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మాత్రమే ముందున్న కర్తవ్యం.**



డా. సంగని మల్లేశ్వర్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచిన ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అమృత మహోత్సవంలో అధికారం పరమావధిగా ఉన్న మోడీ ప్రభుత్వం ఎప్పుడు అన్వేషించలేదు. 2014 లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని గద్దెనెక్కిన బిజెపి సర్కారు ఉన్న ఆదాయానికి గండి కొట్టేవిధంగా నల్ల చట్టాలు తెచ్చి కార్పొరేట్లకు దోచిపెట్టే పనిలో నిమగ్నం అయింది. రైతుల ఆందోళనకు కారణం అయింది. ఎనిమిది సంవత్సరాలుగా రైతు సమస్యలకు బిజెపి ప్రభుత్వం పరిష్కారం చూపకుండా నడ్డివిరిచే పనికి ఒడిగట్టింది. అందుకే భారత రైతాంగం తిరగబడింది. ఎముకలు కొరికే చలిలో, వృద్ధాప్యాన్ని లెక్క చేయకుండా ఢిల్లీ రోడ్ల మీద తిరుగుబావుటా ఎగరేసి సంవత్సర కాలం పాటు ఎడతెరపి లేకుండా చేసిన రైతాంగ ఉద్యమ పోరులో 750 మందికిపైగా ఉసురుపోసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కలచివేసింది. ముఖ్యంగా అన్నదాతల కన్నీళ్ల పర్యంతం కెసిఆర్ గుండెను కదిలించింది. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకున్నట్టుగానే చనిపోయిన కుటుంబాలను పరామర్శించి కుటుంబానికి మూడు లక్షల రూపాయలు ఇచ్చి అండగా నిలిచారు. దేశ రాజకీయాల్లో ఒక సంచలనాత్మక మార్పుకోసం భారత జాతి స్వప్నానికి కెసిఆర్ అడుగులు వేయడం ముదావహం. రాష్ట్ర ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో 65 లక్షల మందికి రైతుబంధు 57వేల కోట్లకుపైగా సాయం అందించి, అకాలమరణం చెందిన రైతన్న కుటుంబాలు రోడ్డు మీద పడొద్దు అన్న ఏకైక ఉద్దేశంతో రైతుబీమా కల్పించి దండుగ వ్యవసాయాన్ని పండుగ చేయడం వల్ల దిగుబడి భారీగా వచ్చింది. ఒకప్పుడు కరవుతో తల్లడిల్లిన తెలంగాణ పల్లెలు కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా సాగునీరు, 24 గంటల కరెంటుతో పొరుగురాష్ట్రాలకు బియ్యం అందించే పరిస్థితికి ఎదిగిందంటే కెసిఆర్ ముందుచూపు వల్లనే సాధ్యం అయింది. కేంద్రం వడ్లు కొనమని కొరవి పెట్టింది. నాలుగేళ్లకు సరిపడ ఉన్నాయని మొండికేసింది. యాసంగిలో బాయిల్డ్ రైస్ తీసుకోమని వరి వేయకుండా రాదంతం చేసింది. ఆహార సంక్షోభం వల్ల దేశంలో తెలంగాణ నమూనా తెరపైకి వచ్చింది. నాడు వద్దన్న తెలంగాణ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం పడిగాపులు కాస్తుంది. ఉత్తమమైన, గుణాత్మకమైన మార్పు కోసం ఆహార సంక్షోభం లేని, ఉన్నతస్థాయికి చేరుకునే ఆర్థిక ప్రగతికోసం దేశానికి పట్టిన బిజెపి చెదలను వదిలించేందుకు రైతులకు కమ్ముకున్న కారు చీకట్లను తొలగించేందుకు వెలిగించిన



జ్యోతి బిఆర్‌ఎస్ పార్టీ. కార్పొరేట్లకు ప్రభుత్వరంగ సంస్థలను అప్పచెప్పినట్లే వ్యవసాయరంగం కూడా అప్ప చెప్పే విధంగా కేంద్రం అనుసరిస్తున్న విధానం వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు ఉద్యమానికి నాయకత్వం వహించాలని 26 రాష్ట్రాల రైతు సంఘాల నాయకులు ఆహ్వానించడం, రైతు సమస్యలు క్షుణ్ణంగా తెలిసిన కెసిఆర్ అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బిఆర్‌ఎస్ ప్రకటించడం. నల్లా చట్టాలు తెచ్చిన కేంద్ర ప్రభుత్వానికి చుక్కలు చూపెట్టిన రైతు నాయకుడు రాకేశ్ తికాయత్‌తో చేయి కలపడంతో బిజెపి నేతల గుండెల్లో గుబులు రేపింది. చాలా మంది నాయకులకు లేని లక్షణం ఒకటి కెసిఆర్‌లో ఉన్నది. తాను అనుకున్న విజయాలను ముద్దాడడంలో ఆయనకు ఉన్న పెద్ద వ్యసనం దానికి దగ్గ ఆనందం అంతాఇంతా ఉండదు. బిఆర్‌ఎస్ ఆవిష్కరణతో ఎట్లాగో అట్లా ఢిల్లీకి చేరారు. కానీ రైతులకు పెను ప్రమాదాన్ని సృష్టించే బిజెపికి ప్రత్యామ్నాయానికి వ్యూహకర్తగా దేశరాజధాని నడిబొడ్డులో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. రైతుల బతుకు బుగ్గిపాలు చేసే రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చినందుకు మీ వంట గదుల్లోకి రైతుల దుక్కాపు ఉప్పెన సుల్లు తిరుగుతూ చుట్టుముట్టడానికి మీ కంచాల్లో కొచ్చెటీ మెతుకులు తింటున్నప్పుడల్లా ఎప్పుడో ఒకప్పుడు ఆత్మహత్య చేసుకున్న, పొట్టన పెట్టుకున్న ఇదే రైతు సంతతి పిడికిళ్లు బిగించి మీ కోట గోడలను బద్దలు కొట్టే రోజొకటి వస్తుందని శపథం చేశారు. తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపిన స్ఫూర్తితో రైతు స్వావ లంబన దిశగా రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంట్ దేశం అంతా విస్తరించాలని జమ్మిచెట్టు మీద బాణాలు తీశారు. దేశ్ కీ నేత కెసిఆర్‌కు ఎర్రతివాచీ వేసి బ్రహ్మరథం పట్టి, మేటి గాంధీకి అండగానిలుద్దాం. ఎర్రకోటపై గులాబీ జెండా ఎగరేద్దాం. 2001లో టిఆర్‌ఎస్ స్థాపన నుంచి కెసిఆర్ ఉద్యమాన్ని గాంధీజీ బాటలో అహింసా యుతంగా ముందుకు నడిపించాలని సంకల్పించారు. ఇదే రీతిలో ఆయన దీక్ష దివస్‌సందర్భంగా తెలంగాణలో ఉద్రిక్త పరిస్థితి తలెత్తిన కొన్ని సంఘటనలు తప్పఎక్కడ ఉద్యమకారులు అహింసా మార్గాన్ని వీడలేదు. తెలంగాణ స్వప్నం సాకారమైంది. కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వాలు కూలదోయడం మీద ఉన్నంత ప్రేమ రైతు మీద ఉంటే రైతు రాజ్యాంగా నిర్మితంఅయ్యేది. కార్పొరేట్లను బతికించేందుకు కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యవతిరేక విధానాలు రైతుల ఉసురుతీస్తున్నాయి. ప్రత్యామ్నాయ రాజకీయ సంఘటనకోసం ఇప్పుడు ఎవరు ఫలవంతంమైన ప్రయత్నాలు చేయగలరో వారికి చరిత్రలో గొప్పస్థానం లభిస్తుంది. ఏ కారణం కోసమైనా, అవసరం కోసమైనా సరే తనంతట తానుగా ఆ ప్రయత్నాలలోకి వస్తున్నా కెసిఆర్, మరొక చారిత్రక పాత్రను నిర్వహించగలుగుతారా? సంధానకర్త కాగలుగుతారా? అవసరమైతే బిజెపియేతర పార్టీలతో తాను స్నేహం చేయడానికి, ఇతరులను ఒప్పించడానికి సిద్ధపడతారా? అంటే అవుననే అనిపిస్తుంది. కెసిఆర్ లక్ష్యం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మాత్రమే ముందున్న కర్తవ్యం. రైతు కంట్లో మోడీనలుసును, కేంద్రం వైఫల్యాలను బిజెపి కుతంత్రాలను ఎత్తిచూపడానికి తెలంగాణ సింహం బయలుదేరింది. ●

# 'ఉమ్మడి పౌరస్మృతి' ఎదుర్కొంటున్న సవాళ్లు

జయసూర్య

డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాశయం అయిన కుల విభేదాలు, సామాజిక అసమానతలు లేని భారత పౌర సమాజాన్ని రాజ్యాంగ చట్టపరంగా ఆవిష్కరింప చేయగల ఉమ్మడి పౌరస్మృతి, ప్రస్తుతం దేశాధిపత్యంలో వున్న భారతీయ జనతా పార్టీ తెరపైకి తెస్తోంది. కేంద్ర న్యాయ శాఖా మంత్రి కిరణ్‌రిజ్జూ ఇటీవల రాజ్యసభలో సిపిఐ(ఎమ్) అభ్యర్థి జాన్ బ్రిట్టాస్ ప్రశ్నకు సమాధానంగా యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు, రాజ్యాంగంలోని 44 అధికరణ ప్రకారం సాధికారత కలిగివున్నాయని, చట్టాలు చేసుకోవచ్చునని స్వాగతించారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధీనంలో వున్న రాష్ట్రాలు 'యుసిసి', చట్టపరంగా అమలు చేయాలనే ఉద్దేశం వ్యక్తపరుస్తున్న సందర్భంలో కేంద్ర న్యాయ శాఖామంత్రి ప్రకటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. భారతీయ జనతాపార్టీ గతంలోనే ఎన్నికల ప్రణాళికలలో ఉమ్మడి పౌరస్మృతి అమలుకు హామీ ఇచ్చింది. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఈ అంశంపై యిప్పటికే నిపుణుల సంఘాలు నియమించుకొని సన్నాహం ప్రారంభించాయి. కేంద్రమంత్రి కిరణ్‌రిజ్జూ స్పష్టీకరణ, పార్టీనేతలకు మరింత ఉత్సాహం ఇస్తోంది. మన దేశంలో విభిన్న మతాలకు, భిన్నమైన వైయక్తిక (పర్సనల్) చట్టాలున్నాయి. వివాహం, విడాకులు, వారసత్వం, మనోవర్తి చెల్లింపు, దత్తత సంరక్షకత్వం వంటి వ్యక్తిగత వ్యవహారాలలో ప్రతీమతం అనాదిగా కొన్ని ఆచారాలు, సంప్రదాయాలను అనుసరిస్తోంది. మత ప్రభావం బలంగా వున్న మన దేశంలో, ఒక్కసారిగా అన్ని మతాలకు ఒకే పౌరస్మృతిని తీసుకురావడం సాధ్యం కాదు. అందుకే ఉమ్మడి పౌరస్మృతి భవిష్యత్తులో సాధించుకోవడానికి అనుకూలంగా దాన్ని రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో పొందుపరిచారు. వివాహం, విడాకులు, వారసత్వం వంటి వ్యక్తిగత అంశాలలో, ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావడానికి 246(2) రాజ్యాంగ అధికరణ పార్లమెంటు, రాష్ట్రాలకు అధికారం ఇస్తోంది. కానీ దేశంలోని అన్ని మతాలు, వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదిరేవరకు ఆగాలని, 1948-1951 మధ్య డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన 'హిందూకోడ్ బిల్లు'ను జవహర్‌లాల్ నెహ్రూ తొలి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచింది. రాజ్యాంగ శిల్పి, మహోన్నత సమానతా సాధనా సంస్కర్త, నాటి భారత ప్రభుత్వ తొలి న్యాయశాఖా మంత్రి డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ అంశంపై నెహ్రూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా 1951 సెప్టెంబరు 27న రాజీనామా చేసారు. గత 7వ దశాబ్దాలలో, భారతీయ మహిళ సాధికారత సాధించే దిశలో 1955నుండి, ఎన్నో చట్టాలు ప్రవేశించడంతో భారతీయ హిందూ మహిళ జీవన స్వరూపం మారిపోయింది. కానీ దేశంలో నెలకొని వున్న లింగ పరమైన అసమానతలు, తీవ్ర దుర్విచక్షణ తొలగించడానికి ఉమ్మడి పౌరస్మృతి ఆవశ్యకత ప్రభుత్వాలే కాకుండా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేస్తోంది. దేశ పౌరులందరికీ సమాన హక్కులు ప్రసాదించే ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం, ఒకే చట్టం నినాదంతో పరిణత రీతిలో చొరవ ప్రారంభించింది. దేశంలో గోవా, డమన్ డీవ్ ప్రాంతాలలో మాత్రమే ఉమ్మడి పౌరస్మృతి అమలులో ఉంది. ఏకాభిప్రాయంతో ఉమ్మడి పౌరస్మృతి సాధించడం మత జీవన వ్యవస్థలు పాతుకొని వున్న దేశంలో, అంత తేలికగా సాధ్యం కాదు. మతపరమైన విలువలకు, రాజ్యాంగ పరమైన చట్టాలకు ఘర్షణ సామాజిక అనైక్యతకు, అరాచకత్వానికి దారి తీస్తుంది. భిన్నవర్గాల మధ్య చిచ్చు రగిలించే అవాంఛనీయ పరిణామాలు తలఎత్తకుండా ఏ ప్రభుత్వమైనా జాగరూకతగా వ్యవహరించవలసినదే. ఉమ్మడి పౌరస్మృతి అంశంమీద రాజ్యాంగ పరిషత్‌లో 1948 నాటి వైఫల్యం మనకు కొట్టొచ్చినట్టు ఒక అనుభవాన్ని నాడు అందించింది. అందుకే ఇప్పటికీ డోలాయమాన స్థితి కొనసాగుతోంది. మన దేశాన్ని సుదీర్ఘ కాలం గుప్పెట్లో పెట్టుకొన్న బ్రిటిష్ ప్రభుత్వం విభజించి పాలించే కుతంత్రంతో వ్యవహరించింది. హిందూ, ముస్లిమ్, సిఖ్, క్రైస్తవ, పార్శీ అన్ని మతాలకు చెందినవారు స్వాతంత్ర్య పోరాటంలో స్వచ్ఛందంగా త్యాగాలు చేసారు. ఉరికంబాలు ఎక్కారు. తుపాకి కాల్పులకు గురి అయ్యారు. ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా పోరాడారు. అఖండ భారతావని ఒకే తాటిపై, సంఘటితంగా ఉద్యమ పోరాటాలకు ఊపిరి అందించింది. అఖండ భారతదేశంలో మత సామరస్యం, సిద్ధాంతాల వైరుధ్యాలున్నా స్వాతంత్ర్య సాధనా లక్ష్యంగా అడుగులు వేసింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్, సారధ్యం వహించిన ఆజాద్ హింద్ ఫౌజ్ స్వాతంత్ర్య సమరమే దానికి నిదర్శనం. మత సంబంధిత అంశాలలో బ్రిటిష్ ప్రభుత్వ జోక్యాన్ని భారతీయ మేధావివర్గం తీవ్రంగా వ్యతిరేకించడం బ్రిటిష్ ప్రభుత్వానికి కంటకమైంది. అఖండ భారత్‌ను ఇండియా, పాకిస్థాన్‌ల మత ప్రాతిపదిక విభజన తర్వాత బ్రిటిష్ ప్రభుత్వ పుణ్యమా అని, మత విశ్వాసం, మౌఢ్యమై మత ద్వేషం తలఎత్తింది. స్వాతంత్ర్యానంతరం, భారత జాతీయ కాంగ్రెస్, డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగపరిషత్ డ్రాఫ్ట్ కమిటీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినా, ఇండియన్ యూనియన్ ప్రప్రథమ మంత్రి వర్గంలో న్యాయశాఖామంత్రిగా బాధ్యత అప్పగించినా 'ఉమ్మడి పౌరస్మృతి' అంధకార బంధురం చేయవలసిన వచ్చింది. 175 సంవత్సరాల నుండి బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోని మతపరమైన వ్యక్తిగత(పర్సనల్ చట్టాలు) చట్టాల దృష్టి మనకెందుకని నాటి భారత జాతీయ కాంగ్రెస్, దశాబ్దాల తరబడి స్వతంత్ర భారతావనిని నడిపించింది. ప్రస్తుత దేశాధికార బాధ్యతలో వున్న భారతీయ జనతాపార్టీ ఉమ్మడి పౌరస్మృతి సవాళ్లు ఎదుర్కొనే సన్నాహంలోని, పరిణామాలను వేచి చూడవలసినదే. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్ట్)

# ఉపకారవేతనాల రద్దుతో విద్యకు దూరం!

జటావత్ హనుము

పిజి పూర్తి చేసి ఎం.ఫిల్, పిహెచ్‌డి ప్రవేశాలు పొందిన మైనార్టీ అభ్యర్థులకు ఆర్థికవెసులుబాటు లేకపోవడం వల్ల పై చదువులు చదివే వారికి నిరోధకంగా మారింది. అల్పసంఖ్యాక వర్గాల వారిని ఈ వెనుకబాటుతనం మరింతగా బాధిస్తుంది. ఈ ఆటంకాన్ని తొలగించడానికి 2009లో అప్పటి యుపిఏ ప్రభుత్వం మౌలానా ఆజాద్ జాతీయ ఫెలోషిప్ పేరిట ప్రత్యేక ఉపకారవేతనాలు ప్రవేశపెట్టింది. వీటివల్ల లబ్ధి పొందుతున్నవారు ఇతర ఉపకారవేతనాలు కూడా అందుకుంటున్నారన్న నెపంతో మోడీ ప్రభుత్వం వీటిని ఈ మధ్య రద్దు చేసింది. తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా ఆజాద్ ముస్లిం కావడం, మతపరమైన అల్పసంఖ్యాక వర్గాలలో సహజంగా ముస్లింలు అధికంగా ఉంటారు. దేశ జనాభాలో 14.2 శాతం మంది ఉన్నముస్లింల్లో కళాశాల్లో, విశ్వవిద్యాలయాల్లో చేరే ముస్లిం విద్యార్థులు మాత్రం కేవలం 5.5 శాతం ఉన్నారు. దేశ జనాభాలో 16.5 శాతం ఉన్న షెడ్యూల్డ్ కులాలవారిలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నవారు 14.7 శాతం ఉన్నారు. ఉన్నత విద్యకు సంబంధించి షెడ్యూల్డ్ తెగల వారి పరిస్థితి కూడా మెరుగ్గానే ఉంది. 2019లో ఉన్నత విద్య గురించి నిర్వహించిన సర్వేలో ఈ పరిస్థితి వెల్లడైంది. ఈ ప్రయోజనం పొందే వారిలో ముస్లింలే ఎక్కువగా ఉండడానికి కారణం ఇతర అల్పసంఖ్యాకక వర్గాలవారితో పోలిస్తే ముస్లింలు అధిక సంఖ్యాకులు కావడమే. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2018-19లో మౌలానా ఆజాద్ పేరిట నెలకొల్పిన ఉపకార వేతనాల్లో వెయ్యి మంది వీటిని వినియోగించుకుంటే అందులో 733 మంది ముస్లింలే కావడం సహజంగానే మోడీ సర్కారుకు అభ్యంతరకరమై ఉండొచ్చు. ఈ ఉపకార వేతనాలను రద్దు చేసినందుకు విద్యాసంస్థల లోపల, వెలుపల తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ నిర్ణయం అల్పసంఖ్యాక వర్గాల, ముఖ్యంగా ముస్లింల విద్యావకాశాలను దెబ్బతీయడానికేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పనిగట్టుకుని బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని నిర్ధారణకు రావడానికి ప్రత్యేక పరిశోధన అవసరం. గత 12వ తేదీన వందలాది మంది విద్యార్థులు ఢిల్లీలో విద్యాశాఖ ఎదుట నిరసన ప్రదర్శనలుచేశారు. పోలీసులు నిరసనను అనుమతించకుండా వారందరినీ పోలీసు వాహనాలలోకి ఎక్కించి దగ్గరలో ఉన్న పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి కొన్ని గంటల తర్వాత వదిలేశారు. ఈ ఉపకార వేతనాల రద్దు అంశాన్ని రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గఢీ, బహుజన సమాజ్ పార్టీకి చెందిన డానీష్ ఆలీ, మజ్లిస్‌కు చెందినఇంతియాస్ జలీల్ లేవనెత్తారు. అల్పసంఖ్యాక వర్గాలవారి వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి 2005లో అప్పటి యూపిఏ ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన రాజిందర్ సచార్ కమిటీ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2006లో సమర్పించిన నివేదికలో ముస్లింలు, సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఇతర మతాలవారితో పోలిస్తే బాగా వెనుకబడి ఉన్నారని తేలింది.



కొందరు ముస్లింల పరిస్థితి దళితుల కన్నా హీనంగా ఉందని సచార్ కమిటీ పేర్కొంది. 2001 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో 20 ఏళ్లకు పైబడిన వారిలో ఏడు శాతం ఉన్నత విద్యఅభ్యసిస్తూ ఉంటే ముస్లింలలో మాత్రం ఇది కేవలం నాలుగు శాతం మాత్రమే ఉందని సచార్‌కమిటీ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. అవకాశాలు తక్కువగా ఉన్న ఇతరవర్గాల వారితో పోల్చి చూసినా ముస్లింల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని సచార్ కమిటీ తెలియచేసింది. ఆ కమిటీ సిఫార్సు పర్యవసానంగానే మౌలానా ఆజాద్ జాతీయ ఉపకారవేతనాల పథకం అమలులోకి వచ్చింది. ఇది ముస్లింలకేకాక అల్పసంఖ్యాక మతాల వారందరికీ వర్తిస్తుంది. విద్యార్థులు ఒకటి కన్నా ఎక్కువ ఉపకార వేతనాలు అందుకుంటున్నందువల్ల మౌలానా ఆజాద్ ఉపకార వేతనపథకాన్ని రద్దు చేస్తున్నామని గత ఎనిమిదవ తేదీన అల్పసంఖ్యాక వ్యవహారాల శాఖమంత్రి స్మృతి ఇరానీ ప్రకటించారు. విద్యార్థులకు వివిధ పథకాల కింద ప్రయోజనం పొందే అవకాశం ఉన్నా ఒక ఉపకార వేతనం మాత్రమే అందిస్తున్నారు. మౌలానాఆజాద్ ఉపకార వేతన పథకాన్ని ఎక్కువగా వినియోగించుకుంటున్నది పి.హెచ్.డి పరిశోధక విద్యార్థులే. పరిశోధక విద్యార్థులకు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ పథకాన్నీ వినియోగించుకునే అవకాశం ఉంది. అయితే ఇది ప్రతిభ ఉన్నవారికే వర్తిస్తుంది. ఈ పథకం రద్దు చేశారు గనుక ఇతర మైనార్టీ వర్గాల వారు పరిశోధనలు కొనసాగించే అవకాశం మందగిస్తుంది. ఈ పథకం ఆసరాగానే అనేక మంది పరిశోధనలు చేయగలిగారు. పరిశోధన మీద ఆసక్తి ఉన్నవారికి ఉపకారవేతనాలు అందితే ఉద్యోగ అవకాశాలను కూడా వదులుకుని ఉన్నత విద్య కొనసాగించగలుగుతారు. ఆ అవకాశం లేకపోతే ఉన్నతవిద్య ఆర్థిక స్తోమత ఉన్నవారికే పరిమితం అవుతుంది. మౌలానా ఆజాద్ పథకం రద్దు చేయకముందు కూడా ఈ పథకం కింద విశ్వవిద్యాలయాల నిధుల సంఘం దరఖాస్తులు ఆహ్వానించడాన్ని మందగింపు చేసింది. ఈ పథకం కింద ఆఖరుసారి దరఖాస్తులు ఆహ్వానించింది. 2018లోనే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారా అని 2020 మార్చిలో లోక్‌సభలో ప్రశ్న అడిగితే అప్పటి మైనారిటీ వ్యవహారాలశాఖ మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ దీనికోసం మార్గదర్శకాలు ఖరారు చేస్తున్నాం అని చెప్పి దరఖాస్తులు ఆహ్వానించడం లేదన్నవాస్తవం చెప్పకుండా తప్పించుకున్నారు. మార్గదర్శకాలంటే మౌలానా ఆజాద్ ఉపకార వేతనాల పథకాన్ని రద్దు చేయడమని ఇప్పుడు రుజువైంది. కచ్చితమైన ముస్లిం వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్న మోడీ సర్కారు ఇప్పుడు ఆ వర్గంపై మరో రకంగా దెబ్బతీసింది. ముస్లింల మీద దాడులకు తోడు ఇప్పుడు పరోక్షంగా కూడా దాడులకు దిగారు. జాతి నిర్మాణం, జాతీయ భద్రత, పేర పౌరసత్వ సవరణ చట్టం లాంటివాటి ద్వారా ఇదివరకే ముస్లింలను అణగదొక్కడం కొనసాగుతూనే ఉంది. విద్యారంగంలో ముఖ్యంగా ఉన్నత విద్యారంగంలో అనేక కారణాలవల్ల ముస్లింలు ఇప్పటికే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారికన్నా ఎక్కువగా వెనుకబడిపోయారు. అలాంటప్పుడు ఉన్న పథకాలను కూడా రద్దు చేస్తుంటే ముస్లిం వెనుకబాటుతనం మరింత పెరగక తప్పదు. కేవలం 2.76 శాతం మంది ముస్లింలే ఉన్నత విద్య అభ్యసించగలుగుతున్నారు. ఇప్పటికే పరాయివారుగా మారిపోయిన ముస్లింలను మిగతాసమాజానికి మరింత దూరంచేసే కుట్ర జరగడం దురదృష్టకరం. ఇకనైనా మైనారిటీల స్థితిగతులను అర్థం చేసుకొని పరిశోధన ఫెలోషిప్‌ను పునరుద్ధరించాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి -1

### దేశంలో మొత్తం బాధితులు 4,46,77,106

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,106కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,989 మంది కోలుకోగా 3424మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,693కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,479కి చేరగా,79,87,928మంది వరకు కోలుకున్నారు.1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 68,27,987కి చేరింది.అందులో 67,55,029మంది కోలుకున్నారు.71,548మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,776కి చేరింది.అందులో 40,30,228మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,348కి చేరింది.అందులో 35,56,256 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## కొవిడ్ కట్టడికి దేశంలోని అన్ని ఆరోగ్యకేంద్రాల్లో మాక్‌డ్రిల్

### రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

**న్యూఢిల్లీ:** చైనాతోపాటు పలు దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఒవేళ భారత్‌లోనూ కేసుల సంఖ్య పెరిగితే, వైరస్ వ్యాప్తిని ఎలా అడ్డుకోవాలో తెలియజేసేలా దేశంలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్‌భూషణ్ లేఖలు పంపారు. ఆస్పత్రుల్లో పడకలు, ఆక్సిజన్ లభ్యత, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం, తదితర అంశాలపై మంగళవారం మాక్‌డ్రిల్ నిర్వహించాలని లేఖలో తెలిపారు. ముఖ్యంగా ఐసియు పడకలు, వెంటిలేటర్ పడకలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సమాయత్తమవ్వాలని లేఖలో పేర్కొన్నారు. కొవిడ్ రెండోదశ వ్యాప్తి భారత్‌పై తీవ్ర ప్రభావం చూపిన విషయం గమనార్హం. ఆ సమయంలో మెడికల్ ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో ప్రాణ వాయు సిలిండర్లకోసం బారులుతీరిన దృశ్యాలు ఆందోళన కలిగించాయి. మరోవైపు ఆస్పత్రుల్లో పడకలు తగినన్ని లేకపోవడంతో ఆరుబయటే వైద్యంఅందించిన ఘటనలూ జరిగాయి. ఆ అనుభవాల నేపథ్యం లోనే ఈసారి కేంద్రం ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తోంది. వైరస్‌వ్యాప్తికి అడ్డుకట్టవేయడం కోసం ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్రాలకు గుర్తు చేస్తోంది. నర్సులు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లను కూడా మాక్‌డ్రిల్‌లో భాగస్వాములను చేయాలని కేంద్రం సూచించింది. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు పెంచాలని తెలిపింది. అటు కేంద్రం కూడా విదేశీ ప్రయాణీకుల ద్వారా కొత్త వేరియంట్లు దేశంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. చైనా, జపాన్, దక్షిణకొరియా, హాంకాంగ్, థాయ్ లాండ్‌లాంటి దేశాలనుంచి భారత్‌కు వచ్చే ప్రయాణీకులకు విమానాశ్రయాల వద్దే ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు తప్పనిసరి చేసింది.

### ఛత్రపతి శివాజీని అవమానపరిచిన గవర్నర్‌పై

## దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలి

### రాజ్యసభ ఎంపి సంజయ్ రౌత్ డిమాండ్

**పుణె, డిసెంబరు 25:** ఛత్రపతి శివాజీని అవమానపరిచినందుకు మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారిపై దర్యాప్తునకు ఎందుకు సిట్‌ను ఏర్పాటు చేయలేదో తెలపాల్సిందిగా శివసేన (యుబిటి) నేత, రాజ్యసభ ఎంపి సంజయ్‌రౌత్ ఆదివారం డిమాండ్ చేశారు. శివాజీ మహారాజ్‌ను రాష్ట్ర గవర్నర్ అవమానపరచడం, మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదం, నాగ్‌పూర్ భూకుంభకోణం కేసుతో ముఖ్యమంత్రికి సంబంధం ఉందన్న ఆరోపణలపై ప్రతిపక్షం లేవనెత్తుతున్న కీలక అంశాలపై నుంచి దృష్టి మరల్చేందుకే దిశాసాలియన్ (దివంగత నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ మాజీ టాలెంట్ మేనేజర్) మృతిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)తో దర్యాప్తునకు ఏక్‌నాథ్‌షిండే-దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం ఆదేశించిందని రౌత్ అన్నారు. ఇటువంటి దురుద్దేశపూర్వకంగా రాజకీయాలు చేసిన చరిత్ర గత ప్రభుత్వానికి లేదని ఎంపి సంజయ్‌రౌత్ వ్యాఖ్యానించారు. దిశాసాలియన్ హత్య కేసులో శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరే పేరును ఇరికించడంతో ఉద్దేశమేమిటని ఆయన ప్రశ్నించారు. ఆ హత్య కేసులో ఆదిత్య థాకరేకు ఎటువంటి సంబంధం లేనప్పటికీ ఇప్పుడే ఈ అంశాన్ని ఎందుకు లేవనెత్తుతున్నారని ఆయన అన్నారు. మరోవైపు.. సరిహద్దు వివాదంపై కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు ఆమోదించగా మహారాష్ట్ర నాయకులకు వ్యతిరేకంగా అభ్యంతరకర భాషను వాడుతున్నారు. ఒకవైపు ఇదంతా జరుగుతుంటే మన ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం మాత్రం దిశాసాలియన్ కేసు వంటి అప్రాధాన్యమైన అంశాలను తెరపైకి తీసుకొస్తున్నారు. ఛత్రపతి శివాజీని అవమానపరిచిన గవర్నర్‌కు వ్యతిరేకంగా దర్యాప్తు జరిపించేందుకు సిట్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా తాను కోరుతున్నానని, ఆ పనిని వారెందుకు చేయలేకపోతున్నారని ఎంపి సంజయ్‌రౌత్ ప్రశ్నించారు. ఇటీవల ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ గురించి గవర్నర్ కోష్యారీ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. మహారాష్ట్రలో ఓ దేవుడిలా గౌరవించే మరాఠా వీరోచితరాజు ఛత్రపతి శివాజీ ఆలోచనలు, ఆశయాలు ప్రస్తుత సమాజానికి పనికిరావని, అవి పాతబడిన సిద్ధాంతాలని గవర్నర్ చేసిన ప్రకటనను విపక్షాలు తప్పుబట్టాయి. అలాగే 2015లో ఆత్మహత్యకు పాల్పడిన థానే బిల్డర్ సూరజ్ పర్మార్‌కు చెందిన డైరీలోని అంశాలపై దర్యాప్తు చేపట్టేందుకు అధికార పార్టీ ప్రభుత్వం తప్పకుండా సిట్‌ను ఏర్పాటు చేయాలని సంజయ్‌రౌత్ డిమాండ్ చేశారు. పర్మార్ డైరీలో ఉన్న సంకేత భాషలోని పేర్లు ఎవరివో తమకు తెలుసని, దానిపై ప్రభుత్వం ఎందుకు సిట్ ఏర్పాటు చేయడంలేదని ఆయన అన్నారు.



## జడ్జిల పదవీవిరమణ వయసు పెంపుపై ప్యానెల్‌ముందుకు న్యాయశాఖ నివేదిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో పనిచేస్తున్న న్యాయమూర్తుల పదవీవిరమణ వయసును పెంచడం వల్ల పనితీరు సక్రమంగాలేని న్యాయమూర్తుల సర్వీసును కూడా పొడిగించినట్లవుతుందని దీనివల్ల ఇతర ప్రభుత్వ ఉద్యోగులపైనా ప్రభావం పడుతుందని, ఇదేవిధమైన డిమాండ్లు ఎదురవుతాయని న్యాయశాఖ పార్లమెంటరీ ప్యానెల్‌కు నివేదించింది. అత్యున్నతస్థాయి న్యాయవ్యవస్థలో జడ్జిల పదవీవిరమణ వయసును పొడిగించడం అనేది పారదర్శకంగాను, బాధ్యతా యుతంగాను ఉండాలని, ఉన్నతస్థాయి వ్యవస్థలో నియామకాల్లోకూడా పారదర్శకత ఉండాలనిసూచించారు. గడచిన జులైనెలలో న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు పార్లమెంటులో మాట్లాడుతూ న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. బీహార్ మాజీ డిప్యూటీసిఎం, రాజ్యసభ సభ్యుడు సుశీల్ మోదీ అధ్యక్షతన ఉన్న పార్లమెంటరీప్యానెల్‌ముందు న్యాయశాఖ ఇందుకు సంబంధించి ఒక నివేదికను అందచేసింది. అలాగే న్యాయశాఖ కూడా ప్యానెల్‌కు నివేదిక ఇచ్చింది. న్యాయవ్యవస్థ ప్రక్రియలు, సంస్కరణలు, హైకోర్టు,సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు పెంపు ఇతరత్రా అన్ని అంశాలతోకూడిన నివేదికను ఇచ్చింది. కొన్ని అనర్హమైన కేసులకు కూడా ఈ పదవీవిరమణ వయసు వర్తిస్తుందని, పనితీరు సక్రమంగా లేని, అనుకున్నస్థాయిలో పనితీరు లేనివారికి సైతం ఈ పదవీవిరమణ పెంపు వర్తిస్తుందని దీనివల్ల వ్యవస్థపై ప్రభావం పడుతుందని వివరించింది. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇదే డిమాండ్‌తో ముందుకు వస్తారని ఆందోళన వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థలో పెండింగ్‌కేసులను తగ్గించడం, పారదర్శకత పెంచిన విధానం ఆధారంగానే రిటైర్‌మెంట్ వయసును పొడిగించాలని సూచించింది. అంతేకాకుండా జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో ఉన్న ఖాళీలను భర్తీచేయడంద్వారా కేసులపెండెన్సీని తగ్గించి పారదర్శకతను పెంపొందించిన తర్వాతనే పదవీవరమణవయసు పెంపును పరిశీలించాలని న్యాయశాఖ తన నివేదికలో వివరించింది. న్యాయమూర్తుల పదవీవయసు పెంపు ప్రతిపాదనలు అనేవి జలపాతం లాంటివని, కేంద్ర, రాష్ట్రాలు, ప్రభుత్వరంగసంస్థలు, కమిషన్లు ఇతర సంస్థల ఉద్యోగులుసైతం ఇదే డిమాండ్ లేవదీస్తారని, అందువల్ల సమగ్ర పరిశీలన తర్వాతనే ఈ అంశం నిర్ణయించాల్సి ఉంటుందని న్యాయశాఖ చెప్పింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 65 ఏళ్లు, న్యాయమూర్తులు 25 హైకోర్టుల్లో పనిచేస్తున్న జడ్జిల పదవీవిరమణ వయసు 62 సంవత్సరాలుగా ఉంది. రాజ్యాంగంలోని 114వ సవరణబిల్లును 2010లో పార్ల మెంటులో ప్రవేశపెట్టి రిటైర్‌మెంట్ వయసు హైకోర్టు న్యాయమూర్తులకు 65 ఏళ్లుగా ప్రతిపాదించారు. అయితే పార్లమెంటులో చర్చకు రాకపోవడంతో 15వ లోక్ సభలోనే ఆ బిల్లు మురిగి పోయింది.



## రాముడినుంచి సీతను వేరుచేసిన బిజెపి

### జైశ్రీరాం నినాదంపై రాజస్థాన్ సిఎం గెహ్లాట్ ఎద్దేవా



**జైపూర్, డిసెంబరు 25:** భారతీయ జనతాపార్టీ జైశ్రీరామ్‌నినాదంతో రాముడి నుంచి సీతను వేరుచేసిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ ఎద్దేవా చేసారు. రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర సందర్భంగా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు చేసిన జైసియారామ్ నినాదాలను ఆయన గుర్తుచేసారు. జైసియారామ్‌బోలో అని మాత్రమే నినాదాలు చేస్తున్నారని, ఎప్పుడైతే వారు జైసియారమ్ అని అన్నారో ప్రజలనుంచి స్పందన వచ్చిందని, వారు పురాణాల్లోని సీతను రాముడినుంచి వేరుచేసారని విమర్శించారు. దీన్నిబట్టి ప్రజలకు కూడా బిజెపి విభజన రాజకీయాలు ఏమిటో అర్థం అయిందని గెహ్లోత్ అన్నారు. జైశ్రీరామ్‌నినాదంచేస్తూ బిజెపి ప్రజలను రెచ్చగొడుతూ భయాన్ని కూడా కలిగిస్తోందన్నారు. రాహుల్‌గాంధీ మహాత్మాగాంధీ సిద్ధాంతాలు ఆలోచనలను అనుసరిస్తారని, ఆయన భయాన్ని ప్రేమతోనే జయిస్తారని అన్నారు. ఆదివారం జైపూర్‌లో 108 అంబులెన్స్ సేవలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మొత్తం 167కొత్త అంబులెన్స్‌లను ఆయన ప్రారంభించారు. వైద్య ఆరోగ్యమంత్రి పరసాది లాల్ మీనా జలవనరులమంత్రి డా. మహేష్‌జోషి, సాంకేతికవిద్యాశాఖమంత్రి డా.సుభాష్ గార్గ్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.రాహుల్ తన జోడో యాత్ర ద్వారా ప్రజల్లో ప్రేమ, అభిమానం, శాంతిసామ రస్యాలు, సోదరభావాన్ని వ్యాప్తిచేస్తున్నారని అన్నారు. అయితే బిజెపికులం, మతం ఆధారంగా ఎన్నికల్లో గెలిచిందని పార్టీలతోపాటు ప్రజలకు కూడా అర్థం అయిందని అన్నారు. బిజెపి ఆరఎస్ఎస్‌లు హిందూత్వానికి తామే జ్యోతిప్రకాశకులమని చెపుతారని ఇతరులు ఆపేర్లకు అంతగా ఇష్టపడరని ఆయన అన్నారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యపథకం కంటే రాజస్థాన్‌లోని చిరంజీవి ఆరోగ్యస్కీం ఎంతోమెరుగ్గా ఉందన్నారు. సోషియో ఎకనమిక్ సర్వేలో కవర్ అయినవారికి మాత్రమే ఆయుష్మాన్ భారత్ వర్తిస్తుందని, రాజస్థాన్ చిరంజీవి యోజన అన్నివర్గాలకు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఈస్కీంను ప్రైవేటు ఆసుపత్రులకు కూడా వర్తింప చేస్తోందని గెహ్లోత్ అన్నారు.

## జైలులో సత్యేందర్‌జైన్‌ను కలిసేందుకు అనుమతి నో

### సెల్‌లో కుర్చీటేబుల్‌కూడా తొలగించిన జైలు అధికారులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టు అయి ప్రస్తుతం ఢిల్లీ జైలులో ఉన్న ఆప్ మంత్రి సత్యేందర్‌జైన్‌కు గడచిన 15 రోజులనుంచి సందర్శకులను అనుమతించడంలేదు. ఆయన సెల్‌లో ఉన్న టేబుల్,కకుర్చీ వంటివికూడా తొలగించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా నియమించిన కమిటీ అందచేసిన నివేదిక సిఫారసుల ప్రకారం జైలు అధికారులు చర్యలు తీసుకున్నారు. జైన్ ఉంటున్న సెల్‌లో సపర్యలు చేయించుకుంటున్న సిసిటివి విడియోలు లీక్‌కావడం, సందర్శకులను బయటినుంచి ఆయన్ను కలిసేందుకు అనుమతించడం వంటివి జరు గుతున్నట్లు కమిటీ వెల్లడించింది. అప్పటి జైలు అధిపతితో కుమ్మక్కు కావడం వల్లనే ఇదంతా జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. ఆనాటిజైలు అధిపతి సందీప్‌గోయల్‌పై క్రమశిక్షణ చర్యలుచేపట్టాలని, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. సత్యేందర్‌జైన్‌కు జైలులో విఐపి సపర్యలు అందడంపై కమిటీ అభ్యంతరం వ్యక్తంచేసింది. సత్యేందర్‌జైన్‌కు సంబంధించిన విడియోలను పదేపదే లీక్‌చేయడం ఒక కుట్ర అని ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపరంగా బిజెపికి ఎంతో లాభిస్తుందని ఇలా కుట్రలుచేసారని ఆప్ ఆరోపించింది. ఈ విడియోలుఅన్నీ ఫిజియోథెరపీ, ఇంట్లో తయారుచేసిన భోనం వంటివి డాక్టర్లు, కోర్టులు కూడా క్లియర్‌చేసాయని ఆప్ వెల్లడించింది. తన పార్టీకి ఎన్నికల్లో అప్రతిష్ట తీసుకురావాలన్న లక్ష్యంతోనే ఈ విడియోలు లీక్‌చేసారని ఆప్ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌సైతం పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంత్రిగాఉన్న సత్యేందర్‌జైన్‌ను అరెస్టుచేసింది. నాలుగుకంపెనీల ద్వారా సొమ్మును లాండరింగ్ చేసినట్లు ఇడి అభియోగాలు నమోదు చేసింది.

## ఐఎన్‌టియుసి వర్గపోరుపై హైకమాండ్ ఫోకస్

### ఐదుగురుసభ్యులతో ప్యానెల్ నియామకం

### ఫిబ్రవరిలో మూడురోజులు ఐఎన్‌టియుసి ప్లీనరీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఇపుడు సంస్థాగత అనుబంధ విభాగాలపై ఫోకస్ పెట్టింది. పార్టీ కార్మిక విభాగం ఐఎన్‌టియుసిపై ఎక్కువ దృష్టిసారించింది. ప్రత్యేకించి ప్రస్తుత అధ్యక్షుడు సంజీవరెడ్డి, జార్ఖండ్ మాజీ ఎంపి సిఎస్‌దూబె వర్గాలమధ్య నడుస్తున్న కోల్డ్‌వార్‌పై నిఘా పెంచింది. ఐఎన్‌టియుసి కోసమే కాంగ్రెస్ హైకమాండ్ తారిక్ అన్వర్ అధ్యక్షతన ఐదుగురుసభ్యుల కమిటీని నియమించింది. ఉత్తరాఖండ్ మాజీ సిఎం హరీష్‌రావత్; ఎంపిలు కె మురళీధరన్, రాజమణి పటేల్, మాజీ ఎంపి ఉదిత్‌రాజ్‌లు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, సీనియర్‌నేత దిగ్విజయ్‌సింగ్‌లు మాజీ అధ్య క్షురాలు సోనియాగాంధీకి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈనిర్ణయం తీసుకు న్నట్లు పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. అంతే కాకుండా ఐఎన్‌టియుపిలో సంజీవరెడ్డి, మాజీ ఎంపి సిఎస్‌దూబేల మధ్య నడుస్తున్న ముఠాపోరును కూడా పరిశీలించింది. సభ్యత్వరికార్డులు పరిశీలిం చడం, ఈ రెండు వర్గాలపరిధిలో ఎన్ని సంఘాలు అనుబంధంగా వచ్చాయన్నది పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎఐసిసి ఇప్పటివరకూ సంజీ వరెడ్డి నాయకత్వంలోని ఐఎన్‌టియుసినే గుర్తించిందని వేణుగోపాల్ వివరించారు. ఇప్పటివరకూ ఐఎన్‌టియుసివ్యవహారాలపై ఈకమిటీ దృష్టిపె డుతుందని,



అధ్యయన నివేదికను అధ్యక్షుడికి అందచేస్తుందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అయినా రెండు వర్గాలమధ్య విభేదాలను పరిష్కరించుకోవాలని ఒకరిపై ఒకరు నమోదు చేసుకున్న కేసులు విత్‌డ్రాచేసుకోవాలని వేణుగోపాల్ సూచించారు. అలాగే ఐఎన్ టియుసి నాయకత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఇందుకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 22,23,24 తేదీల్లో ఐఎన్‌టియుపి ప్లీనరీ నిర్వ హించనున్నారు. రాష్ట్రస్థాయిలో ఇందుకు సంబంధించి సదస్సులు నిర్వహిస్తున్నారు. కేరళరాష్ట్ర కన్వెన్షన్ ఇడుక్కిలోని తెక్కడిలో ఈనెల 21,22 తేదీల్లో నిర్వహించారు. జాతీయ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్ ఈసద స్సులోనే ఐఎన్‌టియుసి విబాగాన్ని ఎఐసిసి పట్టించుకోవడంలేదని తారిక్ అన్వర్‌దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం కేంద్రంలోనడుస్తున్న ప్రభుత్వమే కొనసాగితే ఇక ప్రభుత్వరంగంలో ఒక్కపరిశ్రమకూడా నిలవదని చంద్రశేఖర్ ఆరోపించారు. కేవలం ఐఎన్‌టియుసి ఒక్కటేకాదు దేశంమొత్తం ఉద్యోగులు కార్మికులుసైతం దృష్టిసారించాలని ఆయన సూచించారు. నాలుగకోట్లమంది కార్యకర్తలున్న అతిపెద్దట్రేడ్‌యూనియన్ ఐఎన్‌టియుసి అని ఈదేశ సార్వభౌమత్వం, రాజ్యాంగపరిరక్షణకు కీలకపాత్రపోషించేసత్తా ఉందని ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు.

## 26యేళ్లకే 21 పెళ్లిళ్లు: తమిళనాడులో నిత్యపెళ్లికొడుకు అరెస్టు

**చెన్నై:** పట్టుమని 30 ఏళ్లుకూడా నిండని ఒక యువకుడు 21 పెళ్లిళ్లు ఒకరికి తెలియకుండా ఒకరిని చేసుకుని చివరకు కటకటాల పాలయ్యాడు. కేవం 26 ఏళ్లవయసులోనే ఈ రికార్డుసాధించినట్లు గర్వపడుతున్న ఈడిని తమిళనాడుపోలీసులు కటకటాల వెనక్కినెట్టారు. తంజావూర్‌జిల్లా రామనపూడికి చెందిన కార్తీక్‌రాజా మార్చినెలలో రాణి అనే యువతిని పెళ్లిచేసుకున్నాడు. కట్నం కింద ఐదెకరాల భూమి, బంగారంతోపాటు లక్షన్నర నగదు కార్తీక్‌కు ఇచ్చారు. ఇచ్చిన కట్నం మొత్తం తీసుకుని కార్తీక్ జంప్ అయ్యాడు. దీనితో భార్య రాణిపోలీసులకు ఫిర్యాదుచేసింది. రంగంలోకి దిగిన పోలీసులు కార్తీక్‌ను గాలించి పట్టుకుని విచారించిన పోలీసులు విస్తుపోయారు. కార్తీక్‌రాజాకు రాణితోసహా ఇప్పటివరకూ 21 పెళ్లిళ్లు జరిగినట్లు వెల్లడి అయింది. విలాసజీవితానికి అలవాటుపడి డబ్బులకోసమే ఈమార్గం ఎంచుకున్నట్లు చెప్పాడు. పెద్దపెద్ద ఉద్యోగాలుచేస్తున్నట్లు చెపితే పెళ్లి చేసుకున్నా భారీ కట్నం ఇస్తారని ఆ కట్నంతో ఎంజాయ్‌చేయచ్చనిభావించిన కార్తీక్‌రాజా ఈ మెగాప్లాన్‌తో ఎంజాయ్‌చేయసాగాడు. పెళ్లయిన తర్వాత ఒక్కోభార్యవద్ద కనీసం ఐదునెలలుకూడా ఉండేవాడుకాదు. మొత్తం 13 జిల్లాల్లో 21 పెళ్లిళ్లు చేసుకున్నట్లు తేలింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో గతంలో పెళ్లిచేసుకున్న 20 మంది భార్యలు కూడా పోలీసులకు ఫిర్యాదుచేసారు. అందరి ఫిర్యాదులను స్వీకరించిన విచారణచేస్తున్న పోలీసులు నిత్యపెళ్లికొడుకువద్ద ఓ ఆడికారుమాత్రమే ఉందని, బంగారం, నగదు నగ్రా ఏమి లేవని తేల్చారు.

## ఇనుప తుక్కు డీలర్ దంపతుల హత్యలో మాస్టర్‌మైండ్ 12 యేళ్ల మైనర్



**ఘజియాబాద్, డిసెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో దోపిడీ దొంగతనంతోపాటు ఇద్దరు వయోవృద్ధ దంపతులను చంపిన కేసులో పోలీసులు 12 ఏళ్ల బాలుడితోపాటు మరో ఇద్దరిని అరెస్టుచేసారు. గతనెల 22వ తేదీ 60 ఏళ్ల ఇబ్రహీం అనే ఒక తుక్కుడీలర్ తన ఇంట్లోనే చనిపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆతని భార్య హజ్రా కూడా ఖాళీస్థలంలోని ఒక బాత్‌రూమ్‌వద్ద అచేతనంగా పడి ఉంది. ఆమె కంఠంచుట్టూ ఒక వస్త్రాన్ని చుట్టి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దొంగతనం హత్యకు ఒక 12 ఏళ్ల బాలుడు మాస్టర్‌మైండ్ అని తెలుసుకని పోలీసులు నివ్వెరపోయారు. ఈబాలుడు గతం నుంచే దంపతులు ఇద్దరికీ తెలుసునని మరో ముగ్గురిని కలుపుకుని ఇంటిని దోపిడీ చేయాలని పథకం వేసాడు. తుక్కు విక్రయం ద్వారా ఇబ్రహీం భారీ ఎత్తున సొమ్ములు కూడబె ట్టాడన్న భావనతో వీరు అంతా కలిసి దోపిడీ చేయడంతోపాటు ఈదం పతులను హత్యచేసారు. ఈ బాలుడితోపాటు మరో ఇద్దరిని అరెస్టు చేసారు. మంజేశ్, శివమ్ అనే ఈ ఇద్దరితోపాటు మైనర్ బాలుడు కూడా ఉన్నాడు. నాలుగో నిందితుడు సందీప్ పరారీలో ఉన్నాడు. అంతేకాకుండా వీరినుంచి 12 వేలరూపాయలు, ఒకమొబైల్‌ఫోన్, బంగారుగొలుసును స్వాధీనం చేసుకున్నట్లు ఘజియాబాద్ సీనియర్‌పోలీస్ అధికారి ఇరాజ్ రాజా వెల్లడించారు.



## పెళ్లికి నిరాకరించిందని నడిరోడ్డుపై దాడి

**భోపాల్, డిసెంబరు 25:** తనను పెళ్లిచేసుకోడానికి నిరాకరించిందని 19 ఏళ్ల యువతిని ఒక యువకుడు నడిరోడ్డుపైనే అత్యంత పాశవికంగా దాడిచేసి పిడి గుద్దులు కురిపించాడు. అంతటితో ఆగకుండా ఈ దృశ్యాన్ని తనమిత్రునితో విడియో షూట్‌చేయించాడో ప్రబుద్ధుడు. పిడిగుద్దులు, జుట్టుపట్టి ఈడ్చుకుని వెళ్లడం, కాలితో బలంగా తన్నిన కారణంగా ఆయువతి రోడ్డుపక్కనే స్పృహ తప్పి పడిపోయింది. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమా చారం అందించడంతో వెంటనే ఆమెను ఆసుపత్రిలో చేర్పించి కేసు నమోదుచేసారు. దాడికపాల్పడిన ఘనుడు, ఆతడి మిత్రునిపై కేసులు నమోదుచేసారు. మధ్యప్రదేశ్‌లోని రేవాజిల్లాలోని మౌగంజ్ ప్రాంతంలో ఈసంగటన చోటుచేసుకుంది. ఈదాడికి పాల్పడిన పంకజ్ త్రిపాఠిని ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌నుంచి అదుపులోకి తీసుకుని అరెస్టుచేసారు. అలాగే సంఘటనలో విడియోతీసిన ఆతడి మిత్రుడిని కూడా అరెస్టుచేసి ప్రస్తుతం వారిని ఇంటరాగేట్ చేస్తున్నారు. ఈ యువతి తనను పెళ్లిచేసు కోడానికి నిరాకరించిందని, ఆమె కుటుంబం మాపెళ్లిన అంగీకరించలేదని అందువల్లనే తనకు కోపం వచ్చిందని నిందితుడు చెప్పాడు. ఇద్దరిమధ్య ఏదో వివాదం నడుస్తోందని, అందువల్లనే ఈ యువకుడు ఈమెను విపరీతంగా కొట్టాడని, స్పాట్‌లో ఉన్న ప్రజలు తమకు సమాచారం ఇచ్చారని, స్పాట్‌కు వెళ్లేసరికి ఆయువతి పడిపోయి ఉందని, వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించిటన్లు అదనపు ఎస్‌పి అనిల్ సోంకార్ తెలిపారు. ఈ వ్యక్తి మౌగంజ్‌పట్టణంలోని ధేరా గ్రామానికి చెందినవాడని, ఆయువతి మరొక ప్రాంతంలో తల్లితండ్రులతో కలిసి ఉంటున్నదని చెప్పారు. వైరల్ అయిన విడియో ఆధారంగా పోలీసులు కేసులునమోదుచేసారు. ఈ సంఘటనను దాడిని విడియోతీసిన వ్యక్తిపై ఐటి చట్టం ప్రకారం కేసునమోదుచేసినట్లు అదనపు ఎస్‌పి తెలిపారు.

## అటల్‌బిహారీ అంటేనే అజాతశత్రువు: మాజీ రాష్ట్రపతి రామ్‌నాధ్‌కోవింద్


**న్యూఢిల్లీ,డిసెంబరు 25:** దివంగత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి అజాతశత్రువు అని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పేర్కొన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో రాజ్యాంగ నిర్మాత బిఆర్‌అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించడమేకాకుండా, బిజెపి మనుస్మృతి ఆధారంగా పనిచేయదని కేవలం భీమ్‌స్మృతి లేదా భారతీయ రాజ్యాంగ విధానాలకు అనుగుణంగా నడుస్తుందని గర్వంగా చెప్పిన వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. బిజెపి అంటే ఒక ప్రత్యేక విభాగం లేదా వర్గానికి చెందినపార్టీ అన్న అపప్రథను అటల్‌జీ తొలగించారని ఆయన సిద్ధాంతాలు ఆలోచనలే ఇందుకు కారణమని కోవింద్ అన్నారు. రామ్‌నాథ్‌కోవింగ్ అటల్‌బిహారీ వాజ్‌పేయి స్మారక ఉపన్యాసం చేసారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఇండియా ఫౌండేషన్ ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన పాల్గొనిప్రసంగించారు. సుపరిపాలనతోనే సామాజిక సాధికారత సాధ్యం అవు తుందని చాటిచెప్పారని, ఆయన హయాంలో సంక్షేమంలో పారదర్శకత సుపరి పాలనకు నాంది పలుకుతుందన్న ఏకైక దృక్పథంతో నడిచేవారన్నారు. మాజీ ప్రధాని ఒక రాజకీయ వేత్త, కవి, భయంలేని వ్యక్తి అని, సానుభూతి తత్వం మెండుగా ఉన్న ప్రముఖుడని, అన్నింటికంటేముఖ్యంగా శతృవులే లేని అజాతశతృవు అని ఆయన కొనియాడారు.



## మద్యం బానిసలకు పిల్లల్ని ఇవ్వకండి

### మద్యానికి బానిసైన తన కుమారుడి విషాదగాథను గుర్తు చేసిన కేంద్రమంత్రి కౌశల్‌కిశోర్

**లక్నో, డిసెంబర్ 25:** మద్యానికి బానిసైన ఓ అధికారికంటే రిక్షా కార్మికుడు లేదా కూలీ..పెళ్లి కొడుకుగా మంచి ఎంపిక అని కేంద్ర గృహనిర్మాణశాఖ సహాయ మంత్రి కౌశల్‌కిశోర్ అన్నారు. తమ కుమార్తెలు, అక్కాచెల్లెళ్లను మద్యానికి బానిసైనవారికి ఇవ్వొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లంభువా అసెంబ్లీ నియోజకవర్గంలో మద్యం అలవాటు విముక్తిపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. మద్యానికి అలవాటైనవారి జీవితకాలం చాలా తక్కువని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి తనకు వ్యక్తిగతంగా ఎదురైన విషాద సంఘటనను గుర్తు చేశారు." నేను ఒక ఎంపీగా, నా భార్య ఓ ఎమ్మెల్యేగా ఉండి కూడా మద్యానికి అలవాటైన మా కుమారుడి ప్రాణాలను కాపాడుకోలేకపోయాం. అలాంటప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? అని ఆయన అన్నారు." మా కుమారుడిని డి అడిక్షన్ కేంద్రంలో చేర్చాం. ఆ చెడు అలవాటు మానేస్తానని భావించి..ఆరు నెలలకే అతడు పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత మళ్లీ తాగడం మొదలుపెట్టాడు. చివరకు రెండేళ్ల క్రితం చనిపోయాడు. అప్పుడు అతని కుమారుడి వయసు కేవలం రెండేళ్లే అని మంత్రి వాపోయారు. నేను నా కుమారుడిని రక్షించుకోలేకపోయా..దాంతో అతడి భార్య ఏకాకిగా మారింది. మీరు మీ కుమార్తెలు, అక్కాచెల్లెళ్లకు ఇలాంటి పరి స్థితి రాకుండా కాపాడండి అంటూ మంత్రి కౌశల్‌కిశోర్ విజ్ఞప్తి చేశారు. మద్యానికి బానిసలై ప్రపంచంలో యేటా 20 లక్షలమంది చనిపోతున్నారని ఆయన గుర్తు చేశారు. 80 శాతం క్యాన్సర్ మరణాలకు పొగాకు, సిగరెట్లు, బీడీల అలవాటే కారణమని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితులను కాపాడేందుకు డీ అడిక్షన్ కార్యక్రమాల్లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని మంత్రి కౌశల్‌కిశోర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లోనూ దీనిపై అవగాహన కలిగించాలని సూచించారు.



## హిమాచల్ అసెంబ్లీ బిజెపి నేతగా జైరామ్‌ఠాకూర్

### మాజీ సిఎంను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజెపి ఎమ్మెల్యేలు

**సిమ్లా, డిసెంబరు 25:** హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన జైరామ్‌ఠాకూర్ బిజెపి శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. ఠాకూర్ అసెంబ్లీలో ఇకపై విపక్షనేతగా కొనసాగుతారు. హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపినుంచి కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలుచేపట్టినసంగతి తెలిసిందే. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో 40 స్థానాలను గెలుచుకుంది.బిజెపి 25 స్థానాలకు పరిమితం కాగా స్వతంత్రులు మూడుస్థానాల్లో గెలిచారు. ఠాకూర్ 24 మంది బిజెపి ఎమ్మెల్యేలు మద్దతివ్వడంతో ఏకగ్రీవంగా విపక్షనేతగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణ కమిటీ అధిపతి సీనియర్ పార్టీనాయకుడు మంగళ్‌పాండే ఠాకూర్ ఎన్నికను ప్రకటించారు. బిజెపి ఎమ్మెల్యేలంతా సమా వేశం అయి విపక్ష నేత ఎన్నికపై చర్చలుజరిపారు. ఠాకూర్‌తోపాటు రాష్ట్ర బిజెపి చీఫ్ సురేష్ కశ్యప్, రాష్ట్ర బిజెపి ఇన్‌ఛార్జి, కోఇన్‌ఛార్జి అవినాశ్‌రాయ్ ఖన్నా, సంజయ్ టాండన్, కేంద్రపరిశీలకులు వినోద్ తావ్డాలు కూడా ఈ సమా వేశంలో పాల్గొన్నారు. జైరామ్‌ఠాకూర్ సేరజ్‌స్థానంనుంచి అత్యధిక మెజార్టీతో ఎన్నికయ్యారు.



## 66.17 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా బాధితులు

### 66.85 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, డిసెంబరు 25:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో 2.63 లక్షలకేసులు వెలుగులోకి రాగా మొత్తం కరోనా బాదితులు 66.17 కోట్లకుపెరిగారు. అలాగే మరణాలుకూడా 66.85 లక్షలకు పెరిగాయి. మరో 38,776 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.,41కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.24కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 19.78 లక్షలమందిచనిపోయారు. మరో 7854 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.76 లక్షలమంది చనిపోయారు. మరో 9422 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.54 కోట్లమందికి వైరస్‌సోకి 15.09 లక్షలమందిచనిపోయారు. మరో 10,301 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.09 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.65 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.40 లక్షలమందిచనిపోయారు. మరో 10,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.40 కోట్లవరకూ నమోదుకాగా మరో 12.22 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులు వెలుగులోకిరాగా 2.58,321 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయితే మరో 4,44,448 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.35 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 23,196మందిచనిపోయారు. రికవరీలు 1.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,29,270మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించి ఆదేశాలను అప్రమత్తం చేసింది.

## పౌష్టికాహార లోపంతో 1,52,524 మంది బాలలు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో పోషకాహార లోపంతో 1,52,524 మంది పిల్లలు ఉన్నారు. దేశ వ్యాప్తంగా 33 లక్షల మందికి పైగా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వీరిలో తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న పిల్లలు 17,76,902 మంది ఉండగా, పోషకాహార లోపంతో 15.46 లక్షల మంది ఉన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న కేటగిరీలో మహారాష్ట్ర, బీహార్, గుజరాత్‌లు అగ్ర స్థానంలో ఉన్నాయి. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మహారాష్ట్రలో అత్యధికంగా పోషకాహార లోపం ఉన్న పిల్లల సంఖ్య 6,16,772 మంది ఉండగా, వీరిలో పోషకాహార లోపంతో 1,57,984 మంది, తీవ్ర పోషకాహార లోపంతో 4,58,788 మంది ఉన్నారు.

అలాగే రెండో స్థానంలో ఉన్న బీహార్‌లో మొత్తం 4,75,824 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,52,083 మంది తీవ్ర పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. మూడో స్థానంలో ఉన్న గుజరాత్‌లో 3,20,465 మందిలో తీవ్ర పోషకాహార లోపంతో 1,65,324 మంది, 1,55,101 మంది పోషకాహార లోపంతో ఉన్నారు.

ఇక తెలంగాణలో 1,52,524 మంది బాలలు పోషకాహార లోపంతో బాధ పడుతుండగా, వీరిలో 57,491 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 95,033 మంది పోషకాహార లోపంతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 2,67,228 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,97,954 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 69,274 మంది పోషకాహార లోపంతో ఉన్నారు.

# పట్టణాభివృద్ధిలో అగ్రగామి

## మౌలిక సదుపాయాల కల్పనలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పట్టణీకరణ అనేక ఆర్థికాభివృద్ధి నడిపించే ఇంజన్‌గా ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం అతివేగంగా ఆర్థిక రూపాంతరణ చెందుతూనే దేశంలో శరవేగంగా పట్టణ రూపం దాలుస్తూ ఉన్న రాష్ట్రాలలో ఒకటిగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ జనాభాలో అత్యధిక పెరుగుదల నమోదవుతుంది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రగతి ప్రణాళికాబద్ధంగా జరగాల్సిన అవసరాన్ని సిఎం కెసిఆర్ ఆదేశంలో ప్రస్తుత అవసరాలే కాకుండా భవిష్యత్తు అవసరాలను సైతం దృష్టిలో పెట్టుకుని కొత్త మున్సిపల్ చట్టాన్ని తీసుకుని వచ్చారు. పట్టణాలలో అభివృద్ధి కోసం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టింది. మున్సిపాలిటీలు, కార్పోరేషన్ పరిధిలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయిస్తుంది. తెలంగాణ రాష్ట్రం పట్టణాభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తూ మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించి తద్వారా మెరుగైన సేవలను అందిస్తుంది.




### సమీకృత వెజ్- నాన్‌వెజ్ మార్కెట్లు

పట్టణ స్థానిక సంస్థలలో నివసించే ప్రజలకు తాజా కూరగాయలు, పండ్లు, పూలు, మాంసం ఉత్పత్తులు ఒకే స్థలంలో పరిశుభ్రమైన వాతావరణంలో లభించేలా సమీకృత వెజ్-నాన్ వెజ్ మార్కెట్లను నిర్మించాలన్న సిఎం కెసిఆర్ విజన్ మేరకు రూ.500కోట్లతో నిర్మాణాలను తలపెట్టింది. ఈ మార్కెట్‌ల నిర్మాణాల ద్వారా స్థానికంగా అభివృద్ధి అవకాశాలతో పాటు ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి. సులభంగా యాక్సెస్ చేయగల సైట్లలలో నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వం 144 పట్టణ స్థానిక సంస్థలతో వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ల నిర్మాణాలకు టెండర్లు పిలిచింది. ఏడు ప్రాంతాలలో నిర్మాణం పూర్తికాగా 125 చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి.

### వైకుంఠధామం

మరణించిన వారి అంత్యక్రియలు గౌరవప్రదంగా జరగాలని ప్రస్తుతం ఉన్న శ్మశాన వాటికలను మెరుగుపరిచి అదనపు సౌకర్యాలు కల్పించి వైకుంఠదామాలుగా అభివృద్ధి పరచాలని నిర్ణయించి 200 కోట్ల ఖర్చుతో నిర్మాణాలను చేపట్టాలని 453 గ్రవంతాలను గుర్తించింది. ప్రస్తుతం 296 పనులు పూర్తికాగా 145 పనులు పురోగతిలో ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా వైకుంఠదామాల నిర్మాణంతో మరణించిన వారి బంధువులకు విశ్రాంతి తీసుకోవడంలో ఇబ్బందులు తొలగిపోయి దహ సంస్కారాలకు మంచి సౌకర్యాలు ఏర్పాటు చేసింది. చనిపోయిన వారిని తీసుకుని వెళ్లేందుకు 138 పట్టణ స్థానిక సంస్థలకు 174 వైకుంఠరథాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

### మురుగునీటి నిర్వహణ

రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలతో 430కోట్ల రూపాయలు 139 ఫెసికల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు నిర్మించాలని సంకల్పించి 22 పనులు పూర్తిచేయగా, మరో 18 అతి త్వరలో పూర్తిఅవుతాయి. మిగిలిన 101 పురోగతిలో ఉన్నాయని మార్చి 2023 నాటికి పూర్తిచేసేలా పనులు జరుగుతున్నాయి. జాతీయ స్థాయిలో పారిశుధ్య నిర్వహణలో తెలంగాణ రాష్ట్రం స్వచ్ఛ్ సర్వేక్షణ్ 2022-23 సంవత్సరానికి గానూ 19 అవార్డులను ఇండియా స్వచ్ఛ్ లీగ్ విభాగంలో మూడు అవార్డులు సొంతం చేసుకుని యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. టిఎస్ బిపాస్ చట్టం అమలులోకి వచ్చిన తరువాత పట్టణాల్లో ఇండ్ల నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం అయింది. స్థల విస్తీర్ణం 75 చదరపు గజాల వరకు ఉంటే, ఆ ఇంటి నిర్మాణానికి అనుమతి అవసరం లేదు. 75 గజాల విస్తీర్ణం ఉన్న వారు స్వీయ ధృవీకరణతో సింగిల్ విండో ద్వారా ఆన్‌లైన్ అనుమతులు పొందవచ్చు.

### యుఎల్‌బిలో పారిశుధ్య వాహనాలు

పట్టణ స్థానిక సంస్థలలో ప్రస్తుతం 2548 పారిశ/ధ్య వాహనాలు ఉండగా, మరో 2254 కొత్త వాహనాల కొనుగోలు చేసారు. పట్టణ స్థానిక సంస్థలలో ప్రభుత్వం పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చి 1007 నర్సరీల ఏర్పాటుతో పాటు 2021-22లో 264 లక్షల మొక్కలు 2022-23లో ఇప్పటి వరకు 248లక్షల మొక్కలు నాటారు. 3456 పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి 33.82లక్షల మొక్కలను అందులో నాటారు. 1208 కిలోమీటర్ల మల్టీలెవల్ అవెన్యూ ప్లాంటేషన్‌ను చేపట్టడమైంది. 10శాతం గ్రీన్ బడ్జెట్ కింద మూడు సంవత్సరాలలో 775 కోట్లు కేటాయించినట్లుతెలిపారు. జిల్లా కేంద్రంలో 20 ఎనిమల్ కేర్ సెంటర్స్, మున్సిపాలిటీలలో 368 ఓపెన్ జిమ్‌లను, 772 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.

## రైలుపట్టాలపై ప్రేమజంట ఆత్మహత్య

### తెగిపడిన ఇద్దరి తలలు

**నారాయణపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:** గుర్తుతెలియని ఓ ప్రేమజంట రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల కేంద్రంలోని చేగుంట రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం జరిగింది. ఈ సంఘటన రైల్వే ట్రాక్ గ్యాంగ్‌మెన్ పోలీసులకు చెప్పగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి యువతి, యువకుడి మృతదేహాలు, తెగిపడిన తలలు గుర్తించి మృతులు ప్రేమజంటగా అనుమానిస్తున్నారు. పోలీసులు, స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం (తాలూకా), కందనాటి గ్రామానికి చెందిన అనిత (16) పార్లపల్లి గ్రామానికి చెందిన మునికుమార్ (25)వీరిద్దరు అప్పర్ ప్రైమరీ హైస్కూల్‌లో 6వ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. బతుకుదెరువు కోసం వీరి కుటుంబసభ్యులు ఇతర ప్రాంతాలకు వలసకూలీలుగా వెళ్తుంటారని అదే క్రమంలో ఇటీవల కృష్ణా మండలంలోని చేగుంట పరిసరాల్లో పత్తి తీయడానికి కూలీలుగా వచ్చి పెద్దలింగప్ప పొలంలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తూ ఉండే వారు. చుట్టుపక్కల ప్రాంతాల రైతులు వీరిని కూలీ పనికి తీసుకెళ్తుంటారని అదే క్రమంలో పరిచయం కాస్తా ప్రేమగా మారింది. వీరిద్దరి ప్రేమ విషయం తెలిసిన తల్లిదండ్రులు నిరాకరించడంతో దీనితో ప్రేమ ఫలించదని తెలిసి ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారు. అనంతరం కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### మరొకరికి తీవ్రగాయాలు

**షాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** అతివేగంగా వెళ్తూ ఓవర్‌టెక్ చేయబోయి ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టగా ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. షాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... హైతాబాద్ నుండి వెల్స్ పన్ కంపెనీవైపు యాక్టివా (టీఎస్07హెచ్9271) వాహనంపై వెళ్తూ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టెక్‌చేసి ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టారు. ఈ సంఘ టనలో ఇద్దరు వ్యక్తులు హిమాంశు చతుర్వేది, ఇలంజం చల్లన్ మృతి చెందగా మరొకరు కృష్ణమూర్తికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం చేవెళ్ల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం శంషాబాద్ తరలించారు. ఇద్దరు తమిళనాడుకు చెందిన వ్యకు_్తలుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర సర్కారు ప్రజావ్యతిరేక చర్యలను ఎండగట్టాలి

### ఒబిసి మోర్చా ఐటి, సోషల్ మీడియా సెల్ కన్వీనర్ వెంకటేష్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్కార్ బిసి వర్గాలకు చేస్తున్న అన్యాయాలను సోషల్ మీడియా ద్వారా ఎండగట్టాలని బిజెపి ఓబిసి మోర్చా నిర్ణయించింది. పార్టీ కార్యాలయంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట ఐటి, సోషల్ మీడియా సెల్ కన్వీనర్ ప్యారసాని వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్‌రాజ్, మోర్చా జాతీయ ఐటి, సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్, రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ వెంకటరమణలు పాల్గొన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తీర్మానించారు. గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా పేదలకు నెలకు ప్రతి ఒక్కరికి అదనంగా ఐదు కిలోల బియ్యం అందిస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. హైవేలు, రహదారులు నిర్మాణంలో కేంద్రం అందిస్తున్న సాయంపై అవగాహన కల్పించాలన్నారు. కెసిఆర్ సర్కార్ చేస్తున్న అన్యాలని సోషల్ మీడియా ద్వారా చర్చకు తీసుకురావాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సురేష్ కిరణ్, జిల్లాల మోర్చా, ఐటి, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకే ప్రాధాన్యం

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** సింగరేణిలో తగ్గుతున్న కార్మికులకు అనుగుణంగా నియామకాలు చేపట్టడం లేదు. మరోపక్క రెగ్యు లర్ నియామకాలు కాకుండా కాంట్రాక్టు పద్దతికే సింగరేణి యాజ మా న్యం మొగ్గు చూపుతోందనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. సింగరే ణిలో ఒకప్పుడు 61,800 మంది కార్మికులు పనిచేసేవారు. బొగ్గు ఉత్పత్తి అప్ప ట్లో తక్కువగా ఉన్నా ఇప్పుడు దాని లక్ష్యం సగానికి పెరిగింది. అయితే కార్మి కుల సంఖ్య మాత్రం 42,200 మందికి తగ్గిపోయింది. అదే సమయంలో సింగరేణి సింగరేణిలో 15వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తే ఇప్పుడు వారి సంఖ్య రెట్టింపు చొప్పున 30వేల మందికి పెరిగింది. మెకా నికల్, బ్లాస్టింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, అండర్‌గ్రౌండ్ సపోర్ట్‌మెన్లు, రూఫ్‌బోల్డింగ్, బెల్ట్‌క్లీనింగ్ తదితర 54విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులను వినియోగిస్తోంది.

## తొలగించిన తూర్పుకాపులను బిసి జాబితాలో చేర్చాలి

### వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** బిసి జాబితా నుంచి తొలగించిన తూర్పు కాపులను ప్రభుత్వం బిసి జాబితాలో తక్షణమే చేర్చాలని డిమాండ్ చేసిన తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జల్లు హేమసుందర్‌రావు మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రెండు మాసాలల్లోనే బిసి-డిలో ఉన్న తమ కులాన్ని బిసి జాబితా నుంచి తొలగించడం జరిగిందన్నారు. దీంతో విద్యా, ఉద్యోగ, అనేక రంగాల్లో అవకాశాలను కోల్పోయామన్నారు. ఏకులవృత్తి లేని తాము లేబర్‌ల లాగా పనిచేస్తూ కడుదయనీయమైన దుస్థితిలో ఉన్నామన్నారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షలమంది ఉన్న తమను బిసిడిలో చేర్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రరాష్ట్రంలో ప్రస్తుతం తూర్పుకాపులు బిసిడిగా ఉన్నారన్నారు. కానీ స్వరాష్ట్రంలో గుర్తించకపోవడం విచారకరమన్నారు. ప్రభు త్వం స్పందించి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దేవాది హరినాథ్, పాతసారి వెంకటరావు, శ్రీనివాస్, అక్కా సుందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హేమసుందర్‌రావు తదితరులు

# మెదక్ సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

● పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్

**మెదక్ అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మెదక్ సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో గిరిజన అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్నిమతాలను గౌరవిస్తూ రాష్ట్ర శ్రేయస్సును కోరుకుంటున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతా లకు ప్రాధాన్యత ఇస్తున్నారని, అందులో భాగంగా క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ సంద ర్భంగా గిఫ్ట్ ప్యాకెట్లు ఇస్తూ గొప్పగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనూ అభి వృద్ధి చెందాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని, దానిపై ఏసుప్రభువు చల్లనిచూపు, నిండుమనసు ఉండాలని కోరారు. కుటుంబసభ్యులతో మెదక్ చర్చిని సంద ర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇంత గొప్ప మహా దేవా లయం మెదక్‌లో ఉండటం అదృష్టమని, పేదవారి కోసం కట్టిన ఈ మహా దేవాలయం ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద చర్చిగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఏసుప్రభువు చూపిన మార్గాలను అనుసరిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అలాగే మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలకు చర్చి నిర్వాహకులు, గురువులు దీవెనలు అందించి శాలువాలతో సన్మానించారు. అంతకుముందు చర్చి ప్రాంగణంలో కేక్ కట్ చేశారు.


క్రిస్టమస్ కేకును కట్ చేసిన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# నూతన పిఆర్‌సి కమిటీని నియమించాలి

**బదిలీలు, పదోన్నతులకు అవాంతరాలను తొలగించాలి**
**మెడికల్ బిల్లులను త్వరగా జారీ చేయాలి**
**వజ్రోత్సవ సభల్లో తీర్మానాలు చేసిన ఎస్‌టియు**

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏర్పాటు చేసిన పీఆర్సీ కాలపరిమితి త్వరలోనే ముగుస్తున్నందున వెంటనే నూతన పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర కౌన్సిల్ తీర్మానం చేసింది. అలాగే బదలీలు, పదోన్నతులకు ఉన్న అవాంతరాలను తొలగించి వెంటనే షెడ్యూల్‌ను జారీ చేయాలని రెండు రోజులపాటు జరిగిన ఎస్‌టీయూ వజ్రోత్సవ సభల్లో జరిగిన 76వ కౌన్సిల్ సమావేశం తీర్మానం చేసిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి పర్వత రెడ్డి తెలిపారు. సంఘం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎస్‌టీయూ వజ్రోత్సవ సభలను శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లో నిర్వహించింది. సమావేశాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి సదానందం గౌడ్, పర్వతరెడ్డితోపాటు ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావు, రాష్ట్ర నాయకులు బి రవి, ఎల్ఎం ప్రసాద్, అవంచ సుధాకర్, కరుణాకర్‌రెడ్డి, పోల్‌రెడ్డి, నరసింహారెడ్డి, దయానంద్, శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. సభల్లో చివరి రోజైన ఆదివారం 76వ కౌన్సిల్ సమావేశంను నిర్వహించినట్టు వారు తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో మెడికల్ బిల్లుల మంజూరీలో జాప్యాన్ని నివారించాలని, వేతనేతర బిల్లులను కూడా త్వరగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో అమలుపరుస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని సరళతరం చేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు చెప్పకుండా.. కేవలం బోధనకే పరిమితం చేయాలన్నారు. 317 జీవో అమలుతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, మిగిలిపోయిన 13 జిల్లాలకు స్పౌజ్‌ను అనుమతించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌టీయూ టీఎస్ తరపున హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉద్యమ నాయకుడు భుజంగరావును ఎమ్మెల్సీగా గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపైనా ఉందని కౌన్సిల్ తీర్మానం చేస్తూ.. భుజంగరావును ఎమ్మెల్సీగా గెలిపించాలని తీర్మానం చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ చొరవ చూపాలని కౌన్సిల్ విజ్ఞప్తి చేసిందని నాయకులు తెలిపారు.

## అమ్మకానికి రాజీవ్ స్వగృహ టవర్లు

**ఈసారి ఏకంగా టవర్లనే అమ్మకానికి పెట్టిన హెచ్ఎండిఎ**

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** హెచ్ఎండిఎ ఇప్పటి వరకు అపార్ట్‌మెంట్‌లను అమ్మకాలకు ఉంది. అయితే ఈ సారి ఏకంగా రాజీవ్ స్వగృహ టవర్లను అమ్మకానికి ఉంచింది. పోచారం, గాజుల రామారంలో అసంపూర్తిగా మిగిలిన రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్‌లను గంపగుత్తగా అమ్మకాలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రజలకు కాకుండా డెవలపర్లు, రియల్టర్లు, నిర్మాణ సంస్థలకు మాత్రమే అవకాశం కల్పించింది. ఆసక్తి ఉన్న వారు జనవరి 30 వేతదిలో దరఖాస్తు చేసుకోవాలని నిర్ణయించింది.

గాజుల రామారంలో చదరపు అడుగును రూ.1350 నుంచి రూ.1650 మద్య ధరను నిర్ణయించగా, పోచారంలో రూ.1650 వరకు ధర నిర్ణయించింది. డోర్లు, కిటికీలు, ప్లంబింగ్, కరెంటు, ఫ్లోర్ నిర్మాణం, ప్లాస్టింగ్, లిఫ్ట్ నిర్మాణం ఇలా పనులు మిగిలిపోయాయి. పోచారంలో నిర్మాణం దాదాపు పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ప్లాట్లను ఆరు నెలలుగా సాధారణ ప్రజలకు హెచ్ఎండిఏ విక్రయిస్తుది. ఇంకా మిగిలిన, అసంపూర్తిగా ఉన్న నాలుగు అపార్ట్‌మెంట్ ఇప్పుడు అమ్మనుంది. వీటిలో తొమ్మిది అంతస్తులలో నిర్మించిన ఒక్కో అపార్ట్‌మెంట్‌లో 72 నుంచి 198 వరకు ప్లాట్లున్నాయి. ఈ విక్రయం ద్వారా రూ.237.92 కోట్ల ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

## బిజెపి ఆఫీస్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి జయంతిని గుడ్ గవర్నెన్స్ డేగా కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తుది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పార్టీ కార్యాలయంలో రక్తదాని శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతరాంచంద్రారెడ్డి, మాజీ ఎంపి వివేక్‌లు పాల్గొన్నారు.



## ఆర్టీసి బస్ జప్తు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయకపోవడంతో ఆర్టీసీ బస్‌ను జప్తు చేశారు. కర్నాటక రాష్ట్రంలోని సింధనూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ సంఘటన జరిగింది. 2016 లో జరిగిన కర్నాటక రోడ్డు రవాణా సంస్థ (కెఎస్‌ఆర్టీసీ)కు చెందిన బస్ ప్రమాదంలో హనమంతప్ప కబ్బేర్ (48) అనే వ్యక్తి మృతి చెందారు. దీనిపై ఆయన భార్య ఆర్టీసీ అధికారులకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనికి సంబంధించి ఈ ఏడాది జూన్ నెల 7వ తేదీన రాయచూరు సీనియర్ కోర్టు న్యాయమూర్తి బాధితురాలికి 10.74 లక్షల రూపాయలను పరిహారంగా ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించింది. అయితే ఇప్పటి వరకూ కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంతో బాధితురాలు తిరిగి కోర్టును ఆశ్రయించింది. దీంతో న్యాయమూర్తి ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచూర్ డివిజన్ పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్సును జప్తు చేయాల్సిం దిగా ఆదేశించారు. దీంతో కోర్టు అధికారులు బాధితురాలితో కలిసి సింధనూరు బస్టాండ్‌లో ఉన్న లింగసుగూరు డిపోకు చెందిన కేఏ 36 ఎన్ 1574 నెంబర్ కలిగిన ఆర్టీసీ బస్‌ను జప్తు చేశారు. బస్టాండ్‌లో ఉన్న బస్సు నుండి ప్రయాణికులను దింపి దాన్ని న్యాయస్థానానికి అప్పగించారు.

## గజ్వేల్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

### హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన అయ్యప్ప శతకం పుస్తకావిష్కరణ

**గజ్వేల్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** హరిహర పుత్రుడు అయ్యప్ప నామ స్మరణ గజ్వేల్‌లో మార్మో గింది. గురుస్వామి ఉప్పల మెట్టయ్య 35వ మహా పడి పూజ కార్యక్ర మాన్ని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో అది వారం ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా అలయ ప్రధాన అర్చకులు చాడనంద బాల శర్మ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గణపతి హవనం, మహా పడిపూజ కార్యక్రమా లను ఘనంగా నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. మహా పడిపూజ కార్యక్రమం సందర్భంగా మాలధారణ స్వాములు అయ్యప్పస్వామి భజనలతో దేవాలయ ప్రాంగణ మంతా హోరెత్తింది. మహా పడిపూజ కార్య క్రమంలో భాగంగా హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన అయ్యప్ప శతకం పుస్తకాన్ని కార్యక్రమ సమర్ప కులు రాయరావు విశ్వేశ్వరరావు సమక్షంలో ఉప్పల మెట్టయ్యతో కలిసి అవి ష్క రించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్.సి. రాజమౌళితోపాటు అయ్య ప్ప మాలధారణ గురుస్వాములు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన అయ్యప్ప శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## స్వామివారి సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో వారాంతపు సెలవుల రద్దీ కనిపిస్తోంది. కొండపై ఆదివారం ఉదయానికి ఉన్న భక్తులతో సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతోంది. చలిగాలి, చిరుజల్లులు కురుస్తున్నా భక్తులు మాత్రం వెనుకడుగువేయడంలేదు. స్వామివారిని దర్శించుకునేందుకు భారీగానే రావడంతో వైకుంఠం-2లో 15కంపార్టుమెంట్లలో భక్తులు ఉన్నారు.ఆదివారం సాయంత్రంవరకు 53వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.


సభలో పాల్గొన్న వాకాటి కరుణ, కె.వి.రమణాచారి, శివారెడ్డి, చెన్నయ్య, రామారావు తదితరులు

## తెలుగుభాష వర్తమాన స్థితిపై తక్షణం ఆలోచించాలి

### విద్యా శాఖ ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ

### 'తెలుగుభాష వర్తమాన స్థితి-మనకర్తవ్యం'పై తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం

**హైదరాబాద్ (నాంపల్లి), డిసెంబరు 25, ప్రభాతవార్త :** తెలుగుభాషా వర్తమానస్థితి - మన కర్తవ్యం అనేది చాలా ముఖ్యమైన విషయమని, దీనిపై తక్షణం ఆలోచించి తగిన చర్యలు చేపట్టాల్సిన కర్తవ్యం ఎంతైనా ఉందన్న తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఆలోచన, సూచనల మేరకు తెలంగా సారస్వత పరిషత్తు ఈ అంశాన్ని ప్రధాన ఇతివృత్తంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్త తెలుగుభాషోపాధాయుల సమ్మేళనం నిర్వహించడం హర్షదాయకమని పరిషత్తును అభినందించారు. నిజాం, బ్రిటీష్ కాలంలో తెలుగుభాషను కాపాడుకోవడం కోసం చాలా కష్టపడాల్సిన దుస్థితి ఏర్పడిందని, కానీ ఇప్పటికాలంలో కూడా పరిపాలన విభాగాల్లో తెలుగుభాష చాలా అనాధగా ఉంటూ బెంగగా చూస్తున్నట్లు తనకు అనిపిస్తుందని, తమ సర్వీసులో చాలా ఏళ్లవరకు కనీసం 20 నుండి 30శాతం వరకు ఫైల్స్ తెలుగుభాషలో వచ్చేవని, ఇప్పుడది సున్నాగామారి తెలుగుభాషలో వ్రాయడమే జరుగడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సమ్మేళనంలో ప్రతిపాదించి ఏకగ్రీవంగా ఆమోదించి సమర్పించిన 18 తీర్మానాలను తు.చ తప్పకుండా పూర్తిగా పరిగణనలోకి తీసుకొని అమలు చేస్తామని భరోసానిచ్చారు. ఇలాంటి సమ్మేళనాలు, సదస్సుల్లో మండలాల్లో, జిల్లాల్లో, ప్రతీ ఊర్లో, ప్రతీ పాఠశాలలో నిర్వహించుకుందామన్నారు. తెలుగు భాషోపాధ్యాయులందరూ మీమీ స్థానాల్లోనుండి తెలుగుభాషను ఛాంపియన్స్‌గా ముందుకు తీసుకువెళదామని పిలుపునిస్తూ, భాషాపండితుల ప్రమోషన్ల విషయంతోసహా ప్రభుత్వపరంగా ఏమాత్రం అవకాశమున్నా తమ శాఖ ద్వారా వాటిని తప్పక నెరవేరుస్తామని హామీనిచ్చారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఆదివారం పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన తెలుగుభాష వర్తమానస్థితి-మన కర్తవ్యం ఇతివృత్తంగా నిర్వహించిన తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం సమాపనోత్సవానికి ముఖ్యఅతిథిగా వాకాటి కరుణ, విశిష్ట అతిథులుగా ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, గౌరవ అతిథులుగా డా. ముదిగంటి సుజాతారెడ్డి, మంత్రి రామారావు, డా. జుర్రు చెన్నయ్య, డా. సగిలి సుధారాణి, గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ తదితరులు పాల్గొన్నారు. శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో నేడు తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం దిగ్విజయం చేసిన రాష్ట్రవ్యాప్త తెలుగు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉగాదిలోగా తెలుగుభాష అధ్యాపకులతో ఒక సమ్మేళనం నిర్వహిస్తామని, ఈ రెండు సమ్మేళనాల సారాంశాన్ని నివేదిక రూపంలో ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు.

డా. కె.వి.రమణాచారి ప్రసంగిస్తూ మన మాతృభాషను తప్పకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగువారిగా మనందరిపై ఉందని, ఈ విషయంలో అనధికార శాసనకర్తలు, చాలా గొప్ప అధ్యాపక స్థానంలోవున్న ఉపాధ్యాయులదేనన్నారు. మన తెలుగు మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగువారిగా మనందరిపై ఉందని, అప్పుడే భాష సమృద్ధి, సుసంపన్నం వస్తుందని స్పష్టం చేశారు.

డా. సగిలి సుధారాణి కార్యక్రమ సమీక్ష కావించగా జి.తిరుమల కాంతికృష్ణ, జి.అశోక్, డా. ఆర్.సూర్యప్రకాష్‌రావులు తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనంలో భాగంగా తెలుగుభాషా బోధన ప్రస్తుత స్థితి-సమీక్ష, మారిన పరిస్థితుల్లో బోధనలో కొత్త పద్ధతులు, విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలు-ఉపాధ్యాయుల చొరవ, ప్రభుత్వపరంగా తీసుకోవల సిన చర్యలు అంశాలుగా నాలుగు సదస్సు నిర్వహించినట్లు, వక్తలు తెలిపిన సూచనలతో ముఖ్యమైన 18 అంశాలను తీర్మానాలు చేశారు. ఉదయం ప్రారంభోత్సవ సభలో ముఖ్యఅతిథిగా డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులుగా జూలూరు గౌరీశంకర్, మంత్రి శ్రీదేవి, ఆచార్య మసన చెన్నప్ప, డా. జుర్రు చెన్నయ్య, పి.కోదండరామయ్య తదితరులు పాల్గొని జ్యోతిప్రకాసనంచేసి సమ్మేళనాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు.

## శాంతిభద్రతలు భేష్.. మావోయిస్టు కార్యకలాపాల నిరోధంలో సఫలం

● పేట్రేగిపోతున్న వైట్‌కాలర్, సైబర్ నేరగాళ్లు ● మహేష్ బ్యాంకు నుంచి రూ. 12.48 కోట్లను కొల్లగొట్టిన కేటుగాళ్లు ● ఆగని డ్రగ్స్, గంజాయి మాఫియా కార్యకలాపాలు ● కలవరపెడుతున్న రోడ్డుప్రమాదాలు ● మహిళలపై ఆగని నేరాలు



### పోలీసు రివ్యూ 2022

**డి.మురళీధర్ అమర్‌నాథ్, హైదరాబాద్:** తెలంగాణ పోలీసు శాఖ ఈ యేడాది (2022) కూడా మొత్తంమీద మెరుగైన ఫలితాలనే సాధించింది. శాంతి భద్రతల పరంగా భేషుగ్గా ఉండడంతోపాటు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో వరుస దాడులతో హడలెత్తిస్తున్న మావోయిస్టులను రాష్ట్రంలో అడుగిడకుండా చేయడంలో పోలీసులు పూర్తిగా విజయవంతం అయ్యారు. అయితే ఈ రెండు అంశాలను పక్కన పెడితే వైట్‌కాలర్, సైబర్ నేరాలు, డ్రగ్స్ మాఫియా, గంజాయి మాఫియా ఆగడాలు పెరిగిపోవడం, మహిళలపై దాడులు యధేచ్ఛగా సాగుతుండడం ఆందోళన కలిగించే పరిణామంగా చెప్పాలి. సైబర్ నేరాల వరకు వస్తే ఈ యేడాది ఫిబ్రవరి నెలలో బంజారా హిల్స్‌లోని మహేష్ బ్యాంకును నైజీరియాకు చెందిన కేడీలు, భారత్‌లోని లోకల్ నేరగాళ్లతో కలిసి 12.42 కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. ఈ ఘటనలో 25 మంది నిందితులు పట్టుబడినా నిందితుల వద్ద డబ్బు లభించలేదు. హైదరాబాద్ పబ్ కల్చర్ గబ్బు వ్యవహారం ఆగడంలేదు. ఈ యేడాది మే నెలలో జూబ్లీహిల్స్‌లోని అమ్నీషియా పబ్‌కు స్నేహితులతో కలిసి పార్టీకి వచ్చిన రొమేనియాకు చెందిన 17 ఏళ్ల బాలికపై రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ మసీయుల్లా ఖాన్ తనయుడి సహా ఐదుగురు ఇన్నోవా కారులో సామూహిక అత్యాచారానికి పాల్పడడం సంచలనం రేపింది. ఇదే సమయంలో అంకెలపరంగా రోడ్డు ప్రమాదాలు తగ్గినట్లుగా కనిపిస్తున్నా దుర్ఘటనలు మాత్రం తగ్గక పోవడం గమనార్హం.

రాష్ట్ర పోలీసు శాఖ వరుసగా నాలుగో యేడాది కూడా మంచి ఫలితాలనే అందుకుంది. 2021తో పోలిస్తే శాంతిభద్రతల నిర్వహణ, మావోయిస్టుల కార్యకలాపాలను అదుపుచేసే అంశంలో పోలీసులు భేష్ అనే విధంగా ఫలితాలను అందుకున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పట్టుకోసం నక్సలైట్లు ఇప్పటికీ ప్రయత్నాలు చేస్తూనే వున్నా పోలీసుల ఎత్తుగడల ముందు వారి వ్యూహాలు సాగడంలేదు. నక్సలైట్లపై పైచేయి సాధించే క్రమంలో పలువురు పేరున్న నక్సలైట్లను లొంగిపోయేలా చేసిన పోలీసులు ఇదే క్రమంలో మావోయిస్టుల కొత్త భర్తీలను అడ్డుకోగలిగారు. మరోవైపు ఈ యేడాది కూడా రాష్ట్రంలో కొన్నిచోట్ల ఎన్‌కౌంటర్లు జరగడం గమనార్హం. నక్సలైట్లు కూడా తమ ఉనికిని చాటుకునేందుకు కొందరు గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరిట హత్య చేశారు. పొరుగు రాష్ట్రాలు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో మావోయిస్టులు వరుసగా దాడులు చేస్తూ అక్కడి పోలీసులకు సవాల్‌గా మారుతుండగా రాష్ట్రంలో వారిని రానివ్వకుండా చూడ డంలో పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. నక్సలైట్ల కదలికలపై పహారా కాస్తున్న పోలీసులకు మనోధైర్యం ఇచ్చేందుకు డిజిపి మహేందర్‌రెడ్డి సహా ఇతర సీనియర్ అధికారులు పలుమార్లు హెలికాప్టర్‌లో సరిహద్దు జిల్లాల్లో పర్యటించడం అక్కడి సిబ్బందికి స్ఫూర్తినిచ్చింది. ఇక శాంతిభద్రతల విషయానికి వస్తే ఈ యేడాది జరిగిన అన్ని పండగలు, ఉత్సవాలు, వేడుకలు సాఫీగా సాగడం, ఎక్కడా ఎలాంటి అపశృతి జరగకపోవడం పోలీసులకు ఊరట కలిగించే అంశం. ఇదే సమయంలో ఈ యేడాది రాజకీయంగా వేడెక్కించిన మునుగోడు ఉపఎన్నిక కూడా ప్రశాంతంగా ముగియడం పోలీసులకు ఊరటనిచ్చే అంశంగా చెప్పాలి. ఇక టెక్నాలజీ అమలులో పోలీసు శాఖ మరింత ముందడుగు వేసింది. సిసిటిఎన్ఎస్ అమలులో జాతీయ స్థాయిలో అవార్డును సొంతం చేసుకోగా సిసి కెమెరాలు అధికంగా వున్న పలు నగరాలలో హైదరాబాద్ అగ్రభాగాన వుంది. ఇక హైదరాబాద్‌లో పబ్ కల్చర్ కట్టుతప్పుతోంది. అర్ధరాత్రి దాటాక కూడా తప్పతాగిన యువత రహదారులపై హంగామా చేస్తుండడంతో ఆయా ప్రాంతాలలో తరచూ గొడవలు తప్పడం లేదు.

ఈ యేడాది మే నెలలో జూబ్లీహిల్స్‌లోని అమ్నీషియా పబ్‌కు స్నేహితులతో కలిసి పార్టీకి వచ్చిన రొమేనియాకు చెందిన 17 యేళ్ల బాలికపై రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ మసీయుల్లా ఖాన్ తనయుడి సహా ఐదుగురు ఇన్నోవా కారులో సామూహిక అత్యాచారానికి పాల్పడడం సంచలనం రేపింది. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసినా, ఘటన మాత్రం దుమారం రేపింది.

#### బరితెగించిన వైట్ కాలర్, సైబర్ నేరగాళ్లు

#### ఆగని డ్రగ్స్, గంజాయి మాఫియా ఆగడాలు

ఈ విషయం ఇలావుంటే ఈ యేడాది కూడా వైట్‌కాలర్ నేరాలు, సైబర్ నేరాలు పోలీసులకు సవాల్ విసిరాయని చెప్పాలి. ఈ నేరాలు ఎంతగా పెట్రేగాయంటే సామాన్యుల నుంచి సెలబ్రటీల వరకు దీని బారినపడని వారు లేరంటే అతిశయోక్తి కాదు. రాష్ట్ర స్థాయిలో, కమిషనరేట్ స్థాయిలో, జిల్లాల స్థాయిలో ప్రత్యేకంగా సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలను విచారించేందుకు ప్రత్యేక వ్యవస్థలున్నా ఈ నేరాలు ఆగడం లేదు. ఈ తరహా నేరాల్లో 25 నుంచి 30 శాతం కేసుల్లోనే నిందితులు పట్టుబడుతున్నా వారి వద్ద నయాపైసా కూడా దొరక్కపోవడం గమనార్హం. ఫిబ్రవరిలో బంజారా హిల్స్‌లోని మహేష్ బ్యాంకును నైజీరియాకు చెందిన కేడీలు, భారత్‌లోని లోకల్ నేరగాళ్లతో కలిసి రూ. 12.42 కోట్లు కొల్లగొట్టారు. ఈ కేసులో నిందితులు పట్టుబడినా వారి వద్ద లూటీ సొమ్ము లభించలేదు. ఈ యేడాది మూడు వేల కోట్ల రూపాయలకు పైగా దోచుకున్నారని అంచనా. ఈ విషయంలో ప్రజలు మరింత చైతన్యం కావాల్సి వున్నా, పోలీసు శాఖ కూడా మరింతగా ప్రచారం చేయాల్సి వుంది.

ఇదే సమయంలో ఈ తరహా నేరగాళ్లకు కఠినశిక్షలు పడేలా చేయగలిగాలని నిపుణులు అంటున్నారు. ఇక గంజాయి, డ్రగ్స్ మాఫియా ఆగడాలు సైతం ఈ యేడాది పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించాయని చెప్పాలి. ఈ యేడాది హైదరాబాద్ పోలీసులు మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌ను అరికట్టే విషయంలో మెరుగైన ఫలితాలు అందుకు న్నారని చెప్పాలి. స్మగ్లర్ గోవాకు చెందిన ఎడ్విన్, తమిళనాడుకు చెందిన బాలమురుగన్ సహా నలుగురిపై పిడి అమలుచేసి జైలుకు పంపారు.

ఇకపోతే మహిళలపై జరుగుతున్న నేరాలు కూడా అంకెల పరంగా తగ్గినట్లుగానే వున్నా వాస్తవంలో భిన్నంగా వున్నాయని ఆయా ప్రాంతాల్లో వెలుగుచూస్తున్న ఘటనలు చెబుతున్నాయి. మహిళలపై జరిగే తీవ్రమైన నేరాలను వేగంగా విచారించేందుకు సర్కారు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసింది. నింది తులకు ఐదారు నెలలలోనే శిక్షలు వేయాలని నిపుణులు కోరుతున్నారు. ఇక రోడ్డు ప్రమాదాల విషయానికి వస్తే ఈ విషయంలో పోలీసులు కొంతమేర ఫలితాలను సాధించినట్లు గణాంకాలు చెబుతున్నా తీవ్రమైన ఘటనలు ఇంకా జరుగుతూనే వున్నాయి.

## బంగ్లా టెస్టు సీరిస్‌లో భారత్ క్లీన్‌స్వీప్

### బహిర్గతమైన టీమిండియా డొల్లతనం

### ఇప్పటికైనా బిసిసిఐ పెద్దలు లోపాలను సరిచేస్తారా?

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సీరిస్‌ను భారత్ క్లీన్ స్వీప్ చేసినా అనేక విషయాలలో వెలుగు చూసిన డొల్లతనం, చేదు నిజాలు క్రికెట్ అభిమానులకు మింగుడు పడడం లేదు. ముఖ్యంగా రెండవ టెస్టులో సులభంగా గెలవాల్సిన మ్యాచ్‌ను అతి కష్టం మీద గెలుపొంది హమ్మయ్య...అనుకు నే వరకు తీసుకెళ్లిన భారత జట్టు గురించి, జట్టు కూర్పులో వెల్లడైన లోపాలను బిసిసిఐ పెద్దలు ఇకనైనా గుర్తించి సరిచేయాల్సిన అవసరం వుందనేది కాదనలేని నిజం. బంగ్లా పర్యటనలో వున్న భారత జట్టు ఇప్పటికే మూడు టి.20 సీరిస్‌లో రెండు ఒకటితో ఓడిపోవడం తెలిసిందే. టి.20 సీరిస్‌ను సులభంగా గెలిచే అవకాశాలు వున్నా చేతులారా భారత జట్టు ఓడిపోవడం అభిమానులు జీర్ణించుకోలేక పోయారు. వాస్తవానికి టి.20 సీరిస్‌ను మూడు సున్నాతో భారత్ గెలుస్తుందని అందరు భావించినా బ ంగ్లా జట్టు భారత్‌కు షాక్ ఇచ్చి రెండు ఒకటితో కైవసం చేసుకుంది. దీని తరువాత మొదలైన టెస్టు సీరిస్‌లో మొదటి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. రెం డవ టెస్టులో కూడా భారత జట్టే హాట్ ఫేవరెట్‌గా నిలిచి, మొదటి రెండున్నర రోజులు పైచేయి సాధించినా రెండవ రోజు చివరి భాగంలో బంగ్లా పుంజుకుని భారత్‌కు షాక్ ఇచ్చి మ్యాచ్‌ను తనవైపుకు తిప్పుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ భారీ స్కోరు సాధిస్తుందని అనుకున్నా కెప్టెన్ రాహుల్, గిల్, పుజారా, కోహ్లిలు నిరాశ పరచ డంతో కేవలం 87 పరుగుల ఆధిక్యం మాత్రమే సాధించింది. ఈ ఆధిక్యం కూడా రిషబ్ పంత్, శ్రేయస్ అయ్యర్ చలువవల్లే అని చెప్పాలి. ఇక బంగ్లా రెండవ ఇన్నింగ్ స్‌లో భారత ఫీల్డర్లు నాలుగు క్యాచ్‌లు నేలపాలు చేయడంతో ఆ జట్టు రెండొందల మార్కును దాటి పోరాడే స్కోరు చేయగలిగింది. ఒక దశలో 74 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన బంగ్లా జట్టు 130 నుంచి 150 లోపు అవుట్ అవుతుందని అందరు భావించారు. అయితే బంగ్లా జట్టును కట్టడి చేసేందుకు భారత బౌలర్లు చేసిన యత్నాలను ఫీల్డర్లు క్యాచ్‌లు వదిలేయడంతో ఆ జట్టు 214 రన్లను చేయగలింది. దీంతో భారత జట్టు గెలుపొందేందుకు 145 రన్లు అవసరమయ్యాయి. ఇదేమంత పెద్ద స్కోరు కాకున్నా మూడవ రోజు చివరి సెషన్‌లో భారత్ నాలుగు వికెట్లకు 45 రన్లు మాత్రమే చేయడంతో భారత్ గెలుపుపై అందరికి అనుమానాలు ఏర్పడ్డాయి, ఇక నాలుగవ రోజైన ఆదివారం నాడు 74 రన్లకే ఏడు వికెట్లు పడడంతో భారత్ ఓడిపోతుందని దాదాపు అందరు నిర్ణయానికి వచ్చేశారు. అయితే అశ్విన్, శ్రేయస్ అయ్యర్ లు ఎనిమిదవ వికెట్‌కు 71 రన్ల అమూల్య భాగస్వా మ్యం నెలకొల్పడంతో భారత్ బయటపడింది. వీరిద్దరిలో ఎవరు అవుట్ అయివున్నా మ్యాచ్ బంగ్లా పరమయ్యేది. ఇ క ఈ సీరిస్‌లో భారత్ తరపున వెల్లడైన డొల్లగనం కెప్టెన్‌గా వున్న రాహుల్ రెండు టెస్టుల్లోనూ వైఫల్యం చెందడం. భారత్ హెడ్ కోచ్‌గా వున్న రాహుల్ ద్రావిడ్ కారణంగా వరుసగా విఫలం అవుతున్నా రాహుల్ జట్టులో కొనసాగుతున్నాడనే అపవాదు వుండగా ఇది నిజమని మరోసారి తేలింది. ఇక విరాట్ కోహ్లి వైఫల్యం కొనసాగుతూ నే వుంది. ఇలాగే కొనసాగితే కోహ్లిని కూడా వన్ డే, టి.20లకు పరిమితం చేసే పరిస్థితులు రావచ్చేమో...? ఇక రెండవ టెస్టులో జయదేవ్ ఉనద్గత్‌ను ఎందకు ఆడిం చారు...? కుల్‌దీప్‌ను ఎందుకు తప్పించారు...? అనే దానిపై సరైన సమాధానం కనబడడం లేదు. బౌలింగ్ దళంలో బుమ్రా లేనప్పటి నుంచి భారత్ ఫేస్ అటాకింగ్ బ లహీనంగా మారింది.

## సీమలో అందుబాటులోకి మరో విద్యుత్ రైలు మార్గం

### పరుగులు తీస్తున్న విద్యుత్ రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 25 ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఆదివారం నుంచి నూతన శకం ప్రారంభమైంది. విద్యుత్ రైలు మార్గాలపై రైళ్లు పరుగులు తీస్తున్నాయి. డివిజన్ పరిధిలోని ధర్మవరం-పాకాల 250 కిలోమీటర్ల సెక్షన్‌లో మదనపల్లె గ్రిడ్ నుంచి 6 కిలోమీటర్ల దూరంలోని కురబల కోట ట్రాక్షన్ విద్యుత్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా కల్పించింది.

కొత్తపల్లి పవర్‌గ్రిడ్ నుంచి 17 కిలోమీటర్ల కాలసముద్రం రైల్వే ట్రాక్షన్ సబ్‌స్టేషన్లకు సైతం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరా కల్పించింది. దీంతో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12731 పద్మావతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును, ధర్మవరం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17248 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 25న ఆదివారం నుంచి విద్యుత్ రైలింజన్లతో ప్రారంభిం చారు. అలాగే ఈ నెల 26 సోమవారం నుంచి నర్సాపూర్ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17247 ఎక్స్‌ప్రెస్ రైలును, ప్రస్తుతం నాగర్ కోయిల్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16340 ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 26 నుంచి ముంబై నుంచి నాగర్‌కోయిల్ వెళ్లే నెంబర్ 16339 నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27 నుంచి సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12732 పద్మావతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈ నెల 28 నుంచి ఎండ్ టూ ఎండ్ విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి.

## బిఎఫ్ 7 తీవ్రత భారత్‌లో తక్కువే!

**హైదరాబాద్, డిసెంబరు 25:** చైనాతోపాటు ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ బిఎఫ్ 7 వేరియంట్ తీవ్రత భారత్‌లో ఉండకపోవచ్చని సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యులార్ బయోలజీ (సిసిఎంబి) డైరెక్టర్ వినయ్ కె నందికూరి తెలిపారు. భారత్‌లో ఇప్పటికే సామూహిక రోగనిరోధకత్వ (హెర్డ్ ఇమ్యూనిటీ) వచ్చేసిందని ఆయన పేర్కొన్నారు. బిఎఫ్ 7 గతంలో భారత్‌లో



వ్యాప్తి చెందిన డెల్టా వేరియంట్‌కన్నా ప్రమాదకరమేమీ కాదని ఆయన తెలిపారు. ' మనం ఇప్పటికే అతిపెద్ద డెల్టా వేవ్‌ను చూశాం. వ్యాక్సిన్లు కూడా తీసుకున్నాం. ఆ తర్వాత ఒమిక్రాన్ వచ్చింది. వెంటనే బూస్టర్ డోసులు తీసుకున్నాం. ఇలా ఏ విధంగా చూసినా మనం చైనావారితో పోలిస్తే మెరుగైన స్థితిలో ఉన్నాం. అందువల్ల అక్కడి పరిస్థితి ఇక్కడ తలెత్తకపోవచ్చు అని నందికూరి వివరించారు. అయితే, కొవిడ్ వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కొత్తగా వచ్చే వేరియంట్లకు రోగనిరోధకతను తప్పించుకునే గుణం ఉండొచ్చని ఆయన హెచ్చరించారు. టీకాలు తీసుకున్నా, గతంలో ఇతర వేరియంట్లబారిన పడినప్పటికీ..మళ్లీ కరోనా సోకే ముప్పు ఉంటుందని తెలిపారు. చైనా అనుసరించిన జీరో కొవిడ్ విధానమే ప్రస్తుతం అక్కడ వైరస్ విజృంభించడానికి కారణమని ఆయన తెలిపారు. ఆ దేశంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున జరగకపోవడం తీవ్రతను మరింత పెంచి ఉంటుందని విశ్లేషించారు. భారత్‌లో వృద్ధులకు కూడా బూస్టర్ డోసులు పంపిణీ చేయడాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే, భారత్‌లో మరో వేవ్ వస్తుందా..? లేదా..? అనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. ప్రస్తుత పరిస్థితులనుబట్టి చూస్తే మాత్రం తక్షణమే వేవ్ వస్తుందని చెప్పేంత ముప్పు కనిపించడంలేదన్నారు. ప్రస్తుతం దేశంలో కరోనా నిర్ధారణ పరీక్షలు, చికిత్స, వ్యాక్సినేషన్ అందరికీ అందుబాటులో ఉన్నాయన్నారు.

## రైల్వే బోర్డుచైర్మన్‌గా అనిల్‌కుమార్ లహోటి

### కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం



**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 25 ప్రభాతవార్త :** భారతీయ రైల్వే బోర్డుచైర్మన్, సిఇఓగా అనిల్ కుమార్ లహోటి నియామకాన్ని, కేంద్ర కెబినెట్ నియామకాల కమిటీ ఆమోదముద్ర వేసింది. దీంతో రానున్న 1 జనవరి 2023 నుంచి ఆయన రైల్వే బోర్డు, సిఇఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత రైల్వే బోర్డు చైర్మన్ త్రిపాఠి ఈ నెలా ఖరులో పదవి విరమణ గావించనున్నారు. దీంతో ఆయన స్థానంలో 1984వ బ్యాచ్‌కు చెందిన భారతీయ రైల్వే ఇంజినీరింగ్ సర్వీసు క్యాడర్‌కు చెందిన, ప్రస్తుతం రైల్వే బోర్డు తాజాగా ప్రవేశ పెట్టిన ఐఆర్ఎంఎస్ సభ్యుడిగా విధులు నిర్వర్తిస్తున్న రైల్వే బోర్డు సివిల్ ఇంజినీరింగ్ విభాగం మౌలిక సదుపాయాల కల్పన రైల్వే బోర్డు సభ్యుడిగా పనిచేస్తున్న అనిల్‌కుమార్ లహోటిని, కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ, రైల్వే బోర్డులో అత్యున్నత పరిపాలన అధికార పదవి అయిన రైల్వే బోర్డు చైర్మన్/సిఇఓగా నియ మించింది. అనిల్‌కుమార్ లహోటి ఈ ఏడాది జనవరి 01 నుంచి ఆగస్టు వరకు తన పదవిలో కొనసాగుతారు.

## పదిరోజుల వైకుంఠద్వార దర్శనానికి కొవిడ్ నెగిటివ్, వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి !

### రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనభాగ్యం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచవ్యాప్తంగా మళ్ళీ కోవిడ్ 19 నాల్గవ దశ వ్యాప్తి తీవ్రమవుతున్న హెచ్చరికలతో ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 2023 జనవరి 2వతేదీ నుంచి 11వరకు పదిరోజులపాటు కల్పించనున్న వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులు వేయించుకున్న సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. అంతేగాక వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ లేని భక్తులు దర్శనానికి వచ్చే 48గంటల ముందు కోవిడ్ నెగిటివ్ సర్టిఫికెట్ తీసుకురావాలని సూచిస్తున్నారు. జనవరి 1వతేదీ నూతన ఆంగ్ల సంవత్సరం, 2వతేదీ వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు విచ్చేయనున్న వేలాదిమంది భక్తులు, వివిఐపిలు,విఐపి భక్తులు ఈ నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేసింది. తప్పనిసరిగా మాస్క్‌కూడా ధరించాలని చెబు తున్నారు. ఇప్పటికే పదిరోజుల వైకుంఠద్వార దర్శ నాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆన్‌లైన్‌లో 2వేల శ్రీవాణి బ్రేక్ దర్శ నాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 20వేలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న సామాన్యభక్తులు ఈ టిక్కెట్లు అందుకున్నారు. జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి రోజు తిరుమలలో ఉదయం స్వర్ణరథం, 3వతేదీ ద్వాదశిరోజు ఉదయం పుష్కరిణిలో చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారు. ఈ రెండు ప్రత్యేక ఉత్సవాలకు భక్తులను పరిమితంగానే అనుమ తించి, భౌతిక దూరం పాటించేలా చూడనున్నారు. 2023 జనవరి 1వతేదీ నుంచి 11వరకు వైకుంఠద్వార దర్శనాలకు విచ్చేయనున్న శ్రీవారి భక్తులు మాస్క్‌తప్పని సరిగా ధరించాలని టిటిడి సూచించింది.

**పదిరోజులు కీలకం!:**

కలియుగవైకుంఠం ఏడుకొండల్లో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల తరువాత అత్యంత ప్రాధాన్యత ఉన్న, మోక్షమార్గం తెరిచే వైకుంఠద్వార దర్శనా లకు మరింత ప్రత్యేకత. ఈ కారణంగా జనవరి 1వ తేదీకే తిరుమలకొండకు సామాన్యభక్తులు లక్ష మందికిపైగా చేరుకుంటారు. పెద్దసంఖ్యలో భక్తులు కొండకు వచ్చినా టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతిస్తారు.

మిగిలిన భక్తులు తిరుమలకువచ్చినా వైకుంఠ ద్వార దర్శనం కల్పించలేమని టిటిడి ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో అత్యంత పవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టిటిడి సిద్దమవుతోంది. రానున్న జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా వైకుంఠ ద్వారాలు తెరవనున్నారు.

వైకుంఠ ద్వారాలు తెరచి జనవరి 2వతేదీ నుంచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించ నున్నారు. ఆఫ్‌లైన్‌లో సమయనిర్ధేశిత సర్వదర్శనం రోజుకు 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 20వేలు, శ్రీవాణి విఐపి బ్రేక్ 2వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల మంది వరకు వైకుంఠ ద్వారదర్శం చేయించనున్నారు. ఆ పదిరోజులు అందరి భక్తులకు మహాలఘుదర్శనం లోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు.

అప్పటి పరిస్థితులకు అనుగుణంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు టిటిడి ప్రణాళికలు సిద్ధం చేసింది. ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులు వేయించుకున్న సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి ప్రచారం.




## మరికొన్ని గంటల్లో టైటిల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి , దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య. ఈచిత్రంలో మాస్ మహారాజా రవితేజ కూడ నటిస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలకు అనూహ్య స్పందన వచ్చింది.. ఇపుడు ఈనెల 26న ఈచిత్రం టైటిల్ సాంగ్‌ను విడుదల చేయనున్నారు. ఈమేరకు మేకర్స్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో మెగాస్టార్ సూపర్‌లుక్‌లో ఆకుట్టుకుంటున్నారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వచ్చేఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేస్తారు: అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ ప్రధానపాత్రలో నటించిన సినిమా బట్టర్‌ప్లై.. ఈసినిమాలో భూమికా చావ్లా, రావు రమేష్, నిహాల్ కోదాటి కీలకపాత్రలో నటిస్తున్నారు. జెన్‌నెక్ట్ మూవీస్ పతాకంపై రవిప్రకాష్ బోడపాటి , ప్రసాద్ తిరువల్లూరి, ప్రదీప్ నల్లిమిల్లి నిర్మించారు.. ఘంటా సతీష్‌బాబు దర్శకుడు.. తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈనెల 29న



డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదలకానుంది. ఈసందర్భంగా ఆదివారం యూనిట్ మీడియాతో మాట్లా డింది.. అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, గత ఏడాడి డిసెంబర్‌లో సినిమా షూటింగ్ స్టార్ట్‌చేశామని సరిగ్గా నెలరోజుల్లో పూర్తిచేశామన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కోసం ఏడాది టైం తీసుకుని క్వాలిటీగా చేశారన్నారు. ఈచిత్రంలో గీత అనే పాత్రలో నటించానని అన్నారు. చాలా ఎమోషనల్‌గా ఉంటుందన్నారు. గీత క్యారెక్టర్‌లో నటించటం చాలెంజింగ్‌గా అన్పించిందన్నారు. ఈ ఏడాది సెకండాఫ్ తనకు చాలా బాగా కలిసి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అర్విజ్, నిర్మాత ప్రసాద్, దర్శకుడు ఘంటా సతీష్‌బాబు, హీరో నిహాల్ మాట్లాడారు.

## క్రైమ్ థ్రిల్లర్‌గా 'జాన్ సే'




క్రతి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా ఎస్.కిరణ్‌కుమార్ స్వీయ దర్శకత్వం లో జాన్‌సే చిత్రాన్ని రూపొంది స్తున్నారు. కథస్క్రీన్‌ప్లే కూడ కిరణ్ కుమార్ అందిస్తున్నారు.. ఈచిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. వైఎస్ వైష్ణవి సమర్పిస్తున్న ఈ చిత్రంలో థ్రిల్లింగ్ అంశాలతోపాటు లవ్‌స్టోరీకూడ కీరోల్ ప్లే చేస్తోంది.. యువ జంట అంకిత్, తన్వి జంటగా నటిస్తున్నారు.. ఉత్కంఠ రేపే థ్రిల్లింగ్ అంశాలతో జాన్‌సే రూపొందుతోంది.. ఆద్యంతం ప్రేక్షకులను అలరించేలా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం తప్పకుండా ప్రేక్షకులను ఆకట్టుకుం టుందని దర్శకుడు కిరణ్‌కుమార్ నమ్మకంగా చెప్పారు. ఈచిత్రం చిత్రీకరణను పూర్తిచేసు కుంది.. సచిన్ కమల్ సంగీతం అందిస్తు న్నారు.. జనవరి మొదటి వారంలో ఫస్ట్‌సాంగ్ ను విడుదల చేయనున్నారు. సమ్మర్ స్పెషల్‌గా ఈచిత్రం విడుదల కానుంది



## నైట్ పార్టీలో మెరుపు

ఇటీవల పలు ఈవెంట్లలో సెలబ్రిటీల సందడి తెలియంది కాదు.. ఎక్కడైనా ఈవెంట్ జరుగుతూ ఉందంటే చాలు ర్యాంపు షోకి భామలు రెడీఅయి పోతున్నారు. తాజాగా అలాంటి ఘటన జరిగింది,. ఆమ ఎవరో కాదు ప్రముఖ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్..ఈ భామ ఆ వేడుకలో తళుకు బెళుకులు హాట్ టాపిక్ గా మారాయి.. మిరుమిట్లు గొలిపే మెరూన్ అందాలతో అందరి లోనూ గుబులు పుట్టించింది.. ప్రగ్య కొత్త లుక్‌లో ఎంతో బ్యూటిఫుల్ గా కన్పించింది.. ఈ కార్యక్రమానికి సంబం ధించిన వీడియో లో ఈ భామ నడుము అందాలను ఆవిష్కరించటం ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్‌గా నిలిచింది.. కాగా తన స్నేహి తురాలు, రకుల్ ప్రీత్‌సింగ్ ఫ్రెండ్ భగాన్నీ బర్త్‌డే వేడుకలో ప్రగ్యా ఈ సర్‌ప్రైజ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేను ఎపుడూ మంచి డ్రెస్సింగ్‌ను ఇష్టపడతాను.. నేను మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించాను.. ప్రిపేర్ అయ్యేప్రక్రియ మొత్తాన్ని ఆస్వాది స్తాను. అంటూ ఈ ఈవెంట్ షోస్టాపర్‌గా నిలిచిందీ భామ.

## సీనియర్ నటుడు చలపతిరావు కన్నుమూత



టాలీవుడ్‌లో వరుస విషాదాలు కలచివేస్తున్నాయి..తాజాగా చలనచిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నటుడు చలపతిరావు (79) శనివారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు.. విలన్ పాత్రలతోపాటు అద్భుత హాస్యం పండించగల చతురుడు ఆయన దాదాపు 600 సినిమాల్లో నటించారు. విభిన్న పాత్రల్లో అలరించారు.. చలపతిరావు 1990నలో విలన్‌గా రాణింఆచరు. ఇటీవల పలు బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో పలు సహాయక పాత్రల్లో మెప్పించారు.. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఆయన పరిశ్రమలో నటుడిగా ఎదిగారు. ఆయన స్వస్థలం కృష్ణాజిల్లాలోని బలిపర్రు.. కాగా చలపతిరావు కుమారుడు రవిబాబు టాలీవుడ్‌లో నటుడు, దర్శకుడు, నిర్మాతగా ఉన్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని రవిబాబు నివాసంలో చలపతిరావుభౌతిక కాయ్యాన్ని పలువురుచిత్ర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. చలపతిరావు కుమార్తె అమెరికాలో ఉంటున్నారు .అమెకు ఇక్కడకు చేరుకోగానే చలపతిరావు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## చైతూ 'కస్టడీ' అప్‌డేట్స్



అక్కినేని హీరో నాగచైతన్య తదుపరి చిత్రం 'కస్టడీ' ద్విభాషా చిత్రంగా రూపొందు తోంది. యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి మానాడు ఫేం వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తు న్నారు. వచ్చే ఏడాది




జనవరి 1న సినిమా కు సంబంధించిన బ్లాస్టింగ్ అప్‌డేట్‌ను విడుదల చేయను న్నట్టు మేకర్స్ తెలిపారు. నెటిజన్లు అంతా టీజర్ గురించేనని భావిస్తు న్నారు. అదే నిజమా? కాదా? అనే తెలియాలంటే వేచిచూడాల్సిందే ఈ పోలీసు డ్రామాలోన చైతూ సరసన హీరోయిన్‌గా కృతిశెట్టి నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రానికి ఇళయరాజా యువన్ శంకర్ రాజా సంగీత దర్శకులుగా వ్యవహరిస్తున్నారు.



## అందాల సోయగం

అందాల భామ శ్రీలీల తన రెండోసినిమా మాస్‌మహారాజా రవితేజ 'ధమాకా'లో ఆఫర్ దక్కించు కుంది. తాజాగా విడుదలైన ఈచిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుది. అంతేకాదు శ్రీలీలకు మంచి పేరుతెచ్చిం ది.. ఈచిత్రం లో ఆమె మైండ్ బ్లోయింగ్ అం దాలు, చురుకుదనం, నటనా నైపణ్యం ఇలా విధాలు గా ప్రశంసలు దక్కించుకుంది.. ఆమె నటనకు థియేటర్లలో ప్రేక్షకులు మైమరచిపోతు న్నారని అంటున్నారు. దీంతో ఈనెలాఖరులోనే ఆమెకు దాదాపు నాలుగు ఆఫర్లు రాస్తున్నాయనే టాక్ విన్పి స్తోంది.. ప్రస్తుతం ఆమె అనగనగా ఒక రోజు, జూని యర్..వంటి రెండు తెలుగు చిత్రాల్లో నటిస్తోంది.

## మన మూలాలను మర్చిపోకూడదు: సరయు

యంగ్ హీరో నిఖిల్ నటించిన తాజా చిత్రం 18 పేజెస్.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది..సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహించారు. సుకుమార్ రైటింగ్స్ నుంచి ఈచిత్రం వచ్చింది. తాజాగా విడుదలైన ఈచిత్రం సూపర్‌హిట్ టాక్ అందుకుంది.



ఈసందర్భంగా ఈచిత్రంలో నటించిన సరయు మీడియాతోమాట్లాడింది. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం సక్సెస్‌ను చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నాను.. బాగి క్యారెక్టర్‌కు మంచి పేరు వచ్చింది. . వరుసగా ఫోన్‌కాల్స్ వస్తూనే ఉన్నాయి..ఈసినిమా జరిగి రెండేళ్లు అయ్యిది. ఇపుడు సినిమా రిలీజ్ అయ్యాక మంచి అప్లాజ్ వస్తోంది.. నా యూట్యూబ్ వీడియోస్ వలనే ఈ సినిమాలో అవకాశం వచ్చింది.. గీతా ఆర్ట్స్ నుంచి కాల్ వచ్చింది.. మొదట్లో నమ్మబుద్ది కాలేదు. వెళ్లి అటెండ్ అయి ఆడిషన్ ఇచ్చాను సెలక్ట్ అయ్యాను.నిఖిల్‌తో వర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.. నిఖిల్‌తో వర్క్‌చేయ టం చాలా హ్యాపీ అన్పించింది.. ఈసినిమాలో బాగి రోల్‌చెప్పినపుడు ఐ వజ్ సో ఎక్స యిటెడ్.. ఇది నాకు చాలెంజింగ్‌గా అన్పిం చింది.. నా వీడియోస్ కూడ అలాగే డిఫరెంట్‌గా ఉంటాయి. సూర్యప్రతాప్‌గారు గ్రేట్ డైరెక్టర్ ఆయనతో వర్క్‌చేయటం పెద్ద డైరెక్టర్‌తో వర్క్‌చేస్తున్నాం అనే ఫీలింగ్ వచ్చేది కాదు. ఆయనెపుడు సెట్‌లో జోక్స్‌వేస్తూ ఉండేవారు. మంచి కాన్సెప్ట్ వస్తూ యూట్యూబ్ కంటిన్యూ చేస్తాను.. మన మూలాలను మనం మర్చిపోకూడదు.. కాబట్టి మంచి కాన్సెప్ట్ వస్తే యూట్యూబ్ వీడియోస్‌ను కచ్చితంగా చేస్తా.

## ఫ్యాన్స్‌కోసం వీడియో సెల్ఫీ

కోలీవుడ్ స్టార్‌హీరో ఇళయదళపతి విజయ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ వరిసుపై ఆయన ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ అందరిలో భారీ అంచనాలు ఉన్నాయి.. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. తమన్ సంగీతం అందిస్తున్నారు.. వరిసు మూవీ ఆడియో లాంచ్ చెన్నైలో అద్భుతంగా



నిర్వహించారు.. ఈ వేడుకకు సింపుల్ కాస్ట్యూమ్స్‌తో వచ్చిన హీరో విజయ్, తన అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. వారందరితో కలిసి ఒక సెల్ఫీ దిగారు. ఇక విజయన వీడియో తీస్తున్నంతసేపు అభిమానుల హర్షధ్వానాలు మార్మోగుతున్నాయి.. ఆ వీడియోలు తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. విజయన ప్రస్తుతం ఆ సెల్ఫీ వీడియో ట్విట్టర్‌లో విపరీతంగా వైరల్ అవుతూ ఏకంగా 125 కె కు పైగా లైక్స్ దక్కించుకుని దూసుకెళుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈచిత్రాన్ని తెలుగులో వారసుడు పేరుతో విడుదల కానుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పఐ దిల్‌రాజు నిర్మిస్తుండగా, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్, ప్రభు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ జీవితానికి నువ్వే నా కానుక..

టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్‌సింగ్.. తాజాగా ఆమె స్నేహితుడు జాకీ భగాన్నీ పుట్టిన రోజు సందర్భంగా పలువురు సెలబ్రిటీలు పార్టీకి హాజరయ్యారు. ఇదే పార్టీలో రకుల్ వైట్ అండ్ సిల్వర్ కలర్ షార్ట్ ఫ్రాక్‌లో మెరుపులు చిందించింది.. రాకు తాజా ఫొటోషూట్‌తోపాటు మరో అందమైన ఫొటోను సోషల్ మీడియాలో షేర్‌చేసింది.. ఈ ఫొటోలో రకుల్ ఫ్లోరల్ డిజైన్ ఫ్రాక్‌లో



కన్పించగా, వైట్ షర్ట్‌లో జాకీ లవర్‌బోయ్‌ని మరిపించాడు. శాంటా నాకు మంచి కానుక అందించింది. ఈ జీవితానికి నువ్వే నా కానుక.. హ్యాపీ బర్త్‌డేఉ మైడ లవ్..నా జీవితంలో ఆనం దం ప్రశాంతతను నింపిన నా చెలి కాడవు. నేను సైలెంట్ అవ్వటానికి కారకుడవు నువ్వు., ఎల్లప్పుడూ ఇలా చిరునవ్వుతో జీవన మాధుర్యాన్ని ఆస్వాదించేందుకు కారకుడవు.. అంటూ జాకీపై ప్రేమను కురిపిం చిందీ భామ..కాగా రకుల్ ప్రస్తుతం జాకీ భగ్నానీ నిర్మిస్తున్న వరుస చిత్రాల్లో హీరోయిన్‌గా నటించనుంది..

## 'రాజయోగం' నుంచి మరో సాంగ్

సాయి రోనక్, అంకిత సాహా, బిస్మి నాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజయోగం.. ఈచిత్రాన్నిశ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తు న్నారు.. ఈసినిమా ఈనెల 30న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈసినిమాలోని చూడు



చూడు పాటను శ్రీకాంత్ విడుదలచేశ్వారు.. ఈ పాటకు రెహమాన్ సాహిత్యం అందించారు. అరుణ్ మురళీధరన్ స్వరపరిచారు.. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుందన్నారు. గ్రాండ్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోందన్నారు. పాటను రిలీజ్ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. అజయ్ ఘోష్, ప్రవీణ్, గిరి, భద్రం, షకలక శంకర్ తదితరులు నటిస్తున్నారు.

# ఈ కళారూపాలతో మినీ మ్యూజియం..



పాత తరం వాడిన వస్తువులు నేటి తరానికి తెలియజేయాలనే ఆరాటం ఆమెది.. అవి బొమ్మల రూపంలో ఉంటే బుజ్జాయిల మనసు దోచేస్తాయను కున్నారు. అందుకే, అలనాటి సామగ్రి తయారీకి, సంఘటనలను తెలిపే ఘట్టాల నిర్మాణానికీ 'వృథా'నే ముడి సరకుగా ఎంచుకున్నారు. అలా.. చిత్తుకాగితం నుంచి చీపురుపుల్ల వరకూ వ్యర్థాలెన్నో ఆమె ఏతిలో సూక్ష్మ కళారూపాలుగా మారిపోయాయి. విశాఖకు చెందిన రమాదేవి తన సృజన ప్రయాణాన్ని తెలుసుకుందాం..

కట్టెల పొయ్యి, పందిరి మంచం, పూరిపాక, కోళ్ల గూడు.. వంటివి ఇప్పటి పిల్లలకు తెలుసా. గ్రామీణ వాతావరణంలో పెరగకపోయినా.. అదెలా ఉంటుందో తెలుసా అంటే లేదనే చెప్పాలి. పండగలు ఒకప్పుడు ఎలా జరిగేవో కనీసం చెప్పే వారైనా ఉన్నారా.. అంటే ఆ పరిస్థితి లేదు. అందుకే ఇవన్నీ మినియేచర్స్ ద్వారా చెప్పాలనుకున్నాను. చిన్నప్పటి నుంచి నాకు బొమ్మలంటే ఇష్టం. 12వ ఏట నుంచి బంక మట్టితో బొమ్మలు చేయడం అలవాటు. పెళ్లయ్యాక వాటి తయారీ నాకు గుర్తింపును ఇస్తుందని మాత్రం ఊహించలేదు. మాది కాకినాడ దగ్గర పిఠాపురం. డిగ్రీ చదువుతున్నప్పుడే పెళ్లయింది. మా వారిది ప్రభుత్వోద్యోగం. పై చదువులు చదవాలని ఉన్నా కుటుంబ బాధ్యతలతోనే కాలం గడిచిపోయింది.

**ఇతర రాష్ట్రాల నుంచీ...** వీటన్నింటి మధ్యా నాకో గుర్తింపు వచ్చేలా చేసింది ఈ కళే. 30 ఏళ్ల కిందటే ఆయన ఉద్యోగరీత్యా విశాఖకు వచ్చాం. అప్పట్లో మా బాబు కోసం చిన్న చిన్న ఆకృతుల్ని చేయడం మొదలు పెట్టా. పాతపత్రికలు, మట్టి, చీపురు పుల్లలు ఒకటేంటి.. వృథావన్నీ వాడాను. వాటితో మంచాలు, టేబుళ్లు, పింగాణి గిన్నెలు, చెంచాలు, కత్తులు, కుర్చీలు, వీణ, తాజ్‌మహల్, కుట్టుమిషన్ వంటి ఎన్నో తయారు చేశాను. ఆ ఫొటోల్ని ఫేస్‌బుక్, వాట్సాప్‌లో పెట్టేదాన్ని. వివాహాలు, పుట్టిన రోజు వేడుకల్లో బహుమతులుగానూ ఇచ్చేదాన్ని. అవి చూసి స్నేహితులూ, బంధువులూ మాకూ




చేసిపెట్టమని అడిగే వారు. నేను చేసిన కళాకృతులు బాగున్నాయని ఆ నోటా ఈ నోటా పాకడంతో.. ఏదేళ్లుగా ఢిల్లీ, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాల నుంచీ ఆర్డర్లూ వస్తున్నాయి.



**200 మంది పిల్లలకి నేర్పించా...** దీన్ని వ్యాపారం కంటే కళగా, కాలక్షేపంగా చేయడమే నాకిష్టం. దీన్ని పిల్లలకు పరిచయం చేయాలనేది నా లక్ష్యం. అందుకే ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేదాన్ని. అక్కడ ఆసక్తి ఉన్న పిల్లల్ని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టా. అలా నా దగ్గర 200 మంది పిల్లలు నేర్చుకున్నారు. కుట్లు, అల్లికలు ఫ్యాబ్రిక్, తంజావూర్ పెయింటింగ్స్ వంటివీ నేర్పిస్తా. కళాశాలల్లో స్కిల్ డెవలప్‌మెంట్ తరగతులు నిర్వహించా. ఈ కళారూపాలతో మినీ మ్యూజియం రూపొందించాలన్నది నా ఆకాంక్ష. ❑

# 11వ పాశురం



**కుత్తువిళక్కెరియ కోట్టుక్కాల్ కట్టిన్మేల్**
**మెత్తెన్ఱ నఞ్చశయనత్తిన్ మేలేఱి.**
**కొత్తలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగైమేల్**
**వైత్తుక్కిడన్దమలర్‌మార్ పా! వాయ్ తిరవాయ్,**
**మైత్తడం కణ్ణినాయ్‌నీ ఉన్ మణాళనై.**
**ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్‌కాణ్,**

## తిరుప్పావై

**ఎత్తనై యేలుమ్ పరివాత్త కిల్లాయాల్,**
**తత్తువమన్ఱు తగవేలో రెమ్బావాయ్**

**భావం:** గోపాలవంశము, లేగదూడలతో, అనేకమైన ఆవులతో, శత్రువులను యుద్ధములో గెలవగల శక్తి గలవారు. పాలు పితుక గలది. ఆ వంశములో జన్మించిన ఆ గోపిక. బంగారు తీగలాగున్నది. పుట్టలోనున్న పామును పోలిన నితంబములు గలది. అడవిలోని నెమలివలె అందమైన కురులు గలది. 'కదలకుండ పలుకకుండ నీవు ఏ ఉద్దేశ్యంతో నిదురించుచున్నావు. దీని అర్థమేమి? ఓ సంపన్నురాలా! బంధువులందరును, చెలికత్తెలందరును నీయింటిముందు నిలిచియున్నారు. వారు మేఘవర్ణుడైన శ్రీకృష్ణుని నామములను పాడుతున్నారు.' అని వెలుపలి గోపికలు లోపలి మరొక గోపికను ఆహ్వానిస్తున్నారు.

**ఫలం:** ఆత్మసౌదర్యం లభస్తుంది'

# రాత్రి భోజనంలో చపాతీలే ..

రాత్రివేళ చపాతి తినేవారికి డాక్టర్లు కొన్ని సూచనలు చేస్తున్నారు. వారు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.

**రాత్రిల్లు భోజనం తిన్న తర్వాత..** వెంటనే పడుకోవద్దని డాక్టర్లు చెబుతుంఆరు. కనీసం గంటన్నర తర్వాతే పడుకోమంటారు. రాత్రివేళ అన్నం తింటే షుగర్ లెవెల్స్ పెరిగిపోతాయనీ, బరువు



పెరిగిపోతారనీ ఇలా చాలామంది అన్నం తినాలా వద్దా అని డౌట్ పడుతూ ఉంఆరు. ఐతే అన్నం బదులు.. చపాతీలు తినమంటున్నారు డాక్టర్లు. దీని వల్ల చాలా లాభాలున్నాయి. చపాతీఐలతే. ఎంత నిల్వ ఉన్నవి తంటే అంత ఎక్కువ ఆరోగ్యం. అంటే ఉదయం చేసుకున్న చపాతీ లను రాత్రిపూట తిన్నా పర్వాలేదు. అదీ కాక చపాతీలు వేగంగా అరగవు. నెమ్మదిగా జీర్ణం అవుతాయి. అందువల్ల బ్లడ్‌లో షుగర్ లెవెల్స్ ఒక్కసారిగా పెరగవు. దానికి తోడు.. రాత్రివేళ జీర్ణక్రియా వ్యవస్థ నెమ్మదిగా సాగు తుంది. అందువల్ల రాత్రివేళ చపాతీలు తినడమే బెటరంటున్నారు డాక్టర్లు.

**బరువు తగ్గాలనుకునేవారు..** చపాతీలను ఎక్కువ నూనె కాకుండా తక్కువ నూనెతో కాల్చుకోవాలి అసలు నూనె వెయ్యకుండా కూడా చేసుకోవచు . అన్నం కంటే పాతీ ఎక్కువ ఎనర్జీ ఇస్తాయి. కాబట్టి రెండు లేదు మూడు చపాతీలు మాత్రమే తినాలి. అక్కోంటే చపాతీల్లో కొవ్వు పదార్థాలు ఉండవు. పైగా గోధుమల్లో ఐరన్ ఎక్కువ కాబట్టి.. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. అది గుండెకు మేలు చేస్తుంది. బయటి మార్కెట్లలో అమ్మే గోధుమ పిండిలో మైదా కూడా కలుపుతారు. మైదా ఉన్న గోధుమ పిండి ఆరోగ్యాఇకి ప్రమాదకంర. మీరు గోధుమపిండి కొనుక్కునేప్పుడ బ్రాండెడ్ కంపెనీది కొనుక్కోంది. దానిపై మైదా 0పర్సెంట్.. గోదుమ 100 పర్సెంట్ అని రాసి ఉంటాలి. అలాంటి గోధుమ పిండితో అనారోగ్యాలు రావు.భోజనం చేశాక ఎలాగైతే ఓ గంటన్నర తర్వాత నిద్రపోతారో.. చపాతీలు తిన్నాకూడా.. గంటన్నర తర్వాతే నిద్రపోవాలి. అలాగే రోజూ టైమ్ ప్రకారం రాత్రివేళ చపాతీలు తినాలి. రాత్రి 7 తర్వాత 10లోపే తింటే ఎంతో ఆరోగ్యం అంటూన్నరు నిపుణులు ఉదయం వేళ కూడా పాతీలు తంటే మంచిదే. కానీ చాలా మంది ఆత్రి వేల్లే వాటిని తినేందుకు ఇష్టపడ తారు. చపాతీల్లో కర్రీ కోసం రోజూ ఆలూ కర్రీనే వాడొద్దు.ఆలూ ఎక్కువ తింటే లావయ్యే ప్రమాదం ఉంటుంది. అందు వల్ల ఒక్కో రోజు ఒకోం రకమైన కర్రీని వాడితే. అన్ని రకాల పోషాలూ బాడీకి అందుతాయి.



**చెలి చిట్కా**

గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నానబెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

# అందాన్ని పెంచే ..

ఆహారంతో ఆరోగ్యమే కాదు అందాన్ని పెంచుకోవచ్చు. ఆహారం ద్వారా లభించే పోషకాలు చర్మాన్ని లోపల నుంచి తళుక్కుమనేలా చేస్తాయి. చలికాలంలోనూ మృదువైన చర్మం సొంతం కావాలంటే ఏమేం తినాలో చెబుతున్నారు. చర్మనిపుణులు చెప్పుతున్నారు.. ఈ సీజన్‌లో చర్మసంరక్షణ కోసం వారుసూచిస్తున్న సలహాలివి..

**క్యారెట్లు:** నీటిలో మిటమిన్ సి ఎక్కుగా దొరుకుతుంది. ఇది కొల్లాజెన్ ప్రొటీన్ తయారీకి ఉపయోగపడుతుంది. కొల్లాజెన్ ప్రొటీన్ చర్మాని దృడంగా, వదులుగా మారుస్తుంది.

**పాలకూర:** మెరిసే చర్మం కావాలనుకుంటే పాలకూర తప్పనిసరిగా ఆహారంలో ఉండాల్సిందే. దీనిలో విటమిన్ ఎ, సి, యాంటి ఆక్సిడెంట్లు అన్ని రకాల స్కిన్ ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి. దీనిలోని ఐరన్ రక్తహీనతను నివారించి, పాలిపోయిన చర్మానికి రంగును ఇస్తుంది.



**అవకాడ:** వీటిలో ఆరోగ్యకరమైన నూనెలు, విటమిన్ ఇ రెండూ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి చర్మ కణాలు సమర్థంగా పని చేసేందుకు దోహదపడతాయి.

**బాదం:** ఇవి చర్మానికి తేమ అందించి పొడిబారకుండా చూస్తాయి. వీటిలో సమృద్ధిగా లభించే విటమిన్ ఇ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది.

**గ్రీన్ టీ:** యాంటీ ఆక్సిడెంట్లతో నిడిన ఈ టి ప్రీరాడికల్స్‌ను తొలగించి చర్మాని కాంతివతం చేస్తుంది. అంతేకాదు ముడతలు, గీతలను మాయం చేస్తుంది. ❑

# టైర్ల పూల తోట



పాత టైర్లకు రంగులు వేసి ఫర్నిచర్‌గా వాడుతుండటం చూసే ఉంటారు. వీటిలో ఓ చిన్న పాటి తోటను పెంచొచ్చు. ఇంటికి అందాన్ని తెచ్చేలా మార్చేయొచ్చు. ఎలాగంటే..

టైర్లకు ముందుగా ముదురు, లేతవర్ణాల పెయింటింగ్ వేసి ఆరనివ్వాలి. వీటిని వరసగా రంగులకు తగినట్లుగా ఆకర్షణీయంగా కనిపించేలా తోటలో సర్దుకోవాలి. వీటిలో సేంద్రియ ఎరువు కలిపిన మట్టి నింపాలి. ఆ తర్వాత టేబుల్‌రోజ్, ఆమంతి, బంతి వంటి పూల మొక్కలను నాటాలి. తక్కువ కాలంలోనే పూలు పూసే మొక్కలైతే మంచిది. టైర్ల మధ్య వర్ణమయమైన పూలతో మొక్కలు తోటకే అందాన్ని తెస్తాయి. ఆకర్షణీయంగానూ కనిపిస్తాయి. అలాగే కూరగాయలు, ఆకుకూరలు కూడా నాటుకోవచ్చు. కొత్తగా అనిపిస్తాయి. తొట్టెలకు భిన్నంగానూ ఉంటాయి. ఎండపడే చోట వీటిని ముందుగానే సర్దతే చాలు. ఆ తర్వాత కదపాల్సిన పని ఉండదు.





**చిరుతోటగా..** దీనికి నాలుగు టైర్లు ఉంటేచాలు. ముందుగా మూడింటిని సగానికి అర్ధచంద్రా కారం వచ్చేలా కోయాలి. ఒక టైరును మధ్యలో ఉంచి చుట్టూతా ఈ ముక్కలను అందంగా సర్దాలి. మధ్య టైరులో పొడవుగా, గుబురుగా పెరిగే క్రోటన్స్ మొక్కను నాటి. చుట్టూతా టైర్లముక్కల లోపల త్వరగా పూలుపూసే క్రోటన్స్, చామంతి వంటి పూల మొక్కలను చాటుకుంటే చాలు. చూడ దానికి చిరుతోటలా అనిపిస్తుంది. ఈ టైర్లన్నింటికీ ఒకే వర్ణం వేస్తే చూడముచ్చటగా ఉంటుంది. ఒకే పెద్ద టైరుకు ముదురు, లేత వర్ణాల్లో డిజైన్లు వేసి ఆరనిచ్చి మట్టి నింపాలి. ఇందులో కాక్టస్ మొక్కలు అయిదారు రకాలను టైర్‌లోపల నాలుగువైపులా నాటాలి. నిండుగా రకరకాల మొక్కలతో టైరు ఆకర్షణీయంగా ఉంటుంది. దీనికి బాల్కనీ, ముందు గది మూలగానూ ఉంచొచ్చు. ఎక్కువగా నీటి అవసరం ఉండని మొక్కలనే దీనికి ఎంచుకొంటే బాగుంటుంది. ముదురు వర్ణం వేసిన టైర్లకు పైన చిన్న కొంకీ ఏర్పాటు చేసి గోడకు వేలాడదీసి, అందులో కాస్తంత మట్టివేసి తీగజాతి పూల మొక్కలను వేస్తే చాలు. కిందకు వేలాడుతూ పూలతో తొట్టె నిండుగా కనిపిస్తుంది. పెరటి గోడకు ప్రత్యేక అందం వస్తుంది. ❑



# పిల్లల చేతికి ఫోన్..


ఇది స్మార్ట్‌ఫోన్ యుగం. అందరి చేతిలో ఫోన్ ఉండాల్సిందే. అప్పుడే పుట్టిన పాపాయి ఏడుపును ఆపాలన్నా.. రెండో తరగతి పిల్లాడు హోంవర్క్ చేయనని మారాం చేస్తుంటే దానిని ఆపాలన్నా.. వారి చేతుల్లోకి ఫోన్ వెళ్లాల్సిందే. పిల్లల్ని అంతగా బానిసలు చేసిన ఈ మాయదారి కిలాడీ.. వారి ఎదుగుదల కూడా ప్రభావితం చేస్తుందనే వాస్తవాన్ని గ్రహించిన తల్లిదండ్రులెంతమంది?



- మా పిల్లలు ఇంట్లో అల్లరి బాగా చేస్తున్నారండి. అస్సలు మా మాటే వినడం లేదు. చదవమటే చదవడం లేదు. ఏ పని చెప్పినా చేయడం లేదు. కానీ మొబైల్ ఇస్తామంటే మాత్రం అన్నీ చేస్తున్నారు. మా అబ్బాయి మాత్రం అన్నం తినాలన్నా. చదువుకోవాలన్నా.. ఏం చేయాలన్నా ఫోన్ లేకుంటే అస్సలు చేయడం లేదు. ఇంట్లో వాడి అల్లరి భరించలేక ఫోన్ ఇచ్చేస్తున్నాం. ఇవీ నేటి కాలపు తల్లిదండ్రులు చెప్పే కారణాలు. చిన్న పిల్లలను ఫోన్లకు దూరంగా ఉంచాలని. దాని ద్వారా విడుదలయ్యే కాంతి వారికి నష్టం చేకూరుస్తుందని అంతేగాక వారి బావోద్వేగాలను అది ప్రభావితం చేస్తుందని నిపుణులు మొత్తుకుంటున్నా తల్లిదండ్రులు ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. కానీ అది వారి ఎదుగుదల మీద ప్రభావం చూపుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.
- గతంలో .. స్మిర్ట్ ఫోన్ల యుగం రాకమునుపు ఇంట్లో టివి ఉన్నా.. పిల్లలు కొంచెం కంట్రోల్‌లో ఉండేవాళ్లు. అంతేగాక ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు కావు ఇంట్లో.. నాన్నమ్మ, తాతయ్య, బాబాయ్, పిన్ని, అన్నాతమ్ముళ్లు, అక్కా చెల్లెలు అందరూ ఉండేవాళ్లు. కానీ ఇప్పుడంతా సోలో.. ఒకటే కుటుంబం.. నలుగురే మనుషులు. అందులో తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగం చేయాల్సిందే. దీంతో పిల్లలు ఒంటరి వారవుతున్నారు. అదే పిల్లలకు ఫోన్లకు బానిసలయ్యేలా మారుస్తున్నది.
- ఫోన్‌ను ఎక్కువగా చూడటం ద్వారా పిల్లల కళ్ల మీద ఎఫెక్ట్‌పడే ప్రమాదం ఉంది. అంతేగాక అందులో వాళ్లు ఆడే గేమ్స్.. ఆన్లైన్ వీడియోలు.. ఆరి బావోద్వేగాల మీద ఎంతో ప్రభావితం చూపుతాయి. చిన్న వయసులో పిల్లలు ఏది చూసినా అదే నిజమని భావిస్తారు. ఆ పాత్రలలో తమను తాము ఇమిటేట్ చేసుకుంటారు. అది అత్యంత ప్రమాదకరం. ❑

# ముఖంపై గీతలు మాయం

ముఖం మీద గీతలు, ముడతలు వయసును చెప్పేస్తాయి. వీటిని పోగొట్టేందుకు ఇంటి వదదనే తయారు చేస్తున్న క్యారెట్, సెనగపిండి రోజ్‌వాటర్ ఫేస్‌ప్యాక్ చక్కగా పనిచేస్తుంది అంటున్నారు.



- ఒక గిన్నెలో కొద్దిగా క్యారెట్ తురుము, సగం టేబుల్ స్పూన్ సెనగపిండి. టేబుల్‌స్పూన్ రోజ్‌వార్ తీసుకోవాలి. వీటన్నింటిని బాగా కలిపి ముఖానికి ప్యాక్‌లా రాసుకోవాలి. పదినిమిషాల తరువాత నీళ్లతో కడుక్కోవాలి.
- క్యారెట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ చార్మనికి పోషణనిచ్చి కాంతిమంతంగా మారుస్తాయి.

ఈ ఫేస్‌ప్యాక్ వేసుకోవడం వల్ల తేమ అంది. చర్మం బిగుతుగా మారుతుంది. ముడతలు, గీతలు మాయమవుతాయి. ❑

# ఇమ్యూనిటీకి బూస్ట్

పాలల్లో బెల్లం కలుపుకుని తాగిగే ఇమ్యూనిటికి బూస్ట్ దొరికొనట్లే. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. బెల్లంలో ఐరన్, పాలలోని కాల్షియం పుష్కలంగా ఉంటాయి. కాల్షియం ఎముకలకు గట్టి బలాన్ని ఇస్తుంది. బెల్లంలో సుక్రోజ్, గ్లూకోజ్, ఖనిజాలు ఉంటాయి. బెల్లాన్ని పాలతో కలిపి తీసుకోవడం వల్ల అనేక ప్రయోజానాలు ఉంటాయి. పాలు, బెల్లంలో మినరల్ అధికంగా ఉంటాయి. కాల్షియం ఎముకలకు గట్టి బలాన్ని ఇస్తుంది. బెల్లంలో సుక్రోజ్,గ్లూకోజ్, ఖనిజాలు ఉంటాయి. పాలల్లో లాక్టిక్ యాసిడ్, ప్రొటీన్స్, కాల్షియం, విటమిన్ ఎ, బి, డిలు ఉండడం వల్ల ఆరోగ్యపరంగా ఇవి రెండూ మంచివి. బెల్లం జీర్ణాశయ సంబంధిత వ్యాధులను దరిచేరనివ్వదు. బెల్లం తీసుకున్న వెంటనే జీర్ణమవుతుంది. అంతేగాక పొట్టలో గ్యాస్‌ను ఉత్పత్తి చేయదు.

రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు గోరువెచ్చని పాలల్లో చిన్న బెల్లం ముక్క వేసుకుని తీసుకుంటే హాయిగా నిద్ర పడుతుంది. ఆస్తామా నుండి కాపాడు తుంది. వర్షాకాలం, శీతాకాలం ఆస్తమా ఉన్న వారికి అంత మంచిగా ఉండదు. కారణం వాతావరణంలో ఉండే తేమ వారికి ఊపిరి ఆడనివ్వదు. ఇలాంటి వారు తమ శరీరాన్ని వేడిగా ఉంచుకోవ దానికి బయటకు వెళ్లే ముందు బెల్లం కలిపిన పాలను తీసుకోవాలి. తినగలి గితే నల్ల నువ్వుల్లో బెల్లం వేసి తయారు చేసిన లడ్డులు తీసుకోవచ్చు. ❑



15 చుక్కలు
5 వరకు సరి
చుక్కలు



సి.రాజ్యలక్ష్మి
ఎస్.ఆర్.రావునగర్
హైదరాబాద్



**ముగ్గులకు ఆహ్వానం**

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

# బంగ్లాతో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్

## రెండో టెస్ట్‌ను కైవసం చేసుకున్న భారత్




**మీర్పూర్(బంగ్లాదేశ్):** భారత్ బంగ్లాదేశ్‌మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్‌మూడు వికెట్లు తేడాతో విజయం సాధించింది. శ్రేయస్ అయ్యర్; రవిచంద్రన్ అశ్విన్‌లు చివరివరకూ క్రీజులో నిలిచి భారత్‌ను గెలుపుతీరాలకు చేర్చారు. దీనితో రెండు మ్యాచ్ల టెస్ట్‌సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 145పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్ ఆపసోపాలు పడింది. స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై పరుగులు కూడగట్టడం సవాల్‌గా మారింది. మూడోరోజు చివరిసెషన్‌లో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్23 ఓవర్లు బ్యాటింగ్‌చేసి ఆటముగిసేసరికి 45/4తో నిలిచింది. నాలుగోరోజు ఆదిలోనే మూడు వికెట్లుకోల్పోయిభారత్ కష్టాల్లోపడింది. అదేసమయంలో బ్యాటర్లు శ్రేయస్ అయ్యర్29, అశ్విన్ 42 పరుగులతో నిలకడగా ఆడుతూ కీలకభాగస్వామ్యం తెచ్చారు. అయ్యర్ దూకుడుపెంచి షకీబ్‌వేసిన 41వ ఓవర్‌లో వరుసగా రెండుఫోర్లు బాదాడు. ప్రస్తుతం 42 ఓవర్లు ముగిసేసరికి భారత్ ఏడు వికెట్లనష్టానికి 111 పరుగులతో ఆడుతోంది.
విజయానికి ఇంకా 34 పరుగులు కావాల్సి ఉంది. మెహిదీవేసిన 47 ఓవర్లలో అద్భుతమైన సిక్స్‌కొట్టిన అశ్విన్ అదే ఊపుతో మరో రెండుఫోర్లు కొట్టిభారత్ లక్ష్యాన్ని పూర్తిచేసాడు. ఒకదశలో బంగ్లా బౌలర్ల ధాటికి బ్యాటర్లు చేతులెత్తేశారు. నాలుగోరోజు తొలిసెషన్‌లోనే స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు నష్టపోయింది. మెహిదీవేసిన 30వ ఓవర్‌మూడో బంతికి నిలకడగా ఆడుతున్న అక్షర్‌పటేల్ 34వద్ద ఔట్ అయ్యాడు. బంగ్లా బౌలర్లలో మెహిదీ ఐదు వికెట్లుతీస్తే షకీబ్ రెండు వికెట్లుతీసాడు. బంతి గింగిరాలు తిరుగుతున్న పిచ్‌పై పరుగులు తీయడం సవాలుగా మారి డిఫెన్స్ ఆడటంలో నిపుణులైన పుజారా శుభమన్ గిల్ స్టంపౌట్ అయిపోయారు. కోహ్లీ 22 బంతులాడి ఒక్కపరుగేచేసి వెనుదిరిగాడు. బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగులుచేయగా భారత్ తొలి ఇన్నంగ్స్‌లో 314 పరుగులుచేసి 87 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం బంగ్లా రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకే ఆలౌట్‌కావడంతో భారత్‌కు 145పరుగుల లక్ష్యంనిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో అటుబౌలింగ్ ఇటు బ్యాటింగ్‌తోరాణించిన స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆల్‌రౌండర్‌ప్రదర్శనచేసారు. దీనితోఏ అశ్విన్‌కు మాన్‌ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది. అత్యధికపరుగులుచేసిన మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా ఛతేశ్వర్‌పుజారా ఎంపికయ్యారు. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి భారత్ మరింతచేరువ అయింది.




## బిష్త్ తిరిగి ఇచ్చేస్తే మెస్సీకి

# మిలియన్ డాలర్లు!

**బ్యూనస్ ఏరీస్:** ఖతార్‌వేదికగా ముగిసిన ఫిఫా వరల్డ్‌కప్‌ను అర్జంటీనా కైవసంచేసుకున్న సంగతి తెలిసిందే. జట్టులో అన్నీ తనై నడిపించిన మెస్సీ ట్రోఫీ గెలడంతోపాటు 17 ఏళ్లకలను సాకారంచేసుకున్నాడు. ఫిఫా వరల్డ్‌కప్‌లో మెస్సీ ఏడుగోల్స్‌చేసి బెస్ట్ ఫుట్‌బాలర్‌గా గోల్డెన్‌బాల్ అవార్డు అందుకున్నాడు. ఇక అవార్డు అందుకునే క్రమంలో అరబ్‌దేశాల్లో ధరించే బిష్త్ నల్లకోటును ధరించాడు. మెస్సీ ధరించిన బిష్త్‌ను ఖతార్‌రాజు షేక్‌తమిమ్ బిన్ హమద్ ఆల్‌థానీ స్వయంగా ధరింపచేసారు. ఆ నల్లకోటుధర పదిలక్షల డాల్లు.
అంత విలువైన కోటును మెస్సీకి ఒమన్‌కు చెందిన అహ్మద్ అల్‌బర్వాని అనే ఎంపి బహూకరించాడు. మెస్సీ ధరించిన బిష్త్ వెనక్కి ఇవ్వాలంటూ అహ్మద్ అల్‌బర్వానీ ట్వీట్‌చేసాడు. బిష్త్ ధరిస్తే శౌర్యానికి తెలివితేటలకు ప్రతీక. అయితే మెస్సీ దానిని తిరిగి స్తే ఆతడికి మిలియన్ డాలర్లు అంటే 8.2 కోట్లు ఆఫర్‌గా ఇస్తానని ట్వీట్‌చేసాడు. బిష్త్ మా అరబిక్‌సాంప్రదాయానికి ప్రతీక అని మెస్సీ సాధించిన గొప్పతనానికి గుర్తుగా బిష్త్‌ను తొడిగామని, మాదేశంలో ఉంటేనే బిష్త్‌కు గౌరవం అని అందుకే మెస్సీ బిష్త్ తిరిగి ఇస్తే పదిలక్షల డాలర్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చాడు.

# శ్రీలంకటూర్‌లో పాండ్యాకే కెప్టెన్సీ!

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌చేజార్చుకున్న భారత్ టెస్ట్‌సిరీస్‌ను మాత్రం క్లీన్‌స్వీప్‌చేసింది. వన్డేలో టీమిండియా సారథి రోహిత్‌శర్మకు గాయం అయి తప్పుకున్న సంగతి తెలిసిందే. టెస్ట్‌సిరీస్‌లోకూడా ఆడలేదు. వచ్చే శ్రీలంక సిరీస్‌కు ఆతడు అనుమానమేనని తెలుస్తోంది.
అలాగే కొత్త సెలక్షన్ కమిటీ వచ్చేవరకూ శ్రీలంకతో తలపడే జట్టును కూడా చేతన్‌శర్మ నేతృత్వంలోని పాత సెలక్షన్‌కమిటీయే ఎంపిక చేస్తుంది. వచ్చే జనవరి మూడునుంచి శ్రీలంకతో సిరీస్‌ప్రారంభం అవుతుంది. స్వదేశంలోజరిగే ఈ సిరీస్‌లో భారత్‌కోసం రెండు బృందాలను చేతన్‌శర్మ టీఎం ఎంపికచేస్తుందని సమాచారం. పరిమిత ఓవర్ల సిరీస్‌లో ముఖ్యంగా టి20 సిరీస్‌లో టీమిండియా పగ్గాలను హార్థిక్‌పాండ్యాకు అప్పగించాలని బిసిసిఐ డిసైడ్ అయిందని అంచనా.
రోహిత్‌శర్మ గాయంనుంచి కోలుకునే పరిస్థితి లేకపోవడం, నెమ్మదైన ఆటతీరుతో ఓపెనర్ కెఎల్‌రాహుల్ పట్ల అంత ఆసక్తి కనిపించకపోవడంతో పొట్టిఫార్మాట్‌కు కూడా రాహుల్ పనికిరాడని బిసిసిఐ భావిస్తోంది. టి20 ప్రపంచకప్ సెమిఫైనల్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో రాహుల్, రోహిత్ ఇద్దరూ నిదానంగా ఆడటం వల్లనే భారత్ భారీ స్కోరుచేయలేకపోయింది. ఈక్రమంలోనే ఈఫార్మాట్‌లో రాహుల్‌కెరీర్ దాదాపు ముగిసినట్లేనని బిసిసిఐ భావించింది.

# డోపింగ్‌టెస్టులో దీపా ఫెయిల్

## రెండేళ్లపాటు తప్పని నిషేధం

**న్యూఢిల్లీ:** భారత జిమ్నాస్టిక్స్ అథ్లెట్ దీపాకర్మాకర్ డోపింగ్ టెస్టులో ఫెయిల్ అయింది. యాంటి డోపింగ్‌టెస్టులో ఫెయిల్‌కావడంతో రెండేళ్ల నిషేధాన్ని ఎదుర్కొంటున్నది. ఇంటర్నేషనల్ జిమ్నాస్టిక్స్ సమాఖ్య జిమ్నాస్టిక్స్ భారత ఫెడరేషన్, నేషనల్ యాంటిడోపింగ్ ఏజెన్సీ నిర్దేశించిన మార్గదర్శకాలు దీపా కర్మాకర్ అనుసరించడంలో విఫలం అయిందని తేలింది. అయితే శాయ్‌కానీ భారత ఫెడరేషన్‌కాని దీపా నిషేధంపై అధికారిక ప్రకటన రాలేదు. జాతీయ అంతర్జాతీయ క్రీడాపోటీల్లో పాల్గొనే అథ్లెట్లు రిజిస్టర్డ్ టెస్టింగ్‌పూల్ కింద రిజిష్టరుచేసుకోవాలి. ఇలా రిజిస్టరు అయిన ప్రతి అథ్లెట్‌ప్రతి ఏడాది యాంటిడోపింగ్ టెస్టుకోసం నమూనాలు సమర్పించాల్సి ఉంటుంది.
శాంపిల్స్ మర్పించకపోతే వారిపై ఏడాదినుంచి రెండేళ్లవరకూ నిషేధం విధిస్తారు. 2016 రియో ఒలింపిక్స్‌లో నాలుగోస్థానంలో నిలిచిన దీపా కర్మాకర్ తృటిలోపతకం మిస్‌చేసుకుంది. 2014 కామన్‌వెల్త్‌గేమ్స్‌లో రజతం, 2015 ఏసియన్ ఛాంపియన్‌షిప్స్‌లో దీపా కర్మాకర్ రజతం సాధించింది.
2018 ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ వరల్డ్‌కప్‌లో మెర్సిన్‌లో స్వర్ణం గెలిచిన ఆమె కొట్‌బస్‌లో రజం సాధించింది. 2015లతో అర్జున అవార్డుపొందిన దీపా 2016లో ప్రతిష్టాత్మక మేజర్‌ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డుసాధించింది.




## ప్రపంచటెస్ట్ ఛాంపియన్‌షిప్

# పాయింట్లపట్టికలో నంబర్ 2 భారత్

**ఢాకా:** బంగ్లాదేశ్‌తోజరిగిన రెండు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా క్లీన్‌స్వీప్‌చేయడంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో రెండో స్థానానికి దూసుకువచ్చింది. వచ్చే ఏడాదిజూన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌ను వరుసగా రెండోసారి ఆడేందుకు టీమిండియాకు మరోఛాన్స్ వచ్చింది. బంగ్లాతో టెస్ట్‌సిరీస్‌ద్వారా ఎనిమిది విజయాలు సాధించినభారత్ 58.93 పర్సంటేజి పాయింట్లతోరెండోస్థానంలో ఉంది. 13 విక్టరీలతో ఉన్న ఆస్ట్రేలియా 76.92 పాయింట్లతో తొలిస్థానంలో ఉంది. ఇకమూడోస్థానంలో 54.55 పర్సంటేజి పాయింట్లతో దక్షిణాఫ్రికా ఉంది. డిసెంబరు 26నుంచి ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికామధ్య మొదలవుతున్న బాక్సింగ్‌డే టెస్టులో వచ్చే ఫలితంతో ఇపుడున్న స్థానాలుకూడా మారే అవకాశం ఉంది. తర్వాత శ్రీలంక 53.33, ఇంగ్లండ్ 46.97 పర్సంటేజి పాయింట్లతో ఐదారుస్థానాల్లోనిలిచాయి. న్యూజిలాండ్ 25.93 పర్సంటేజి పాయింట్లతోఎనిమిదోస్థానంలో ఉంది. టీమిండియాతో క్లీన్‌స్వీప్ అయిన బంగ్లాదేశ్ 11.11 పర్సంటేజిపాయింట్లతో చివరిస్థానంలోనిలిచింది.

# ఈక్విటీ బుల్లిష్, బేరిష్‌లపై అవగాహన ముఖ్యం

**ముంబై, డిసెంబరు 25:** చాలా మంది మార్కెట్లు పడిపోతున్న సమయంలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మంచి లాభాలను సంపాదించవచ్చని ప్లాన్ చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో ఫిజి




కల్ షేర్లను కొనడంతో పాటు స్టాక్ ఆప్షన్ స్ట్రాటజీలను కూడా ఫాలో అవుతుంటారు. వీటిలో పెట్టుబడి తక్కువ అవసరం ఉండడంతో చాలా మంది ప్రస్తుతం వీటిపై ఎక్కువగా మక్కువ చూపుతుంటారు. ఈ రోజుల్లో చాలా మంది స్టాక్ మార్కెట్లలోకి అనుభవం లేని ఇన్వెస్టర్లు తెలుసుకోవాల్సిన విషయం స్టాక్ ధరలు- బుల్లిష్, బేరిష్, న్యూట్రల్‌అనే మూడు మూమెంట్ కలిగి ఉంటాయి. వార్తలతో సంబంధం లేకుండా ఫండమెంటల్స్ లేదా టెక్నికల్ మార్పుల కారణంగా స్టాక్స్ ధరలు బుల్లిష్, బేరిష్ లేదా న్యూట్రల్ ట్రెండ్‌ను అనుకరిస్తాయని తెలుసుకోవాలి. బుల్లిషన్ ట్రెండ్ అంటే మీరు ఒక స్టాక్ లేదా స్టాక్‌ల సెట్ ధరల్లో కదలికలు భారీగా పాజిటివ్‌గా ఉండాలని ఇన్వెస్టర్ ఆశించడం, ఇలాంటి సందర్భంలో ఇన్వెస్టర్లు షేర్లను ఎక్కువగా కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతున్నారని అర్థం. అంటే వారు లాంగ్ పొజిషన్‌లను కలిగి ఉన్నారని అర్థం చేసుకోవాలి. బేరిష్ ట్రెండ్ అనేది మనం పైన మాట్లాడుకున్న దానికి పూర్తిగా వ్యతిరేకంగా పని చేస్తుంది. ఇన్వెస్టర్ బేరిష్ మైండ్ సెట్‌తో ఉన్నట్లయితే, అతను సెల్లర్‌గా ఉన్నట్లు అర్థం. అలాంటి వారు షార్ట్ పొజిషన్‌తో షేర్లను విక్రయించడానికి సిద్ధంగా ఉంటారు. మీరు స్టాక్‌పై బుల్లిష్‌గా ఉన్నట్లయితే కాల్ ఆప్షన్లను కొనుగోలు చేస్తారు. మీరు కాల్‌ని కొనుగోలు చేసినప్పుడు భవిష్యత్తులో నిర్దిష్ట స్ట్రైక్ ధరకు స్టాక్‌ను కొనుగోలు చేసే హక్కు ఉంటుంది. కాంట్రాక్ట్ గడువు ముగిసే సమయానికి మీరు అంగీకరించిన స్ట్రైక్ ధర కంటే రేటు పెరిగితే, అది మరు చెల్లించిన ప్రీమియంను కూడా కవర్ చేస్తే మీరు లాభం పొందుతారు. మీరు పుట్ ఆప్షన్‌ను స్టాక్ స్ట్రైక్ ధర కంటే తక్కువగా ఉండదని మీరు ఊహిస్తూ పనిచేస్తారు. ఇది ప్రీమియానికి బదులుగా చేయబడుతుంది. స్టాక్ ధర స్ట్రైక్ కంటే ఎక్కువగా ఉంటే పుట్ వ్రాసే వ్యక్తి లాభం పొందుతాడు. వీరికి ప్రీమియం లభిస్తుంది.

# రెండు బ్యాంకులు వడ్డీరేట్లు పెంపు


**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి 2022 సంవత్సరంలో మే నుంచి రిజర్వ్ బ్యాంకు రెపో రేటును పెంచుతూ వస్తుంది. ఆర్‌బిఐ ఈ సంవత్సరం ఇప్పటి వరకు మొత్తం 5 సార్లు రెపోరేటు పెంచింది. ఈ యేడాది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటు దాదాపు 2.25 శాతం పెరిగింది. చివరిసారిగా డిసెంబరు 7, 2022న రిజర్వ్ బ్యాంకు రెపోరేటును 0.35శాతం పెంచిన విషయం విదితమే. ఆర్‌బిఐ రెపో రేటు పెంచడంతో చాలా బ్యాంకులు రుణాలపై వడ్డీరేట్లు పెంచాయి. ఇప్పటికే ఎస్‌బిఐ, బ్యాంకు ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులు వడ్డీరేట్లు పెంచాయి. తాజాగా ఇండస్ ఇండ్ బ్యాంకు, ఆర్‌బిఎల్ బ్యాంకులు కూడా వడ్డీరేట్లను పెంచాయి. ఈ రెండు బ్యాంకులు తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్ ఆధారిత రుణ రేటును పెంచాయి. రెండు బ్యాంకుల కొత్త ఎంసిఎల్‌ఆర్ ఎంత పెరిగిందంటే, ఇండస్ ఇండ్ ఎంసిఎల్‌ఆర్‌ని 5 నుంచి 15 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రుణాలు తీసుకున్న వారిపై భారం పడే అవకాశం ఉంది. వడ్డీరేటు పెంపుతో ఇఎంఐ భారం




పెరుగుతుంది. బ్యాంకు కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. ఈ బ్యాంకు రుణాలపై 8.80 శాతం వడ్డీని అందిస్తోంది. ఈ బ్యాంకు 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల ఎంసిఎల్‌ఆర్ 10.15శాతానికి పెంచింది. ఆర్‌బిఎల్ బ్యాంకు కూడా వడ్డీ రేట్లు పెంచింది. ఎలొసిఎల్‌ఆర్‌ను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ ప్రకారం ఆర్‌బిఎల్ బ్యాంకు ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 8.70 శాతానికి చేరుకుంది. కాగా ఒక నెల ఎంసిఎల్‌ఆర్ 8.80 శాతానికి, 3 నెలల ఎంసిఎల్ ఆర్ 9.10శాతానికి, 6 నెలల ఎంసిఎల్‌ఆర్ 9.50శాతానికి ఒక సంవత్సరం ఎంసిఎల్‌ఆర్ 9.90 శాతానికి తగ్గించింది.

# మిడ్ క్యాప్ స్టాక్స్‌ల్లో రిటర్నులు ఎక్కువే!

**ముంబై, డిసెంబరు 25:** 2022 సంవత్సరంలో స్టాక్ మార్కెట్ చాలా ఒడుదుడుకులు ఎదుర్కొంది. 2021లో 24 శాతం ర్యాలీ చేసిన తర్వాత, నిఫ్టీ 50 ఈ సంవత్సరం ఫ్లాట్‌గా ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఈ సంవత్సరం నష్టాల్లో ఉంది. అధిక ద్రవ్యోల్బణం, కఠినతరమైన ద్రవ్య పరిస్థితులు, యుఎస్, ఐరోపాలో మాంద్యం భయం ఈక్విటీలను కుంగదీశాయి. అయినప్పటికీ, నిఫ్టీ దాని మునుపటి ఆల్-టైమ్ గరిష్ట స్థాయిని అధిగమించింది. మరోవైపు నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2021లో 33,243 గరిష్టస్థాయికి చేరి ఇంకా ఎనిమిది శాతానికి పైగా దూరంలో ఉంది. 2022 చాలా స్టాక్‌లు పడిపోయినప్పటికీ, మిడ్‌క్యాప్‌లు ఇప్పటికీ ఖరీదైనవిగా ఉన్నాయి. నిఫ్టీ 50, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100వాటి 10 సంవత్సరాల సగటు కంటే కొంచెం ఎక్కువగా వాల్యుయేషన్స్‌తో ట్రేడవుతుండగా, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 దాని దీర్ఘకాలిక సగటు కంటే 30శాతం ప్రీమియంతో ఉంది. 2023 ద్వితీయార్థంలో నిజమైన మిడ్ క్యాప్ మ్యాజిక్ ప్రారంభమవుతుందని షా అభిప్రాయపడ్డారు. అప్పటికీ అన్ని అధిక ధర జాబితా లిక్విడేట్ చేయబడి ఉంటుంది. ద్రవ్యోల్బణం తగ్గ




తుంది, కేంద్ర బ్యాంకులు వృద్ధిని ప్రోత్సహించడానికి వడ్డీరేట్లను తగ్గించడం ప్రారంభిస్తాయి అని ఆయన చెప్పారు. గత 20 సంవత్సరాల డేటా ప్రకారం నిఫ్టీ మిడ్‌క్యాప్ నిఫ్టీ 50 కంటే మూడింట రెండు వంతుల సగటు అవుట్ పెర్ఫార్మెన్స్ 8శాతంగా ఉంది. గత 10 యేళ్లలో చూస్తే మిడ్‌క్యాప్ ఇండెక్స్ నిఫ్టీ 50 కంటే 25-30శాతం కంటే ఎక్కువగా ఉంది. మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఆదాయ వృద్ధి, 15శాతం వద్ద, ఈ సంవత్సరం నిఫ్టీ కంటే 7శాతానికి మించిపోయిందని గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ తెలిపింది. లార్జ్‌క్యాప్‌ల మాదిరిగానే, మిడ్‌క్యాప్‌లలో కూడా బ్యాంకులు హాట్ ఫేవరెట్‌గా ఉన్నాయి.

# వాణిజ్యం

# జనవరిలో బ్యాంకు హాలీడేస్..




**ముంబై, డిసెంబరు 25:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకు సెలవు దినాల జాబితాను విడుదల చేస్తుంది. ఈ క్రమంలో జనవరి నెలలో బ్యాంకులకు ఎన్ని రోజులు సెలవులో తెలుసుకుందా. జనవరి 1 న్యూ ఇయర్, ఆదివారం కనుక అన్ని చోట్ల సెలవే. జనవరి 2, మిజోరామ్‌లో బ్యాంకులకు సెలవు. జనవరి 3 ఇంఫాల్‌లో బ్యాంకులు క్లోజ్. జనవరి 5 గురు గోబింద్ సింగ్ జయంతి కారణంగా హర్యానా, రాజస్థాన్‌లో సెలవులు. జనవరి 8 ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 14, మకర సంక్రాంతి, రెండవ శనివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 15 కనుమ, ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 22 ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కారణంగా త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లో బ్యాంకులు పనిచేయవు. జనవరి 25 రాష్ట్ర దినోత్సవం కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు క్లోజ్, జనవరి 26 గణతంత్ర దినోత్సవం కారణంగా అన్ని రాష్ట్రాలకు సెలవు. జనవరి 28 నాల్గొవ శనివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 29 ఆదివారం అన్ని చోట్ల సెలవే.

# బైజూస్ సేవలు నిలిపివేత !

**ముంబై, డిసెంబరు 25:** తక్కువ-ఆదాయ కుటుంబాలకు చెల్లించడం కష్టంగా భావించేవారికి ట్యూషన్‌లను విక్రయించడాన్ని నిలిపివేస్తామని బైజూస్ తెలిపింది. నెలవారీ ఆదాయం రూ.25వేల కంటే తక్కువ ఉన్న కుటుంబాలకు దాని కోర్సులను విక్రయించడాన్ని లేదా రుణాలను అందించడాన్ని నిరోధించడానికి, వ్యవస్థాపక భాగస్వామి ప్రవీణ్ ప్రకాష్ కంపెనీ స్థోమత తనిఖీలు చేయడం ప్రారంభిస్తుందని ప్రకటించారు. తల్లిదండ్రులను ప్రలోభపెట్టడానికి కంపెనీ అనైతిక వ్యాపార కార్యకలాపాలకు పాల్పడిందని బైజు కార్యాలయం, కస్టమర్ సేవా విధానాలపై పలు ఆరోపణలు రావడంతో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) సమన్లు జారీచేసింది. వినియోగదారులుకోర్సులను కొనుగోలుచేయడంలో మోసపోయామనిఆరోపించారు. విక్రయ పద్ధతుల కోసం భారతీయ ఎడ్‌టెక్ కంపెనీకి ఈ రకమైన నోటీసు పంపడం ఇదే మొదటిగా భావిస్తున్నారు. కంపెనీ దూకుడు విధానాల వల్ల పిల్లలు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి కొంత ఉపశమనం పొందారని ఎన్‌సిపిసిఆర్ చైర్‌పర్సన్ తెలిపారు.

# ముడి చమురు ధరలు పైపైకి

**ముంబై, డిసెంబరు 25:** భారతదేశంలో ద్రవ్యోల్బణం ఇప్పటికే అధిక స్థాయిలో కొనసాగుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కొత్త ఆందోళన తెరపైకి వస్తోంది. క్రూడాయిల్ ధరలు పెరిగిపోతున్నాయి. గత వారం రోజులుగా అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ధరలో 5డాలర్ల వరకు వ్యత్యాసం ఉంది. అంతర్జాతీయ ముడి చమురు ధరలో 2 శాతం పెరుగుదల కనిపించింది. రష్యా నుంచి ఎగుమతి అవుతున్న ముడి చమురు తగ్గడం వల్ల ఈ బూమ్ కనిపించింది. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.4డాలర్లు పెరిగి 82.38 డాలర్లకు చేరుకుంది. నవంబరుతో పోలిస్తే డిసెంబర్‌లో రష్యా బాల్టిక్ చమురు ఎగుమతులు 20శాతం పడిపోయాయి. యూరోపియన్ యూనియన్, జి7 దేశాల తాజా ఆంక్షల తర్వాత రష్యా నుంచి వస్తున్న ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. మరోవైపు డిసెంబరు 5న రష్యా ముడిచమురు ధరలపై ధర పరిమితి విధించడం జరిగింది. ఇది దాని ఎగుమతులను కూడా ప్రభావితం చేసింది. ధర పరిమితికి ప్రతి స్పందనగా, రష్యా 2023 ప్రారంభంలో ముడి చమురు ఉత్పత్తిని 5 నుంచి 7శాతం తగ్గించవచ్చు. అదే సమయంలో చైనాలో పెరుగుతున్న కరోనా వ్యాప్తి దాని డిమాండ్‌ను తగ్గిస్తుంది. దీంతో గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధర మరింత పెరిగే అవకాశం ఉంది. అలాగే మాంద్యం వచ్చే అవకాశం ఉన్నందున పెట్రోల్, డీజిల్ వాడకంలో తగ్గుదల ఉండవచ్చు. గత వారం రోజులుగా పెరుగుతున్న క్రూడాయిల్ ధరల ట్రెండ్‌ను పరిశీలిస్తే, అందులో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుంది. డిసెంబరు 19 వారంలో మొదటి రోజు, డబ్ల్యూటిఐ ముడి చమురు ధర బ్యారెల్‌కు 75.89 డాలర్లుగా ఉంది. డిసెంబరు 23న బ్యారెల్‌కు 80 డాలర్ల స్థాయిని దాటింది. అంటే దాని ధరలో 7.23శాతం మార్పు వచ్చింది. అదే సమయంలో దాని ధరలో దాదాపు 5 డాలర్ల వ్యత్యాసం కనిపించింది. మే 21 నుంచి భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.